
అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక





మానుకోటకు

వరాలజల్లు కురిపించేనా ?



నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్రంలో రెండో దశ ఎన్నికల అనంతరం తొలిసారిగా మహబూబాబాద్‌కు విచ్చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటనపై ప్రజల్లో అనేక ఆశలు చిగురిస్తున్నాయి. కేసీఆర్ పర్యటనపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఏ కార్యక్రమాలు ప్రారంభిస్తాడు ? ఏం మాట్లాడుతాడు ? ఎలాంటి వరాల జల్లు కురిపిస్తాడు ? అని ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. మానుకోట తాగునీటి సమస్య పరిష్కారం కోసం కుర్చీ వేసుకొని కూర్చొని నీళ్లు ఇస్తానని సీఎం హామీ ఇచ్చారు. అలాగే పోడు రైతులకు తానే స్వయంగా పట్టాలిస్తానని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. వీటితో పాటు మానుకోటకు అత్యంత అవసరమైన వాటిపై సీఎం వరాలు కురిపిస్తారని ప్రజలు భావిస్తున్నారు.

- అభివృద్ధిపై చిగురిస్తున్న ఆశలు..
- ప్రారంభోత్సవాలకు కలెక్టరేట్, బీఆర్ఎస్ కార్యాలయం సిద్ధం
- 12న సీఎం కేసీఆర్ పర్యటన...
- భారీగా ఏర్పాట్లు
- సర్వత్రా నెలకొన్న ఉత్కంఠ...

మానుకోట జిల్లా విద్యా, వైద్యం, ఉపాధి రంగాల్లో పూర్తిగా వెనుకబడిపోయింది. పట్టణ తాగు నీటి సమస్య సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. 70కి పైగా ఉన్న శివారు కాలనీలకు కనీసం విద్యా వైద్యం రోడ్లు, మురుగు కాలువలు, వీధిలైట్లు, పార్కులు లేవు. కాగా కాలనీల అభివద్ధికి రూ.50 కోట్ల నిధులు, మానుకోట మున్సిపాలిటీలో ఐదు విలీన గ్రామాల అభివద్ధికి మరో రూ.50 కోట్లు అడగాలని ఎమ్మెల్యే భావిస్తున్నట్టు తెలిసింది. 70శాతంగా ఉన్న గిరిజన ప్రజలు ఉపాధి ఉద్యోగ అవకాశాల్లేక ప్రతిరోజు 10,000 మంది కార్మికులు వరంగల్, ఖమ్మం పట్టణాలకు భవన నిర్మాణ కార్మికులుగా వలసబోతున్న పరిస్థితి. వారి ఉపాధి కోసం టెక్స్టైల్, గ్రానైట్ పరిశ్రమ, పారిశ్రామిక వాడ ఏర్పాటు హామీలు ఇస్తారని భావిస్తున్నారు. అలాగే మానుకోటకు కూత వేటు దూరంలో ఉన్న మల్యాల గ్రామంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు 160 ఎకరాలు వ్యవసాయ భూమి ఉంది. పాలిటెక్నిక్ కళాశాలపై హామీ ఇస్తారని ప్రజలు భావిస్తున్నారు. మానుకో పట్టణంలో పార్కింగ్ సమస్య పరిష్కారానికి రింగ్ రోడ్డు ఏర్పాటుకు హామీ ఇవ్వాలని ఎమ్మెల్యే కోరనున్నట్టు తెలి సింది.

మానుకోట పట్టణంలో పీజీ కళాశాల ఏర్పాటుకు హామీ ఇస్తారని ఆశిస్తున్నారు. యువతకు ఉపాధి అవకా శాల నిమిత్తం ప్రత్యేక ప్రణాళిక గ్రానైట్ పరిశ్రమ ప్రకటి స్తారని ఆశపడుతున్నారు. 70శాతంగా ఉన్న గిరిజన ప్రజలు ఉపాధి ఉద్యోగ అవకాశాల్లేక ప్రతిరోజు 10,000 మంది కార్మికులు వరంగల్, ఖమ్మం పట్టణాలకు భవన నిర్మాణ కార్మికులుగా వలసబోతున్న పరిస్థితి. వారి ఉపాధి కోసం టెక్స్టైల్, గ్రానైట్ పరిశ్రమ, పారిశ్రామిక వాడ ఏర్పాటు హామీలు ఇస్తారని భావిస్తున్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అనేక గురుకుల పాఠశాలలు ప్రవేటు భవనాల్లో కొనసాగుతున్నాయి వాటికి సొంత భవనాల కోసం నిధులు ఇస్తారని ఆశపడుతున్నారు. పోడు భూముల హక్కు పత్రాల కోసం 34వేలమంది రైతులు 60000 ఎకరాల్లో దరఖాస్తు చేసుకున్నారు. పోడు పట్టాల పంపిణీ ప్రారంభిస్తారని ఆశపడుతున్నారు. కేసముద్రం మున్సిపాలిటీ ఏర్పాటు కోసం ఇప్పటికే ప్రతిపాదనలు పంపినప్పటికీ అమలు కాలేదు. పార్లమెంట్ కేంద్రం జిల్లా కేంద్రమైన మానుకోట మున్సిపాలిటీని గ్రేడ్ వన్ మున్సిపాలిటీగా ప్రకటిస్తారని ఆశిస్తున్నారు.

మానుకోటకు ఇవి అత్యంత అవసరం...

బయ్యారం ఉక్కు పరిశ్రమ పది సంవత్సరాలుగా తీరని కలగా మిగిలిపోయింది. గతంలో ఉక్కు పరిశ్ర మను కేంద్రం ఏర్పాటు చేయకపోతే రాష్ట్ర ప్రభుత్వ భాగ స్వామ్యంతో ఏర్పాటు చేస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తే ప్రత్యక్షంగా పదివేల మందికి, పరోక్షంగా 30000 మందికి ఉపాధి అవకాశాలు లభించే వీలుంది.

అలాగే మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌ను కూడా గ్రేడ్ వన్‌గా ప్రకటించాల్సిన అవసరం ఉంది. మానుకోటకు పాలిటెక్నిక్ కళాశాల మరో ఇంజనీరింగ్ కళాశాల అవసరం ఎంతో ఉంది.

ఏర్పాట్లు సర్వం సిద్ధం

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ మాలోత్ కవిత ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు, జెడ్పీ చైర్‌పర్సన్ బిందు పర్యవేక్షించారు. హెలీ ప్యాడ్ స్థలం, పార్టీ కార్యాలయం కలెక్టరేట్ భవనాన్ని నిత్యం పరిశీలిస్తున్నారు. కలెక్టర్ చాంబర్‌కు వెళ్లి ఏర్పాట్లు సరి చేశారు. సీఎం పర్యటన కోసం అన్ని హంగులు, ఆర్భాటాలతో ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే మానుకోడ పట్టణాల్లోని అన్ని రహదారులను శుభ్రం చేశారు. పట్టణంలో సుందరీకరణ పనులు చేపట్టారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటన సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

'కంటి వెలుగు' పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్



నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో కంటి వెలుగు శిబిరాలను పక్కా ప్రణాళిక తో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రగతి భవనంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కంటి వెలుగు శిబిరాల నిర్వహణ కోసం మండలాల వారీగా చేస్తున్న ఏర్పాట్లు, వారి ప్రణాళిక వివరాలను ఆరా తీశారు. క్షేత్రస్థాయిలో క్యాంపు నిర్వహణ కు ఎంపిక చేసిన స్థలాల పరిశీలన పై మెడికల్ ఆఫీసర్లను అడిగి తెలుసుకున్నారు. ఇబ్బందులుంటే తనకు తెలియజేయాలన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కంటి వెలుగు క్యాంపులు ప్రతి వారం సోమవారం నుంచి శుక్రవారం వరకు జరుగుతాయని, 25 బృందాలు జిల్లాలో పని చేస్తాయని అన్నారు. క్యాంపుల నిర్వహణ సమీపంలో వైద్య బందాలకు రాత్రి బస , మౌలిక సదుపాయాలు ఏర్పాట్లు చేయాలన్నారు. ఇందుకు సమీపంలో ఉన్న గురుకుల పాఠశాలలో రెసిడెన్షియల్ హాస్టల్స్, పాఠశాలలు వినియోగిం చాలన్నారు. అవసరమైన దోమల తెర, బ్లాంకెట్ తదితర సామాగ్రి వైద్య బందాలకు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్, మండల ప్రత్యేక అధి కారులు ఎంపీడీవోలు, జిల్లా పంచాయతీ అధికారి ఆశలత, సీపీఓ సామ్యూల్, డీఆర్డీఓ పురుషోత్తం, జెడ్పీ సీఈవో రఘువరన్, మున్సిపల్ కమిషనర్ అవినాష్, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.



సీఎం పర్యటన ఏర్పాట్లను మంత్రి పరిశీలన

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా కేంద్రంలో ఈనెల 12న ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటన నేపథ్యంలో మంగళవారం సంబంధిత ఏర్పాట్లను మంత్రి సత్యవతిరాథోడ్, ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, జెడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు, జిల్లా కలెక్టర్ శశాంక, అడిషనల్ కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ శరత్ చంద్ర పవర్ పరిశీలించారు. హెలిపాడ్ నుంచి సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ కార్యాలయం, సమీకత కలక్టరేట్ ప్రాంగణానికి వెళ్లే రహదారి శుభ్రతను పరిశీలించారు. అధికారుల అప్రమత్తంగా ఉండాలని ఒక్కొక్క ప్రదేశంలో బాధ్యులైన అధికారులను నియమించాలని సూచించారు. సమీకత కలెక్టరేట్ భవనంలో అన్ని గదులను పరిశీలించి శుభ్రం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, మార్నేని వెంకన్న, పర్కాల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు, కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుడు గజ్జి మల్లికార్జున్ కుటుంబానికి అండగా ఉంటాం : కేటీఆర్

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఉద్యమకారుడు మల్లికార్జున్ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఐటీ పురపాలక మంత్రి కేటీఆర్ అన్నారు. మంగళవారం మల్లికార్జున్ భార్య పిల్లలతో మంత్రి కేటీఆర్ చరవానిలో మాట్లాడారు. బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు, జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ తెలంగాణ రాష్ట్ర రెడ్ కో చైర్మన్ సతీష్ రెడ్డి కలిసి మల్లికార్జున్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు చరవానిలో కేటీఆర్ ను మల్లికార్జున్ కుటుంబ సభ్యులతో మాట్లాడించారు. గుండె పోటుతో ఆకస్మికంగా మరణించిన తెలంగాణ మలి దశ ఉద్యమకారులు గజ్జి మల్లికార్జున్ పిల్లల చదువులతోపాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చే బాధ్యత చూసుకుంటామని కేటీఆర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. గ్రంధాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, జెడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, ఎంపీపీ సుడి శ్రీనివాస్ రెడ్డి,జెడ్పీటీసీ తుమ్మల హరిబాబు, మండల అధ్యక్షులు సురపనేని సాయిబాబు, ప్రధాన కార్యదర్శి లకావత్ నర్సింహనాయక్, పార్టీ మండల, జిల్లా, నియోజకవర్గ, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.





అధునాతనంగా అన్ని హంగులతో....

- వరంగల్ బస్ స్టేషన్ ఏర్పాటు
- రూ.75 కోట్లు కేటాయిస్తూ
- జీవో జారీ చేసిన ప్రభుత్వం
- ఎమ్మెల్యే, కలెక్టర్, కుడా చైర్మన్, బల్దియా కమిషనర్
- నూతన బస్ టెర్మినల్ నిర్మాణ స్థలాన్ని పరిశీలన

నవతెలంగాణ-వరంగల్

అధునాతనంగా అన్ని హంగులతో వరంగల్ బస్‌స్టేషన్ ఏర్పాటు కాబోతుందని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపని నరేందర్ అన్నారు. వరంగల్ బస్‌స్టేషన్ అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా నిర్మించడానికి మంగళవారం కలెక్టర్ డాక్టర్ బీ గోపి, కుడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్, బల్దియా కమిషనర్ ప్రావీణ్యతో కలిసి క్షేత్రస్థాయిలో బస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వరంగల్ కలెక్టర్ గోపి మాట్లాడుతూ... బస్ స్టేషన్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.75 కోట్లు మంజూరు చేస్తూ జీఓ జారీ చేసిందని తెలిపారు. మోడ్రనైజింగ్ బస్ స్టేషన్ నిర్మాణానికి ప్లాన్ సిద్ధం చేసినట్టు చెప్పారు. త్వరలో టెండర్ పూర్తి చేసి శంకుస్థాపన చేస్తామని అన్నారు. బస్ స్టేషన్ పనులు జరిగే క్రమంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలు గకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడానికి పరిశీలించినట్టు చెప్పారు. ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాకే తలమానికంగా నిలిచేలా ఇక్కడ బస్ స్టేషన్ నిర్మాణానికి ముఖ్య మంత్రి కేసీఆర్, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ రూ.75 కోట్లు కేటాయించారన్నారు. ఆర్‌టీసీ బస్‌స్టాండ్ నిర్మాణంతో పాటు, మల్టీప్లెక్స్ జోన్ ఏర్పాటు చేసి అందులో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు తదితరవి ఉంటా యన్నారు. మూడెకరాల్లో మోడల్ బస్ స్టేషన్, భవిష్యత్తులో వరంగల్‌కు వచ్చే నియో మెట్రో రైలుకు అనుసంధానం చేస్తామన్నారు. కొత్తగా 32 ప్లాట్ ఫామ్‌లు, 10 అంతస్తుల భవన ని ర్మాణం చేయడం, రెండు స్థాయిలలో పార్కింగ్ జోన్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆధునాతన డిజైన్ రూ పొందించిన కలెక్టర్, కుడా వైస్ ఛైర్మెన్, అధికా రులతోపాటు ప్రతిపాదనకు సహకరించిన మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో వరంగల్ తూర్పు నియోజక వర్గం అంటే కేవలం కార్మికుల ఖార్ఖానాకే కాకుండా, ఐటి పరిశ్రమలు, కంపెనీలు రావడానికి ఇది తొలి అడుగని అన్నారు. ఇప్పటికే జిల్లాను సాధించుకోవడం జరిగిందని, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ప్రస్తుతం బస్‌స్టాండ్ కూడా తెచ్చుకోవడం జరిగిందని అన్నారు. ఎవరు కుడా ఎలాంటి అపోహలకు గురికావద్దని దీని మీద ఆధారపడి జీవనం సాగించే కుటుంబాలకు, ఇక్కడే అవకాశాలు కల్పిస్తామని అన్నారు. కుడా వైస్ చైర్మన్ మాట్లాడుతూ... నూతన బస్ స్టేషన్ నిర్మాణాన్ని చేపట్టడానికి ఉన్న బస్ స్టేషన్‌ను తొలగించి ప్రస్తుతం తాత్కాలిక బస్ స్టేషన్ కొరకు ఎస్ఎన్ఎం క్లబ్, రైల్వే స్టేషన్ మధ్య గల స్థలాన్ని, నైట్ హాల్ట్ బస్సులను నిల పడానికి ఓ సిటీ మైదానాన్ని వినియోగిస్తామన్నారు. కుడా చైర్మెన్ మాట్లాడుతూ రాష్ట్రం లో హైదరాబాద్ తర్వాత ఎమర్జెన్సీ గల నగరం వరంగల్ అని, సింగపూర్,మలేసియా దేశాల్లో ఉండే బస్ స్టేషన్‌ల తరహాలో అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా బస్ స్టేషన్ నిర్మాణం జరగనుందని తెలిపారు. ఈక్రమంలో ప్రజలకు తాత్కాలికం గా కొంత ఇబ్బంది కలిగే అవకాశం ఉందని, ప్రజలు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టీసీ ఆర్ఎం శ్రీలత, బల్దియా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, కుడా సీపీ ఓ అజిత్ రెడ్డి, బల్దియా సిటీ ప్లానర్ వెంకన్న, ఈఈలు భీమ్‌రావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



లక్ష్య చేధనకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి

- సింగరేణి డైరెక్టర్ (పా) ఎస్ చంద్రశేఖర్

నవతెలంగాణ- కోల్ బెల్ట్

భూపాలపల్లి ఏరియాలో బొగ్గు ఉత్పత్తి లక్ష్య చేధనలో వెనుకబడి ఉన్నందున లక్ష చేధనకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని డైరెక్టర్ (ఆపరేషన్అండ్‌పా) ఎస్ చంద్రశేఖర్ అధికారులకు సూచించారు. మంగళవారం భూపాలపల్లి ఏరియాను ఆయన సందర్శించారు. అనంతరం ఉపరితల గని కేటీకే ఓ సీ-2ను వ్యూ పాయింట్ వద్ద ఏరియా జీఎం శ్రీనివాసరావుతో కలిసి పరిశీలించారు. గనిలో జరుగుతున్న పని విధానాలను, స్థితిగతులను ,యంత్రాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఏరియాలో ఉద్యోగుల గైర్హాజరు శాతాన్ని తగ్గించాలని, రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలన్నారు. కేటికే ఓసి త్రీ భూ సేకరణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి హాజరయ్యారు. ఏరియాలోని వివిధ గనులు డిపార్ట్మెంట్‌లకు సంబంధించిన కార్మికులు, ఉద్యోగులు 60 మందికి పైగా హాజరయ్యారని, వారి సమస్యలను డైరెక్టర్ దష్టికి తీసుకురాగా కొన్ని సమస్యలను పరిష్కరించినట్టు ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తెలిపారు. మిగతా సమస్యల పరిష్కారానికి హామీనిచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం శ్రీనివాసరావు, జీఎం(ఐఆర్అండ్‌పీఎం) ఆనందరావు, జీఎం(వెల్ఫేర్) బసవయ్య, జీఎం(పర్సనల్) కుమార్‌రెడ్డి, సీఎమ్ఓ బీవీ రావు, తదితరులు పాల్గొన్నారు.

అవినీతి అక్రమాలపై తక్షణమే విచారణ చేపట్టాలి

- జిల్లా అదనపు కలెక్టర్‌ను సస్పెండ్ చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి



నవతెలంగాణ-జనగామ

జనగామ జిల్లా జఫర్గఢ్ మేజర్ గ్రామ పంచాయతీలో జరిగిన అవినీతి అక్రమాలపై తక్షణమే విచారణ చేయించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ చేసిన అనుచిత వాఖ్యలను నిరసిస్తూ గంట సేపు జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పార్టీ శ్రేణులు ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ శివలింగయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మోకు కనకారెడ్డి మాట్లాడుతూ వికలాంగులైన జఫర్గఢ్ గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు, సీపీఐ(ఎం) జిల్లా నాయకత్వం కలిసి వినతిపత్రం ఇచ్చేందుకు జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్‌కు వెళ్లిన వారిపై దురుసుగా ప్రవర్తించారన్నారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలు పట్టని అదనపు కలెక్టర్ పోరాటాల జనగామ జిల్లా కు అవసరమా అని ప్రశ్నించారు. జఫర్గఢ్ మేజర్ గ్రామ పంచాయతీలో జరిగిన పలు అభివద్ధి పనుల్లో అవినీతి, అక్రమాలు జరిగాయని ఆరోపించారు. కాగా అదే గ్రామానికి చెందిన 5వ వార్డు సభ్యుడు వికలాంగుడు కాట సుధాకర్, 14వ వార్డు సభ్యుడు దళిత వికలాంగుడు కుక్కల ఎల్లయ్య, మోకు కనకారెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజుతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌కి వినతిపత్రం ఇచ్చేందుకు అదనపు కలెక్టర్ చాంబర్ సీసీకి తెలిపి వెళ్లగా ఎవరి అనుమతి తీసుకొని వచ్చారని, సీపీఐ(ఎం) నాయకులు అయితే ఏంటీ అంటూ దురుసుగా మాట్లాడారన్నారు. సీసీ తప్పుడు సమాచారం ఇచ్చిఉంటాడని, ఇక్కడి నుండి వెళ్లిపోండంటూ నిర్లక్ష్యంగా మాట్లాడారన్నారు. పోలీసులకు ఫోన్ చేయమంటూ సీసీని ఆదేశిస్తు అదనపు కలెక్టర్ దురుసుగా ప్రవర్తించాడన్నారు. వెంటనే అతన్ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దష్టికి మెయిల్ ద్వారా లెటర్ పంపుతామని, జిల్లా అదనపు కలెక్టర్ ను సస్పెండ్ చేసే వరకు జిల్లాలో ప్రజా సంఘాలను కలుపుకొని పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోట్ల శేఖర్, పార్టీ సీనియర్ నాయకులు బోట్ల శ్రీనివాస్, సిపియం పార్టీ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు పోత్కనూరి ఉపేందర్, బోడ నరేందర్, ఎన్పిఆర్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాముకుంట్ల చందు, బిట్ల గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దడిగే సందీప్, ధర్మభిక్షం, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దూసరి నాగరాజు, గిరిజన సంఘం జిల్లా నాయకులు అజ్మీరా సురేష్, తేజావత్ గణేష్, పార్టీ పట్టణ నాయకులు కళ్యాణ లింగం, బూడిది అంజమ్మ,చిర్ర రజిత, నాయకులు మైబెల్లి, మునీర్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.



కూలీలను పలకరిస్తూ...

- రైతుగా మారి నాట్లు వేసిన జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి

నవతెలంగాణ - శాయంపేట

వరి నాట్లు వేస్తున్న కూలీలను వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి ఆత్మీయంగా పలకరిస్తూ రైతుగా మారారు. కూలీలతో కలిసి పొలంలోకి దిడి వరి నాట్లు వేసి మహిళల్లో ఉత్సాహాన్ని నింపారు. శాయంపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం జరిగిన కంటి వెలుగు సమీక్ష సమావేశంలో గండ్ర జ్యోతి పాల్గొని సమావేశం ముగిశాక తిరిగి భూపాలపల్లికి వెళ్తున్న క్రమంలో రూపురెడ్డిపల్లి గ్రామంలోని మహిళలు నాటు వేస్తుండడాన్ని గమనించి వారితో కలిసి బురదలోకి దిగి కూలీలతో కలిసి నాట్లు వేశారు. తెలంగాణ రాకముందు ఉన్న పంట సాగుకు, ప్రస్తుతం సీఎం కేసీఆర్ రైతు సంక్షేమం కోసం చేస్తున్న పథకాలను కూలీలకు వివరించారు. రైతుబంధు, రైతుబీమా, లక్ష రుణమాఫీ, సబ్సిడీ ఎరువులు, విత్తనాలు, ఉచిత కరెంటు, పంట సాగుకు సరిపడా సాగునీటి సరఫరా గురించి వివరించారు. తెలంగాణ వచ్చాకే తమ బతుకులు బాగుపడ్డాయని రైతులు తెలపడంతో ఆమె సంతోషం వ్యక్తం చేశారు.



తైక్వాండో పోటీల్లో ఏజెన్సీ విద్యార్థుల ప్రతిభ

- రజత, కాంస్య పథకాలు

నవతెలంగాణ -తాడ్వాయి

ఈనెల 6,7,8 తేదీల్లో హైదరాబాద్‌లోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో సౌత్ ఇండియా తైక్వాండో ఛాంపియన్షిప్ 2022-23 రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో తాడ్వాయి ఏజెన్సీ మండలానికి చెందిన నలుగురు విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న వేముల సౌజన్య బంగారు పతకం, కన్నెపల్లి గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థిని వాంకుడోత్ మౌనిక సిల్వర్ పథకం, బైకపేట గ్రామానికి చెందిన చందా విశాల్ డిగ్రీ విద్యార్థి, గ్రామానికి చెందిన పస్తం మహేష్ పథకాలు సాధించారు. ఏజెన్సీ మండలంలో మారుమూల సుదూర ప్రాంతాల నుండి నివసిస్తున్న విద్యార్థులు ప్రతిభ కనబరచడం గొప్ప విషయమని కోచ్ చందా హనుమంతరావు అన్నారు. తైక్వాండో అధ్యక్షుడు పాయం సురేష్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ మైపతి సంతోష్ కుమార్, టెక్నికల్ డైరెక్టర్ చందా హనుమంతరావు, కళాశాల ప్రిన్సిపాల్ నిమ్మల రాజేంద్రప్రసాద్, భయ్యక్కపేట సర్పంచ్ గుర్రం రమా సమిరెడ్డి, మేడారం సర్పంచ్ చిడం బాబురావు, భారాస మండల అధ్యక్షులు దండుగుల మల్లయ్య కలిసి విద్యార్థులను అభినందించారు.

ఐజేయు జాతీయ కౌన్సిల్ మెంబర్‌గా కెక్కర్ల జగన్..



నవతెలంగాణ-భూపాలపల్లి

ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కౌన్సిల్ మెంబర్ గా సీనియర్ జర్నలిస్ట్ కెక్కర్ల జగన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లోని పటాన్ చెరు లో ఐజేయూ జాతీయ అధ్యక్షుడు వినోద్ కోహ్లీ, టియుడబ్ల్యూజే హెచ్ 143 రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు ఐజేయు పదో ప్లీనరీ సమావేశాలు జరిగాయి. కౌన్సిల్ సమావేశాల్లో చివరి రోజులో భాగంగా మంగళవారం జాతీయ కౌన్సిల్ మెంబర్ గా భూపాలపల్లికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కేక్కర్ల జగన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో జయశంకర్ భూపాలపల్లి జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన అల్లం నారాయణ , రాష్ట్ర కార్యదర్శి తడక రాజనారాయణకు, యూనియన్ నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. టీయూడబ్ల్యూజే హెచ్-143 అనుబంధంగా ఉన్న ఐజేయు జాతీయ కౌన్సిల్ మెంబర్‌గా ఎన్నికైన నేపథ్యంలో యూనియన్ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.

ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన భార్య

నవతెలంగాణ-వాజేడు

వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడనే నెపంతో ప్రియుడితో కలిసి భర్తను భార్య గొంతు నులిమి హతమార్చిన ఘటన వాజేడు మండలం పేరూరు గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం... పేరూరుకు చెందిన గొడ్డే బసవయ్య(బాబు)(47)కు కోయ గొడ్డే సుజాతతో 16ఏండ్ల కిందట వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాగా సుజాత అదే గ్రామానికి చెందిన పెండకట్ల దర్శన్ బాబుకు కొంత కాలంగా వివాహేతర సంబంధం సాగుతోంది. ఈ విషయమై గతంలో పెద్దల సమక్షంలో పంచాయతీ జరిగినా కూడా వారిద్దరి ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదు. తమ అక్రమ సంబందానికి అడ్డు పడుతున్న భర్తను ఎలాగైనా అంతమొందించాలని పథకం వేశారు. ఈ క్రమంలో జనవరి 9న అర్ధరాత్రి సమయంలో దర్శన్ బాబు, సుజాత పక్కా ప్రణాళిక ప్రకారం భర్త బసవయ్యను హతమార్చారు. మతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేరూరు ఎస్ఐ హరీష్ తెలిపారు.





హాస్టల్ వర్కర్ల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

గిరిజన కళాశాలలు, పాఠశాలలు, హాస్టల్ లో పనిచేస్తున్న దినసరి ఉద్యోగుల వేతనాలు అధికారులు స్పందించి చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ డిమాండ్ చేశారు. ఐటీడీఏ ఎదుట మంగళవారం దినసరి ఉద్యోగులు నిరోధిక సమ్మెకు దిగారు. సమ్మెను రాజేందర్ పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. గిరిజన సంక్షేమశాఖ పరిధి కళాశాలల హాస్టల్స్ లో పనిచేసే ఔట్సోర్సింగ్ వర్కర్స్‌కు 22 నెలల పెండింగ్ వేతనాలు చెల్లించలేదన్నారు. దీంతో వారి కుటుంబాల పరిస్థితులు దుర్భరంగా మారాయన్నారు. పెరిగిన పీఆర్సీ ప్రకారం వేతనాలు రూ.15600 పెంచాలన్నారు. ప్రతి నెల మొదటి వారంలో జీతాలు చెల్లించాలన్నారు. అనేక దఫాలుగా అధికారులకు దరఖాస్తులు ఇచ్చి, ధర్నాలు చేసినప్పటికి స్పందన లేదన్నారు. వర్కర్స్ కు ప్రతి నెల పీఎఫ్ డబ్బులు వారి అకౌంట్‌లో జమచేయకుండా కాంట్రాక్టర్ ఇష్టారాజ్యాంగ వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. అవుట్ సోర్సింగ్ విధానం నుండి తొలగించి పాత పద్ధతిలోనే డైలీవేజ్ వర్కర్స్‌గా పరిగనించి రెగ్యులర్ వేతనాలు ఇవ్వాలన్నారు. లేదంటే పోరాటాలు ఉదతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అవుట్ సోర్సింగ్ వర్కర్లు బడే సులోచన, పద్మ స్వరూప, సుశీల,సుగుణ,నీలయ్య, తారా బాయి, రమణమ్మ,అంకుశ, సుజాత తదితరులు పాల్గొన్నారు.







అధైర్య పడొద్దు... అండగా ఉంటాం

- మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ

నవతెలంగాణ-మల్హర్‌రావు

అధైర్య పడొద్దు అండగా ఉంటామని మంథని మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పుట్ట శైలజ అన్నారు. సోమవారం రాత్రి మంథని నుంచి మండల కేంద్రమైన తాడిచెర్లకు ప్రయాణికులతో బయలుదేరిన బస్సు కాటారం-మంథని ప్రధాన రహదారిపై అడవి సోమన్‌పల్లి వద్ద బస్సు స్టీరింగ్ అదుపుతప్పి చెట్టుకు ఢీకొట్టిన ఘటన తెలిసింది. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను మంగళవారం మంథని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఆమె పరామర్శించి ఓదార్చారు. ప్రభుత్వం నుంచి మెరుగైన వైద్యం అందేలా కృషి చేస్తామని భరోసా కల్పించారు. తక్షణ సహాయం కింద పాలు, పండ్లు, తాగునీరు అందించారు.

కొయ్యూర్ ఎస్‌ఐకి సన్మానాల వెల్లువ

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలం లోని కొయ్యూర్ నూతన ఎస్‌ఐగా బాధ్యతలు చేపట్టిన నరేశ్‌కు వారం రోజువుగా సన్మానాల వెల్లువ కొనసాగుతోంది. మంగళవారం బీఆర్ఎస్ మండల అధికారప్రతినిది బండి రాజయ్య, నాయకులు కందుగుల రఘుపతి, పులిగంటి మల్లేష్, మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్,సతీష్,సుమన్ పాల్గొన్నారు.



విద్యార్థికి ఏటీడీఓ అభినందన

నవతెలంగాణ -మహాముత్తారం

జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థి సుధీర్‌ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏటీడీఓ దేశీ రాం అభినందించారు. జాతీయ అంతర్ జిల్లా జూనియర్ అథ్లెటిక్ మీట్‌కు మహా ముత్తారం మండల పరిధి మాదారం గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థి ఎంపికయ్యాడని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఇటీవల జిల్లా కేంద్రంలో నిర్వహించిన స్టేట్ మీట్ పోటీల్లో పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి టి సుధీర్ 100 మీటర్లు లాంగ్ జంప్, షాట్ పుట్ విభాగంలో ఎంపిక అయ్యారన్నారు. వచ్చేనెల ఫిబ్రవరి 10 నుండి 13 వరకు బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాతీయ అంతర్ జిల్లా జూనియర్ అథ్లెటిక్స్ మీట్‌లో పాల్గొంటున్నాడని తెలిపారు. పిడి జితేందర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ముగ్గురు విద్యార్థులు

నవతెలంగాణ-మల్హర్‌రావు



సాంఘిక శాస్త్రం విభాగంలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించే వ్యాచరచన పోటీలకు మండల కేంద్రమైన తాడిచెర్లలోని జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రాధానోపాధ్యాయుడు కుమార స్వామి తెలిపారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను అభినందించి ఆయన మాట్లాడారు. హైదరాబాద్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ,గాంధీ విజ్ఞాన్ ప్రతిష్టాన్, టిఎస్ఎస్ టిఎఫ్ (తెలంగాణ సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుల వేదిక) ఈ నెల 7న భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సాంఘీక శాస్త్ర సబ్జెక్టు పై నిర్వహించిన జిల్లాస్థాయి వ్యాచరచన పోటీల్లో పాఠశాలకు చెందిన సాయి చరణ్య, సాయి శ్రీజ, ఆర్ చాందిని ద్వితీయ బహుమతులు సాధించిన ట్లు తెలిపారు. వీరికి నగదు పురస్కారం,మెమోంటో జ్ఞాపికలతో జిల్లా అధికారులు సన్మానించినట్లు చెప్పారు. ఉపాధ్యాయులు వెంకట నర్సమ్మ, సత్యానారాయణ, జగన్‌నాయక్, జయ భాస్కర్, శివలింగం, శ్రీనివాస్, సవిత పాల్గొన్నారు.



సౌత్ జోన్ క్రీడలకు మొట్లపల్లి విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని మొట్లపల్లి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు షూటింగ్ బాల్ సౌత్ జోన్ క్రీడలకు ఎంపికైనట్లు జిల్లా అధ్యక్షులు గుత్తికొండ సాంబయ్య, ప్రధాన కార్యదర్శి గుండెల్లి రాజయ్య తెలిపారు. తెలంగాణ షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల1న కరీంనగర్ జిల్లాలో జరిగిన సెలక్షన్స్ లో భూపాలపల్లి జిల్లా నుండి 20 మంది పాల్గొనగా సీనియర్ విభాగంలో యు. శ్రావణి, జూనియర్ విభాగంలో మొట్లపల్లి పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థిని గన్నారపు దివ్య, 9వ తరగతి విద్యారి జె.సిద్దులు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులకు సర్పంచ్ నరహరి పద్మ వెంకటరెడ్డి మంగళవారం నగదు పురస్కారం అందించి అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహా స్వామి, ఉపాధ్యాయులు, ఎంపీటీసీ కల్పన సుధాకర్ రెడ్డి,ఉప సర్పంచ్ సాకర్ మాన్ విష్ణు, ఎస్ఎంసి చైర్మన్ గోపాల్ రెడ్డి సన్మానించారు.



తాసిల్దార్‌కు దళిత నాయకుల సత్కారం

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండల నూతన తాసిల్దార్ సరిగోమ్ముల సమ్మయ్యను మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నేరెళ్ల ఓదెల ఆధ్వర్యంలో దళిత సంఘాల నాయకులు కలిసి శాలువాతో సత్కరించారు. మండలంలో ఎస్సీ, ఎస్టీ బీసీల సాగు భూములకు పట్టాలు వచ్చే విధంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల జిల్లా, రాష్ట్ర నాయకులు దొడ్డి కిష్టయ్య, పార్లపల్లి ఓదెలు, గడ్డం కొమురయ్య తదితరులు పాల్గొన్నారు..

మత విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయం చేస్తున్న బీజేపీ

- ములుగు ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ- ములుగు



మత విద్వేషాలు రెచ్చగొట్టి బీజేపీ రాజకీయం చేస్తున్నదని ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క ఆరోపించారు. వెంకటాపూర్ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ అధ్యక్షతన మంగళవారం జరిగిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో సీతక్క మాట్లాడారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేస్తుంటే నరేంద్ర మోడీ ఓర్వలేక పోతున్నాడన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. సీఎం కేసీఆర్ హామీలివ్వడం తప్ప అమలులో విఫలమవుతున్నాడన్నారు. దళితులకు మూడెకరాల భూమి పేదలకు డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు, పోడు భూములకు పట్టాలు, నిరుద్యోగ భృతి, రైతు రుణమాఫి తదితర హామీలు బుట్టదాఖలయ్యాయన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను ప్రజలు ఆశీర్వదించాలన్నారు. కార్యకర్తలకు అండగా ఉంటానని అన్నారు. టీపీసీసీ సభ్యులు మాల్లాడి రాం రెడ్డి,కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బై రెడ్డి బాగ్ వాన్ రెడ్డి,మండల అధ్యక్షులు చెన్నోజు సూర్య నారాయణ,ఎండీ చాంద్ పాషా,వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బండి శ్రీనివాస్,ఆకు తోట చంద్ర మౌళి,ఎస్ ఎస్ యు జిల్లా అధ్యక్షులు మామిడి శెట్టి కోటి, సర్పంచులు మాడ ప్రకాష్, చేద సరాంగం, సుమన్, ఎండీ అహ్మద్ పాషా, రాంబాబు, ఎంపీటీసీ జంగిలి శ్రీలత, భాస్కర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జటోత్ గణేష్,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్దం రాఘవేందర్, అధికార ప్రతినిధి సుమన్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి జంగిలి రవి, తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీలో ప్రభుత్వం విఫలం : మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు



సంపూర్ణ రుణమాఫీ చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్‌బాబు ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రమెన తాడిచెర్ల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చింతలపల్లి మల్హర్‌రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు ప్రభుత్వం చేసిన 25 శాతం మాఫి బ్యాంక్ వడ్డీలకే సరిపోయిందన్నారు. వ్యవసాయానికి 24 గంటలు కరెంట్ ఇస్తామని కేవలం 8 గంటలు మాత్రమే ఇస్తోందని, నిత్యావసర ధరలను అదుపులో ఉంచడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రైతులకు రైతుబందు ఇస్తున్నామంటూ ఎరువుల ధరలు పెంచడం సరికాదన్నారు. మద్దతు ధరకు వరి ధాన్యం కొనుగోలు చేయకపోగా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైస్ మిల్లర్లు కుమ్మకై క్వింటాలు ధాన్యానికి 10 కిలోల వరకు కోత విధిస్తూ దోచుకుంటున్నారని మండిపడ్డారు. తాడిచెర్ల ఓసీపీలో ప్రతి నిర్వాసితునికి ఉద్యోగ,ఉపాధి కల్పించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. మానేరు నుంచి మట్టి రోడ్డును వెంటనే తొలగించి తారు రోడ్డు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షుడు దండు రమేష్,కార్యదర్శి జంగిడి శ్రీనివాస్, సర్పంచ్‌లు శనిగరం రమేష్, జనగామ స్వరూప బాపు, ప్రదాకార్యదర్శి రాజిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ వొన్న తిరుపతిరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంత్రి రాజా సమ్మయ్య యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, బొబ్బిలి రాజు గౌడ్, లింగన్నపేట శ్రీదర్,పుప్పాల రాజు, చెంద్రయ్య, సురేష్ రావు, ప్రభాకర్ పాల్గొన్నారు.

యూటీఎఫ్ 5వ రాష్ట్ర మహాసభలు : శనిగరపు రమేష్

నవతెలంగాణ-భూపాలపల్లి



ఈనెల 13, 14వ తేదీల్లో జరిగే టీఎస్ యూటీఎఫ్ మహాసభలు విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి శనిగరపు రమేష్ కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయ ఆవరణలో గోడ పత్రికను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లాలో ని బీఎస్ఆర్ సార్థ కన్వెన్షన్ సెంటర్‌లో మహా సభలు జరగనున్నాయని తెలిపారు. మహాసభలలో విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలపై చర్చలు జరిపి ప్రభుత్వానికి నివేదించనున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథిగా విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కేరళ రాష్ట్ర ఆరోగ్య శాఖ మాజీ మంత్రి శైలజ, మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కె నాగేశ్వరరావు, ప్రస్తుత ఎమ్మెల్సీ అలుగువెల్లి నర్సిరెడ్డి తదితరులు హాజరవుతున్నారని తెలిపారు. అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దేవ, సెక్టోరియల్ అధికారులు కిషన్‌రావు, లక్ష్మణ్, ఎంఎస్ఓ కరుణాకర్, తిరుపతయ్య ఈశ్వర్, రాజు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు

మంగపేట : యూటీఎఫ్ రాష్ట్ర 5వ, మహాసభల వాల్ పోస్టర్‌ను ములుగు జిల్లా కార్యదర్శి ములుకాల వెంకటస్వామి మంగళవారం మండలంలో ఆవిష్కరించారు. ఈ నెల 13,14న రంగారెడ్డి జిల్లాలో జరిగే మహాసభలను విజయవంతం చేయాలని సంఘం భాద్యులకు పిలుపునిచ్చారు. మండల అధ్యక్ష, కార్యదర్శులు గుండం పురుషోత్తం, శ్రీరాముల సతీష్ కుమార్, కార్యదర్శులు ఆగబోయిన వెంకటేశ్వర్లు, పి.సారంగపాణి, టి.నాగేశ్వర్ రావు, టి.ఆదిలక్ష్మి, నయీమున్నిసాబేగం, పూర్ణ పాల్గన్నారు

తాగునీటి సమస్య పరిష్కరించాలి : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ- ములుగు



మంగపేట మండలం లోని రమణక్కపేట గ్రామం లో కనీస అవసరాలకోసం మంచినీళ్ళు లేక గ్రామ ప్రజలు తీవ్రంగా సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటి సమస్యలు తీర్చాలని డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఏవోకు వినతి పత్రం అందించారు. అనంతరం జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ మాట్లాడుతూ.. రమణక్కపేటలో విజయరావుపేట కాలనిలో మిషన్ భగీరథ నీళ్ళు సరిగా రావట్లేదని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పలుమార్లు గ్రామ మండల అధికారుల దృష్టికి తీసుకుపోయినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. గ్రామ పంచాయతీ పరిధి నల్లాల బోరు ఉన్నా పైపులు లేవని వాపోయారు. అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం సరఫరాలో జిల్లా అధికారుల నిర్లక్ష్యం

- వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్

నవతెలంగాణ-భూపాలపల్లి



రేషన్ బియ్యం సరఫరాలో జిల్లా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా 11 మండలాల్లో సుమారు 277 రేషన్ షాపులలో లక్షమందికి పైగా ప్రజలకు అందాల్సిన రేషన్ బియ్యం ఇప్పటివరకి అందలేదని ఆరోపించారు. మరో రెండు రోజులలో సంక్రాంతి పండుగ ఉండడంతో పేద ప్రజలు అయోమయానికి గురై అక్రమదారుల వద్ద ఎక్కువ రేటు పెట్టి బియ్యం కొనాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇవ్వాల్సిన రేషన్ బియ్యాన్ని సకాలంలో ఇవ్వకుండా వారి స్వార్థ రాజకీయాల కోసం పేదల కడుపు కొడుతున్నాయని ఆరోపించారు. పండుగ వేళలో ఆడబిడ్డలు ఇంటికి వస్తే దిక్కు తోచని పరిస్థితులల్లో తల్లిదండ్రులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఓ వైపు స్కూల్లు, కాలేజీలు సెలవులు ప్రకటించినా పిల్లలు సంబరంతో ఇంటికి వస్తే వస్తులే ఉండాలని వాపోయారు. ప్రభుత్వాలు పేదలకు బియ్యం పంపిణీ చేయాలని అన్నారు. రేషన్ సరుకులు తీసుకునే క్రమంలో ఇప్పటి వరకు బయోమెట్రిక్ కూడా పనిచేయకపోవడం శోచనీయమన్నారు. గురుకులం హాస్టల్స్‌లో అందాల్సిన బియ్యం పై కలెక్టర్ దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అర్జున్, తిరుపతి, సుధాకర్ ,రాజు రెడ్డి, రమేష్, శ్రీనివాస్, సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

కాళేశ్వరం చైర్మన్ మున్నూరుకాపులకే కేటాయించాలి

- సంఘం జిల్లా అధ్యక్షుడు పి సంపత్

నవతెలంగాణ-మహాదేవపూర్



ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ పదవిని మున్నూరు కాపులకు కేటాయించాలని మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడు పెండల సంపత్ డిమాండ్ చేశారు. మంగళవారం మహాదేవ్‌పూర్ ప్రెస్ క్లబ్ వద్ద విలేకరులతో ఆయన మాట్లాడారు. రాష్ట్ర జనాభాలో 30 శాతంగా ఉన్న మున్నూరు కాపులు ఇంతవరకు సరైన రాజకీయ, ఇతర పదవులకు దూరంగా ఉన్నారని గుర్తు చేశారు. మున్నూరు కాపులు సమాజ అభివృద్ధికి రైతుగా సేవలందిస్తున్నారన్నారు. రాజకీయ పదవుల్లో తమకు 30శాతం కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం టీటీడీపీ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన వీరమల్ల రాజబాపును శాలువాతో సన్మానించారు. మున్నూరుకాపు సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు తడకల జగదీశ్వర్, మండల అధ్యక్షుడు అడప రవి రాజా, కాటారం మండల అధ్యక్షుడు డబ్బేట రాజేష్ మహాదేవపూర్ మండల్ నాయకులు, నాగరాజు, మల్లయ్య, రమేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వరల్డ్ స్పైస్ సదస్సుకు సాంబశివరెడ్డి

నవతెలంగాణ-మంగపేట



భారత కామర్స్ అండ్ ఇండస్ట్రీ మినిస్ట్రీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16 నుండి 18 వరకు మహారాష్ట్రలోని ముంబాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న వరల్డ్ స్పైసెస్ కాంగ్రెస్ సదస్సులో పాల్గొనేందుకు జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డికి మంగళవారం ఆహ్వానం అందినట్లు ఆయన మంగళవారం తెలిపారు. జీ 20 దేశాల ప్రతినిధులతో జరిగే అరుదైన సమావేశంలో పాల్గొనే అవకాశం రావడం కేంద్ర ప్రభుత్వం తనకిచ్చిన గొప్ప అవకాశమని సాంబశివరెడ్డి తెలిపారు. తనను ఈ స్థాయికి ఎదిగేలా ప్రోత్స హించిన ఈ ప్రాంత రైతుల రుణం తీర్చుకోలేనిదని, వారికి రుణపడి ఉంటానని సాంబశివరెడ్డి అన్నారు.

ఎల్‌ఓసి అందజేత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఎడ్లపల్లి గ్రామానికి చెందిన పంథకాని వెంకటమ్మ కు రూ.2.50 లక్షల ఎల్ఓసి మంజూరైంది. సంబంధిత పత్రాన్ని మంగళ వారం పెద్దపల్లి జెడ్పి చైర్మన్ పుట్ట మదుకర్ వ్యక్తిగత సహాయకులు నిమ్స్ హాస్పిటల్ లోచికిత్స పొందుతున్న వెంకటమ్మకు అందజేశారు.



పల్లెల్లో వైద్య శిబిరం

నవతెలంగాణ-వాజేడు

ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి కొమరం మహేందర్ ఆధ్వర్యంలో పెనుగోలు కాలనీ గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి బాలింతలు, గర్భుణుల్లో జ్వర పిడితులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం మొరుమూరు గ్రామ పంచాయతీలో కంటి వెలుగు పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. సీడీపీఓ ముత్తమ్మ,సూపర్వైజర్ రమాదేవి, మొరుమూరు పంచాయతీ సర్పంచ్ నరేష్ కుమార్, ఉపసర్పంచ్ కోటేశ్వరరావు, హెల్త్ సూపర్‌వైజర్ కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సెంటర్‌ను తనిఖీ

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని అంబటిపల్లి గ్రామపంచాయతీ పరిధి అంగన్‌వాడీ సెంటర్‌ను మంగళవారం మండల ప్రత్యేక అధికారి, జెడ్పీ సీఈఓ రఘువరన్ తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి బాల బాలికలకు పౌష్టిక ఆహారం అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం ముందస్తు చర్యల గురించి మెడికల్ ఆఫీసర్‌ను అడిగి తెలుసుకున్నారు. క్యాంపు చేపట్టే ప్రదేశంను పరిశీలించారు. ఎంపీడీవో శంకర్, అంబటి పెళ్లి సర్పంచ్ విలాసరావు, పంచాయతీ కార్యదర్శి రమేష్, వైద్యాధికారి ప్రమోద్ కుమార్, సూపర్వైజర్ మసూద్ అలీ ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, తదితరులు ఉన్నారు.



పౌష్టికాహారం అందించాలి : స్పెషలాఫీసర్

నవతెలంగాణ-చిట్యాల

అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించాలని మండల స్పెషల్ ఆఫీసర్ శైలజ అన్నారు. మంగళవారం మండలంలోని జూకల్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. 15 రిజిస్టర్లు పరిశీలించి తగు సూచనలు చేశారు. ప్రీస్కూల్ కార్యక్రమాలన్నీ ప్రతి రోజు సెలబస్ ప్రకారం చేయాలని ఆదేశించారున రికార్డు ప్రకారం నమోదు అయిన వారందరూ అంగన్వాడి కేంద్రానికే వచ్చి భోజనం చేయాలని సూచించారు. బరువు ఎత్తు చూసి లోప పోషణను గుర్తించి వారి తల్లులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లను అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ పుట్టపాక మహేందర్, ఉపసర్పంచ్ ఆనందరెడ్డి, అంగన్వాడీ టీచర్స్ కరుణాదేవి, సరిత తదితరులు పాల్గొన్నారు.



నర్సరీ రిజిస్టర్లు పరిశీలన : ఏపీవో ప్రసాద్,

నవతెలంగాణ -మహాముత్తారం

మహా ముత్తారం మండలంలోని స్తంభంపల్లి పీపీ, వజినే పల్లి గ్రామపంచాయితీల్లో నర్సరీ, క్రీడా ప్రాంగణం పనులను మంగళవారం ఏ పీ ఓ ప్రసాద్ పరిశీలించారు. నర్సరీ రిజిస్టర్లు, సెవెన్ రిజిస్టర్లు తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఈ కే శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శులు ఆర్ సంపత్, ప్రవీణ్, ఫీల్డ్ అసిస్టెంట్ ఖైరుల్లాబెగ్, ఎన్ఎంఎస్ మేట్ పాల్గొన్నారు.



రాంపూర్‌లో రెవెన్యూ సదస్సు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పస్రా పంచాయతీ పరిధి రాంపూర్‌లో మంగళవారం రెండవ రోజు రెవెన్యూ సదస్సు నిర్వహించినట్లు తాహసిల్దార్ అల్లం రాజకుమార్ తెలిపారు. ఈ సదస్సు లో ప్రభుత్వ భూమి (పిఓటి) 40, మిస్సింగ్ సర్వే నంబర్ 3, సాదా బైనమా 3, సకేషన్ 01, డీఎస్ పెండింగ్ 03, మొత్తం 59 దరఖాస్తులు తీసుకుంటామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజేందర్, ధరణి ఆపరేటర్ హరి తదితరులు పాల్గొన్నారు.



నేతకాని మహా ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-భూపాలపల్లి

ఈనెల 22వ తేదీన పెద్దపల్లి జిల్లా రామగుండంలో జరిగే నేతకాని మహా ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం నాయకులు కోరారు మంగళవారం జిల్లా కేంద్రంలో మహాసభ గోడ పత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని సంఘాలను ఏకం చేస్తూ ఒకటే సంఘంగా ఏర్పడడానికి ఈ మహాసభ సమ్మేళనం దోహదపడుతుందన్నారు ఈ కార్యక్రమానికి నేతకాని సంఘం నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతకాని సంఘం నాయకులు దుర్గం రాజేష్, దుర్గం నరసయ్య, సెగ్గం సిద్దు, ఆకుదారి రాయమల్లు, సల్లూరు కమలాకర్, బెడ్డల పోశయ్య , జాడి అశోక్, గజ్జి రాజ్ కుమార్ దుర్గం అశోక్, సెగ్గం రామయ్య, సోదరి బాలాజీ, దుర్గం రాజు, జాడి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ- కాటారం

కాటారం మండలంలోని ఓడిపిలవంచ గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న వడ్లకొండ మల్లేష్, పొన్నాల సమ్మక్క కుటుంబాలను ఏఐసీసీ కార్యదర్శి మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఇటీవల మరణించిన పురుషోత్తం మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోడి రవికుమార్, మాజీ సర్పంచ్ నరోత్తం రెడ్డి, చిట్యాల బాపు, పోచయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

నవతెలంగాణ-గణపురం



బ్రాహ్మణ సంఘాలు అనుచిత వాఖ్యలు మానుకోవాలని కేజీకేఎస్ జిల్లా కన్వీనర్ బత్తిని శివశంకర్‌గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళ వారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నీరా కేఫ్ త్వరలో ప్రారంభించబోతుం దన్నారు. ప్రకృతి సిద్ధంగా తాటి,ఈత చెట్లనుండి తీసే స్వచ్ఛమైన పానీయం నీరా అని, బాటిల్స్‌లో, ప్యాకెట్ల రూపంలో దానిని వినియోగదారులకు అందజేస్తారన్నారు. నీరాకు ప్రభుత్వం వేదామృ తం పేరు పెట్టడంలో తప్పేముందని అన్నారు. బ్రాహ్మణ సంఘాలు ఈ పేరు తొలగించాలని అనడం అవివేకమన్నారు. పురాణాలలో సురులు సేవించిన పానీయం కాబట్టి సురాపానకం అన్నారు. దేవుళ్ళ పేరుతో లిక్కర్ షాపులు ఉన్నాయని, వాటి మీద లేని అభ్యంతరం నీరాపై ఎందుకు రాద్దాంతం చేస్తున్నారని ప్రశ్నించారు. మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే గీత కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక





పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత

ఓరుగల్లు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పెరుకారి శ్రీధర్ రావు



నవతెలంగాణ-హనుమకొండ

పర్యావరణాన్ని కాపాడటం పౌరులుగా మన బాధ్యతని. ప్రకృతిని కాపాడితే అది మనల్ని కాపాడుతుందని ఓరుగల్లు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పెరుకారి శ్రీధర్ రావు అన్నారు. చేవెళ్ల మన్నెగూడెం రోడ్డు వెడల్పు కార్యక్రమంలో వేలాది మర్రి చెట్లను కాపాడాలని శాస్త్రీయ పద్ధతిలో వాటిని ట్రాన్స్ లొకేట్ చేయాలని అవగాహన కల్పిస్తూ జనవరి 2న హనుమకొండ నుండి చేవెళ్ల వరకు రెండు వందల కిలోమీటర్లు పాదయాత్ర చేసి తిరిగి వచ్చిన కొలిపాక ప్రకాష్‌ను సన్మానం చేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమానికి ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ ఓరుగల్లు వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మాధవపెద్ది రమేష్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఓడితేల రాము, అంపషాయ్య నవీన్, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ బన్న ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

నిజాలను నిర్భయంగా వెలికితీసే పత్రిక 'నవ తెలంగాణ'

వరంగల్ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి



నవతెలంగాణ-శాయంపేట

సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను వెలికితీస్తూ, నిజాలను నిర్భయంగా వెలికి తీసే పత్రిక 'నవతెలంగాణ' అని వరంగల్ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మంగళవారం 'నవతెలంగాణ నూతన సంవత్సర క్యాలెండర్-2023'ను జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పత్రిక పనిచేస్తుందన్నారు. రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా 'నవ తెలంగాణ' పత్రిక పనిచేస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, వైస్‌ఎంపీపీ రామిశెట్టి లతాలక్ష్మారెడ్డి, సర్పంచ్ కందగట్ల రవి, ఉపసర్పంచ్ సుమన్, ఏఎంసి మాజీ వైస్‌చైర్మన్ రేణిగుంట్ల సదయ్య, ఎంపీడీవో ఆమంచ కృష్ణ మూర్తి, తహశీల్దార్ చలమల్ల రాజు, ఎంపీఓ రంజిత్ కుమార్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో పతంగుల పండుగ



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో కైట్ ఫెస్టివల్ ను నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి హాజరై మాట్లాడుతూ గాలిపటాలు ఎగరవేయడం మన సంస్కృతి, సంప్రదాయానికి నిదర్శనమని అన్నారు. అంతేకాకుండా జనవరిలో మన దేశంలో సంక్రాంతి పర్వదినాల్లో ఈ పతంగుల ఉత్సవం పిల్లలు, పెద్దలు ఉత్సాహంగా జరుపుకుంటారని అన్నారు. పాఠశాలకు హాజరైన ప్రతి విద్యార్థికి పతంగిని పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్, నిగ్గుల శ్రీదేవి, మోడెం సుకన్య, అంగన్వాడి టీచర్ నందిపాటిసంధ్య, వీఆర్ఏ శ్వేత, విద్యార్థులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-ఐనవోలు

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర 5వ మహాసభలు ఈనెల 13, 14 తేదీలలో రంగారెడ్డి జిల్లా లోనిమన్నెగూడలో నిర్వహించనున్న విద్యాసదస్సు, మహాసభలకు ఉపాధ్యాయులు, విద్యాభిమానులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి సిఎస్ఆర్ మల్లిక్ పిలుపునిచ్చారు. రాష్ట్ర విద్యా మహాసభల గోడపత్రికలు, ఆహ్వాన పత్రికలను మంగళవారం మండల కేంద్రం నందు ఐనవోలు కాంప్లెక్స్ హెచ్‌ఎం పి.శ్రీహర్షుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టీఎస్ యుటీఎఫ్ మహాసభలు విజయవంతం కావాలని, ప్రభుత్వ విద్యా రంగం బలోపేతం కావాలని ఆకాంక్షించారు. జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ చుంచుకాల లింగారావు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు, నూతన విద్యా విధానం తదితర అంశాలపై ఈ మహాసభలలో చర్చించితీర్మానం చేసి ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని అన్నారు. మండల అధ్యక్షప్రధాన కార్యదర్శులు ఏ. రవీందర్, బి.బ్రహ్మాచారి మాట్లాడుతూ ఈ మహాసభకు మండలం నుంచి ఎక్కువ సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు పరమేశ్వర్, విజయభాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు భీమల్ల సారయ్య,శైలజ, సుమలత, ఆయేషా, ఆఫ్రిన్, గీత తదితరులు పాల్గొన్నారు.

నాయిని రాజేందర్ రెడ్డికి సన్మానం



నవతెలంగాణ-సుబేదారి

హన్మకొండ జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డిలు నాయిని రాజేందర్‌రెడ్డిని శాలువతో సన్మానించి మెమోంటో అందజేశారు. హన్మ కొండ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఇండియన్ రెడ్‌క్రాస్‌సొసైటీ వార్షికోత్సవ జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశం లో వర్ధన్నపేట నియోజకవర్గం కోఆర్డినేటర్ నమ్మిండ్ల శ్రీనివాస్, రెడ్ క్రాస్ సొసైటీ వైస్‌చైర్మన్ డాక్టర్ సు ధాకర్ రెడ్డి, రెడ్‌క్రాస్ సొసైటీ స్టేట్ మేనేజ్మెంట్ కమిటీ మెంబర్స్ ఈవి శ్రీనివాస్ రావు,పొట్లపల్లి శ్రీనివాస్,బొమ్మినేని పాపి రెడ్డి,పెద్ది వెంకట్ నారాయణ గౌడ్, హరిప్రసాద్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పల్లె రాహుల్ రెడ్డి,జిల్లా మహిళా కాంగ్రెస్ చైర్మన్ బంక సరళ, జిల్లా ఎస్‌సి డిపార్ట్‌మెంట్ చైర్మన్ డాక్టర్ పి.రామకృ ష్ణ, ఎన్‌ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు పల్లకొండ సతీష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంకసంపత్, అంబేద్కర్ రాజు, టీపీసీసీ సోషల్ మీడియా కార్యదర్శి మహమ్మద్ ముస్తాక్‌నేహాల్, జిల్లాఓబీసీ కో-ఆర్డినేటర్ సాయిరాం యాదవ్‌లు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళం



నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రంలోని బుధరావు పేట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని స్థానిక ఎస్సై పిట్టల తిరుపతి సూచించిన ప్రకారం గ్రామానికి చెందిన ట్రాక్టర్ యూనియన్ సభ్యులు సిసి కెమెరాల ఏర్పాటుకు తమ వంతు సాయంగా 50,116 రూపాయలను గ్రామ సర్పంచ్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ పిట్టల తిరుపతికి విరాళంగా అందజేశారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటుకు గ్రామస్తులు సహకరించాలన్నారు. గ్రామంలోని వ్యాపారస్తులు, ఉద్యోగులు, ఇతర సంఘాలు ముందుకొచ్చి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. తద్వారా గ్రామంలో జరిగే నేరాలను నియంత్రించవచ్చున్నారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని అన్నారు.

అంధత్వ రహిత తెలంగాణే సీఎం కేసీఆర్ లక్ష్యం

కంటి వెలుగును విజయవంతం చేయాలి

వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి కంటి చూపు సరిగా ఉండాలని సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, అంధత్వ రహిత తెలంగాణ స్థాపన సీఎం కేసీఆర్ లక్ష్యమని వరంగల్ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కంటి వెలుగు సమీక్ష సమావేశంలో ముఖ్యఅతిథిగా జడ్పీ చైర్ పర్సన్ జ్యోతి పాల్గొని మాట్లాడారు. ఈనెల 18 నుండి 100 రోజులపాటు నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని కోరారు. 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరుఅర్హులని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికారుల భాగస్వామ్యంతో అందరికీ ఉచిత కంటి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఏఎన్‌ఎం, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది ప్రతి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన కల్పించాలని సూచించారు. మండలంలో రెండు టీములుగా ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని, ప్రజలందరికీ కంటి పరీక్షలు నిర్వహించడంతోపాటు వారి లోపాన్ని గుర్తించి అద్దాలను పంపిణీ చేస్తారని తెలిపారు. కంటి శస్త్ర చికిత్సలకు కూడా ఆసుపత్రులకు రిఫర్ చేస్తారని అన్నారు. సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు లక్ష్యంగా ముందుకు తీసుకెళ్తున్నారని, ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డిఎంహెచ్‌ఓ సాంబశివరావు మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమంలో 10 టీంలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మెడికల్ ఆఫీసర్, సూపర్వైజర్, ఆప్తాలమజిస్ట్, డిఈఓ, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు ఉంటారని, గ్రామీణ ప్రాంతంలో రోజు 300 మందికి, మునిసిపాలిటీలలో 400 మంది పైగా కంటి పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఆధార్ కార్డుతో రిజిస్ట్రేషన్ చేసి కంటి పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ నందకిషోర్, వైస్ ఎంపీపీ రాంశెట్టి లతా లక్ష్మారెడ్డి, తహసిల్దార్ చలమల్ల రాజు, ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తి, ఎంపీఓ రంజిత్‌కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక సర్పంచ్ రవి, పిహెచ్‌సీ వైద్యాధికారి సాయికృష్ణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

దళితుల భూములకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం

కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరూరి కుమార్



నవతెలంగాణ-పర్వతగిరి

జిల్లాలో దళితుల భూములకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అవుతున్నాయని కేవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అరూరికుమార్ అన్నారు. మండలంలోని అన్నారం షరీఫ్‌లో దళితుభూములను ఆక్రమించుకున్న వారి పైచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామంలో దళిత, కులసంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షనిరసన మంగళవారం నాటికి మూడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆరూరి కుమార్ ఆయన మాట్లాడుతూ అన్నారం షరీఫ్ లో 1972 కాలంలో ప్రభుత్వం దళితులకు కేటాయించిన భూమిని కొంతమంది ప్రవేట్ బడాబాబులు కబ్జాకు పాల్పడడాన్ని దళితుల భూమిని రక్షించాల్సిన ప్రభుత్వం చోద్యంచూస్తు పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. జిల్లాలో ప్రభుత్వ భూములకు అసైన్డ్‌భూములకు దళితులకు ప్రభుత్వాలు కేటాయించిన భూములకు పూర్తిగా రక్షణ లేకుండా పోతున్నదని దళితులను మార్చి మీదేగా కబ్జాలు చేసుకోవడం పరిపాటైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా దళితుల భూములపై ప్రత్యేక చర్యలు చేపట్టి జిల్లాలో ఉన్న అనేక ఇలాంటి సమస్యలకు పరిష్కారం చూసే విధంగా చర్యలు చేపట్టాలని దానికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలని కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, అన్నవరం చెరువులో దళితుల భూమిని ఆక్రమించుకున్న కూరపాటి సోమయ్యపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో దళితులకు భూమిని తిరిగిచ్చేవరకు ఉద్యమా న్ని మరింత ఉధతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పోదేటి దయాకర్, భూ సంరక్షణ కమిటీ సభ్యులు నకరికంటి రామచంద్రు,గడ్డం యాకాంబరం ,ఆబర్ల రాజు, పసునూరి మహేందర్, ఆబర్ల యాకరాజు, కొండేటిమహేందర్, పసునూరి వినోద్, యనమల రాజు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికులకు పీఆర్సీ అమలుచేయాలి

జీపీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య



నవతెలంగాణ-నెక్కొండ

గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు పీఆర్సీ వర్తింప చేయాలని జీపీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నెక్కొండ మండల అధ్యక్షులు భూక్యా నరేష్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో వెంకటయ్య సీఐటీయూ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18 నుండి 22 వరకు 17వ జాతీయ మహాసభలు బెంగళూరులో జరుగుతున్నందున కార్మికులకార్మికుల హక్కుల సాధన కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 42 కేంద్ర కార్మిక చట్టాలను రద్దు పరిచి నాలుగు కోడలుగా ఏర్పా టు చేస్తూ అమలు చేయడానికి పూనుకున్నదని అమలైన యెడల రాబోయే కాలంలో సంఘ నిర్మాణం సమ్మె చేసే హక్కు ఉద్యోగ భద్రత కోల్పోయే పరిస్థితి ఉంది అందుకు జాతీయ మహాసభలు విజయవంతం కావాలని కార్మికుల హక్కుల కోసం కార్యచరణ రూపొందించాలని సీఐటీయూ కార్మికులకు అండ అని సిఐటియూ జెండా ఆవిష్కరణ చేయడం జరిగిందన్నారు.

కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికులకు 19వ పీఆర్సీ అన్ని తరగతుల ఉద్యోగు లకు అమలు చేసినప్పటికీ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు అమలు చేయక తీవ్ర నిరాశాన్ని మిగిల్చింది పనిగంటలు లేవు ఉద్యోగ భద్రత లేదు పెన్షన్ సౌకర్యం లేదు ఇన్సూరెన్స్ లేదు కట్టు బానిసల్లా ఈ ప్రభుత్వం గ్రామపంచాయతీ ఉద్యోగుల చేత వెట్టి చాకిరి చేయిస్తుంది ఇది దుర్మార్గం ఈప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ పాలకుర్తి నుండి పట్నం వరకు ఫిబ్రవరి 12 నుంచి 27 వరకు రాష్ట్రంలో మరో ఒకపోరాటానికి సన్నద్ధమవుతూ గ్రామపం చాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు పాదయాత్ర నిర్వహించాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 51 జీవో సవరణ చేయాలని మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక హోదా ఇవ్వాలని సహాయ కార్యదర్శిగా నియమించాలని పీఎఫ్ ఈ ఎస్ ఐ సౌకర్యం కల్పించాలని రూ.10లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరుతూ లేనియెడల రాష్ట్రంలో మరో మారు ఉద్యమానికి సిద్ధమవుతున్నామని అందుకు కార్మిక వర్గం జయప్రదం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో భూక్య నరేష్, చెలకలపల్లి వీరస్వామి, ఈదురు సాయిలు, సింగం ఐమా మేర్గు మదర్ బసికేశ్రీను కనకం కృష్ణ,సింగారపు యాకయ్య కందిక ప్రవీణ్ వెంకన్న జంపయ్య నాగమ్మ యాకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బడిఈడు పిల్లలు బడిలో ఉండాలి



నవతెలంగాణ-వేలేరు

తెలంగాణ రాష్ట్రపాఠశాల విద్యా శాఖా ఆదేశానుసారం, జెడ్పి హెచ్ ఎస్‌వేలేరు కాంప్లెక్స్ హెచ్ ఎం నాగకుమారి సూచన మేరకు మండలంలోని వేపులగడ్డతండా, శాలపల్లి గ్రామ పరిధిలో సీఆర్పి మొగిలిచెర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎంపిపిఎస్ శాలపల్లి హెచ్‌ఎం ఎర్ర తిరుపతి, అంగన్వాడి సిబ్బంది మంగళవారం బడిబయట పిల్లల సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు బడిలో ఉండేలా ప్రతి తల్లితండ్రి, విద్యావంతులు, సమాజంలో ప్రతిఒక్కరు చొరవచూపాలని కోరారు. విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమన్నారు. వివిద కారణాలచే 10వ తరగతి, ఇంటర్ మీడియేట్ పూర్తి చేయని వారు ఈ నెల 13 వరకు ఓపెన్ స్కూల్ లో చేరవచ్చన్నారు. జెడ్పిహెచెస్ వేలేరులో ఓపెన్ స్కూలు స్టడీ సెంటర్ అందుబాటులో ఉందన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్హతను పెంచుకోవాలన్నారు. ఓపెన్ స్కూల్ లో అడ్మిషన్ పొందగోరు వారు జెడ్పిహెచెస్ వేలేరు ఓపెన్ స్కూల్ కో- ఆర్డినేటర్ గడ్డిశ్రీనివాస్‌ను ఫోన్ నంబర్ 94419 39243 లో సంప్రదించవచ్చున్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నేడు చలివాగు త్రైబందీ నీటి విడుదల

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని జోగంపల్లి శివారు చలివాగు ప్రాజెక్టు కింద ఆయకట్టు పంటలకు యాసంగి సీజన్‌కు నీరు అందించడానికి బుధవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి పాల్గొని త్రైబందీ నీరు విడుదల చేస్తారని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగుల మనోహర్‌రెడ్డి మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

సావిత్రి పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీ పరిధి లోని భూక్య తండా అంగన్వాడీ సెంటర్ ఆయాగా విధులు నిర్వహిస్తున్న ఇస్లావత్ సావిత్రి గత కొన్ని రోజులుగా విధులకు హాజరు కావడం లేదని శాఖ పరంగా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ రమేష్ ఆరోపించారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు సెంటర్ కు రాకుండా కేవలం తన స్వంత పొలం పనులను చేసుకుంటూ పిల్లలకు వంటచేయకుండా తన ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తూ ఎపుడు వస్తారో, వెళ్తారో ఎక్కువ తెలియకుండా వుందన్నారు.దీంతో పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు.తనకు వున్నా వ్యవసాయం పనులపై ఉన్న శ్రద్ధ పిల్లలపై చూపడం లేదని తెలిపారు.గతంలో కూడా ఈమెకు మెమో జారీ చేసినా పట్టించు కోవడం లేదని తెలిపారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయనతో పాటు మూడు వెంకన్న, అనూష, భూక్యా సుమన్, సంతోష్‌లు ఉన్నారు.

మహిళల కొరకు సంక్రాంతి ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-కాజీపేట

అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్న ట్లు సంక్రాంతి సంబరాలలో భాగంగా నిర్వహిస్తున్న పలు పోటీలలో మహిళలు యువతులు ఉత్సాహంగా పాల్గొనడం జరుగుతుందని వర్ధన్నపేట నియోజకవర్గ శాసన సభ్యులు ఆరూరి రమేష్ అన్నారు. గ్రేటర్ వరంగల్ 45వ డివిజన్ కడిపికొండలో సంక్రాంతి సంబరాలలో భాగంగా నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమానికి ఎమ్మెల్యే అరూరి రమేష్ హాజరై ముగ్గుల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత పోటీలలో గెలిచిన విజేతలందరికీ బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

సంక్రాంతి పండుగను ప్రతీ ఒక్కరూ ఆనందంగా, సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామంలో ఆరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలకు అనూహ్యస్పందన వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్ రావు, దర్గా సొసైటీ చైర్మన్ వనం రెడ్డి, మండల రైతు బంధు సమితి కోఆర్డినేటర్ కంకణాల సంపత్ రెడ్డి, నాయకులు శాంతి కుమార్, మహిళలు, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన భారతిలో క్యాలెండర్ ఆవిష్కరణ

పర్వతగిరి : మండలంలోని చింత నెక్కొండ విజ్ఞాన భారతి విద్యాలయంలో మంగళవారం నూతన సంవత్సర క్యాలెండర్ ను పాఠశాల కరస్పాండెంట్ అక్కినపెల్లి సతీష్ కుమార్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, బిక్షపతి, శ్రీకాంత్, నవీన్, రజిత, గొర్ల సరిత, శిరీష, ఆకారపు సరిత, రాజేశ్వరి, మౌనిక, సుమలత, పద్మావతి, స్నేహ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలి

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి



నవతెలంగాణ-హనుమకొండ

అసంఘటిత కార్మికులకు సామాజిక భద్రత కల్పించి సంక్షేమ పథకాలు అమలు చేయాలని సిఐటియు హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి డిమాండ్ చేశారు. మంగళవారం హనుమకొండ న్యూ శాయంపేట 31 డివిజన్ బస్టాండ్ కూడలిలో సిఐటియూ, ఆలిండియా 17వ మహాసభలు జనవరి 18నుండి22 వరకు బెంగళూరులో జరుగు మహా సభలను జయప్రదం చేయాలని ఆల్‌షాప్‌వర్కర్స్ యూనియన్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిఐటియూ, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి చేతుల మీదిగా సిఐటియూ జెండా ఆవిష్కరించారు. అనంతరం వేల్పుల సారంగపాణి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గత ఎనిమిది సంవత్సరాలుగా అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు పెద్ద నోట్ల రద్దు, జీఎస్టి పన్ను విధానం, నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్, కరోనా లో ప్రకటించిన ఆత్మ నిర్భర్ భారత్ రూ.20 లక్షల కోట్ల ఉపాధి హామీకి నిధుల తగ్గింపు, మరియు నిత్యావసరాలైన బియ్యం,పప్పులు,నూనెలు సబ్బులు,పేస్టులు,గ్యాస్,డీజిల్,పెట్రోల్ ధరలు పెరగడం ఈ నిర్ణయాన్ని అసంఘటిత రంగ కార్మికులకు గుదిమండగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోజు రోజుకి నిరుద్యోగం పెరుగుతుందని మెజార్టీ కార్మికులు శాశ్వతఉద్యోగాలు రూపం మారుతున్నాయని అసంఘటిత కార్మికులకు మరింత దుర్భరమైన పరిస్థితి ఏర్పడిందన్నారు.

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గాన్ని కాకుండా ఈరోజు రైతు, వ్యవసాయ కార్మికులను పేద ప్రజలకు వ్యతిరేకంగా విధానాలు చేస్తుందని ఈ విధానాలను తిప్పి కొట్టాలంటే కార్మికుల వర్గాన్ని రైతాంగాన్ని వత్తిదారులను పేద ప్రజలు ఐక్యం చేసి రాబోయే కాలంలో పెట్టుబడుదారులకు అనుకూలంగా ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపేసి కార్మిక, రైతు, పేద ప్రజానీకానికి అనుకూలంగా ఉండే ప్రభుత్వాలను ఎన్నుకోవాలని ఆ ప్రయత్నంలో భాగంగానే రాబోయే కాలంలో ఐక్యపోరాటాల ద్వారా ఈ ప్రభుత్వం మెడలు వంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు హనుమకొండ జిల్లా కార్యదర్శి బొల్లారపు సంపత్, హనుమకొండ సౌత్‌మండల కమిటీ కన్వీనర్ ఆలకుంట యాకయ్య, నన్నెబోయిన రాజు, వేల్పుల రమేష్, మల్లేష్, గంద్రతి యాదగిరి, రాజేందర్, శ్రీనివాస్, యం.సురేష్, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో కోలాట ఉత్సవాలు





నవతెలంగాణ-వరంగల్

ప్రజానాట్యమండలి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో మంగళవారం పోచం మైదాన్ లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సిపిఐఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగన్న ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని ప్రస్తుత పరిస్థితుల్లో మహిళలపై దాడులు పెరిగిపోతున్నా యని ఎదుర్కొనేందుకు సిద్ధమై భయపడకుండా ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఆర్థికంగా మహిళలు ముందంజు ఉండాలని కోరారు. అనంతరం కోలాటంఆడిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి సింగారపు బాబు, సిఐటియు జిల్లా అధ్యక్షులు మాలోత్ సాగర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మారపు సామమూర్తి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చుక్కా ప్రశాంత్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వల్లదాసు దుర్గయ్య, జిల్లా అధ్యక్షులు దాసరపు అనిల్, సబ్బులు, ప్రవీణ్, జానీ లావణ్య, రమేష్, జీవన్ రాజేష్ ఖన్నా, కోలాట కళాకారులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ లో నలుగురికి జైలు శిక్ష

నవతెలంగాణ-కాజీపేట

మద్యం సేవించి వాహనాలు నడుతూ పట్టుబడిన వారిలో నలుగురికి జైలు శిక్ష విధించినట్లు కాజీపేట ట్రాఫిక్ సిఐ రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రాఫిక్ అడిషనల్ డిసిపి పుష్పారెడ్డి ఆదేశాల మేరకు కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో సిబ్బంది వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా మద్యంసేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిని మంగళవారం కోర్టులో హాజరుపరచగా సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కె.విద్యా సాగర్ రావు నలుగురికి రెండురోజులు జైలు శిక్ష విధించగా వారిని మహబూబాబాద్ సబ్ జైలుకు తరలించినట్లు, మరో 9మందికి 15700 జరిమానా విధించినట్లు తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ వాహనాల నడపాలని అన్నారు.

ఉచిత విద్యుత్‌ను వినియోగించుకోవాలి



నవతెలంగాణ-వరంగల్

ఎస్సీ,ఎస్టీలకు 100 యూనిట్ల లోపు ఉచిత కరెంటు సరఫరాను ప్రభుత్వం అందిస్తుందని ఎస్ఈ మధుసూదన్‌రావు అన్నారు. వరంగల్ గొర్రెకుంటలో ఎస్సీ, ఎస్టీలకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 290 ఎస్సీ, ఎస్టీలు హాజరయ్యారు. ఇందులో 243 మంది కుల ధ్రువీకరణ ఆధార ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. వెంటనే సర్వీస్ మీటర్లకు జత చేశారు. ఎస్ఏఓ సంజీవరావు, డిఈ మల్లికార్జున్, ఏ ఓ ఈ గణేష్, ఏఏఓ కమలాకర్, ఏఏఈ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రంలో పోషణ్ అభియాన్



నవతెలంగాణ-వేలేరు


మండలంలోని పీచర అంగన్‌వాడీ కేంద్రం-3లో టీచర్ రేణుక ఆధ్వర్యంలో పోషణ అభి యాన్ అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కృషి విజ్ఞాన కేంద్ర సౌజన్యంతో తల్లులకు కిచెన్ గార్డెన్, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లమొక్కల పెంపకంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సీడీపీఓ మధురిమ, డాక్టర్లు రాజన్న, అరుణ్ జ్యోతి, రాజు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్వాడి సూపెర్వైజర్ రమాదేవి, అంగన్వాడి టీచర్లు, ఆయాలు తల్లులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల ఆరోపణలు అవాస్తవం

నవతెలంగాణ-పరకాల

బీజేపీ నాయకులు చేసిన ఆరోపణలు అవాస్తవమని కెఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ డిజి యోధ చైర్మన్ కొక్కిరాల రాకేష్ రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి లు మాట్లాడడం వారి అవివేకానికి నిదర్శనమని అన్నారు. బీజేపీ నాయకులు సోమవారం నాపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రెస్ మీట్ పెట్టడంలో అంతర్యం ఏమిటో తెలపాలని అన్నారు. ఎక్కడో హైదరాబాదులో ఉండాల్సిన సాఫ్ట్వేర్ కంపెనీని పరకాల లో స్థాపించి 300 మందికి ఉపాధి కల్పిస్తుంటే నాపై లేనిపోని రాద్ధాంతాలు చేయడం నీచ రాజకీయమని ఎద్దేవా చేశారు. నిరుపేద కుటుంబాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం తప్పా అని నిలదీశారు .నిరుపేద యువకులకు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షతో కానిస్టేబుల్, ఎస్సై, గ్రూప్ ఎంట్రన్స్ పరీక్ష ఫలితాలలో విజయం సాధించేందుకు సన్నద్ధమవుతున్న యువకులకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించడం తప్పా అని మండిపడ్డారు. బిజెపి నాయకులు ప్రతి దానిని వంకర బుద్ధితో రాజకీయ కోణంలో చూడటం సరైనది కాదని వారి విజ్ఞతకే వదిలేస్తున్నా నేను చేసిన పలు సేవా కార్యక్రమాలకు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఒక నియోజకవర్గ నేతగా ముఖ్య అతిథిగా పిలిపించినందుకే బినామీ అనడం, పిచ్చి కూతలు కూయడం సరైనది కాదన్నారు.ఆ భూమికి నాకు ఎటువంటి సంబంధం లేదు.

ఏ ఆధారాలతో నాపై తప్పుడు ఆరోపణలు చేశారో నాపై తప్పుడు ఆరోపణలు చేసిన నాయకులు బహిరంగంగా క్షమాపణ చెప్పకపోతే ఆ నాయకుల మీద పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు.



నూతన వైద్య అధికారిగా డాక్టర్ కిశోర్ బాధ్యతలు

నవతెలంగాణ-నర్మెట్ట

జనగాం జిల్లా నర్మెట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు వైద్య అధి కారిగా డాక్టర్. కిశోర్ తాల్క మంగళవారం బాధ్యతలు చేపట్టారు. డాక్టర్ కిశోర్ దేవరుప్పుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి డిప్యుటేషన్ పై నర్మెట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చినట్లు తెలిపారు.



హామీలు అమలు చేయాలి : కాంగ్రెస్

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సమావేశం మండల పార్టీ అధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో పిసిసి సభ్యులు గూగులోత్ దసురు నాయక్ పాల్గొని మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన మహబూబాబాద్ జిల్లాకు 12వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు వస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఈ కింది అంశాలపై కేసీఆర్ స్పష్టమైన హామీలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెండు దఫాలుగా ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి తొమ్మిది సంవత్సరాలు అయిన సందర్భంగా వారు ఎన్నికలలో ఇచ్చిన హామీలో భాగంగా రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తానని చెప్పి ఈనాటికీ చేయకపోవడం వలన రైతుల ఎకౌంట్లో రైతు బంధు పడుతుంటే బ్యాంకు మేనేజర్లు రుణమాఫీకి సంబంధించినటువంటి వడ్డీని చెల్లింపుల్లో జమ చేసుకుంటున్నారని, కావున ఈ జిల్లా పర్యటనలో లక్ష రూపాయల రుణమాఫీని వెంటనే ప్రకటించాలని, ఆదేవిధంగా అర్హులందరికీ జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయాలని, అటవీ భూమిని సాగు చేసుకున్న అర్హులైన అందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని, నూతనంగా ఏర్పాటైన గిరిజన తండా జిపిలకు అభివృద్ధి నిధులను మంజూరు చేయాలని, ముఖ్యంగా కేసముద్రం మండల కేంద్రంలో ఆర్వోబి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొంటున్నారని, అదేవిధంగా కేసముద్రం వ్యాపార కేంద్రం పెద్ద మార్కెట్ ఇండస్ట్రియల్ ఉన్న ఎన్నో సంవత్సరాల నుండి అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని



డిమాండ్ చేశారు. ఆనాడు కేంద్ర ప్రభుత్వం బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయకపోతే రాష్ట్ర ప్రభుత్వమే నిధులను కేటాయించి ఏర్పాటు చేస్తానని చెప్పిన దానిపై ఒక స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేసముద్రం మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి నిర్మిస్తానని చెప్పిన దానిపై కూడా ఒక ప్రకటన చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి తండా వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు అయ్యూబ్ ఖాన్, ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఇస్లావత్ చందు, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు సత్యానందం, కూరెల్లి సతీష్, గోపాల వెంకటరెడ్డి, రాజులపాటి మల్లయ్య, గుండు గోపాల్, లక్ష్మణ్ నాయక్, భూక్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం కథ కంచికేనా...?

చర్చనీయాంశమైన టాస్క్ ఫోర్స్ పోలీసుల సస్పెన్షన్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రజా పంపిణీవ్యవస్థ ద్వారా ఉచితంగా ప్రజలకు చేరాల్సిన బియ్యం అక్రమంగా తరలిస్తున్న సంఘటనలు అధికారులకు కాసులు కురిపిస్తున్నాయి. బియ్యం అక్రమంగా తరలిస్తున్న వ్యాపారులతో లాలూచీపడ్డారనే ఆరోపణలతో నలుగురు టాస్క్ ఫోర్సు పోలీసులు సస్పెండ్ కావడం స్థానికంగా అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. రేషన్ బియ్యం అక్రమంగా రవాణా చేస్తున్న వారితో లావాదేవీలు నిర్వహించారనే ఆరోపణతో టాస్క్‌ఫోర్స్‌కు చెందిన ఒక సీఐ, ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు, ఒక కానిస్టేబుల్‌ను పోలీస్ కమిషనర్ సస్పెండ్ చేయడంతో అధికారులు ఉలిక్కిపడ్డారు. జిల్లాలోని స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గంలో హైదరాబాద్-వరంగల్ ప్రధాన రహదారిపై ఉన్న గ్రామ సమీపంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు చేరాల్సిన 168 క్వింటాళ్ల బియ్యం లారీని దాదాపు నెల రోజుల క్రితం టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకొని చిల్పూర్ పోలీసులకు అప్పగించారు. అక్కడి పోలీసులు విచారణ నిమిత్తం పౌరసరఫరాల శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నల్లగొండ ప్రాంతానికి చెందిన వెంకటేశ్వర రైస్ మిల్లు నుండి 168 క్వింటాళ్ల ప్రజా పంపిణీ బియ్యంతో బయలుదేరిన వాహనం నిర్దేశించుకున్న ప్రాంతానికి చేరుకుంది. పక్కా సమాచారం అందుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు వాహనాన్ని నిలిపి డ్రైవర్లు మారపాక శ్రీనివాసులు, చల్ల అశ్విని కుమార్‌లను అదుపులో తీసుకునేందుకు ప్రయత్నించగా వారు పారిపోయే ప్రయత్నం చేశారు. ఎట్టకేలకు వారిని అదుపులోకి తీసుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు చిల్పూర్ పోలీసులకు అప్పగించారు. డ్రైవర్లను విచారించిన చిల్పూరు పోలీసులు వారితో పాటు ఎల్లందుల లక్ష్మీనారాయణ, ఎడవెల్లి మాధవరెడ్డిల పై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు తెలిసింది.

మసి పూసి మారేడు కాయ చేసే యత్నం...

నిందితుల్లో ఒకరైన ఎడవెల్లి మాధవరెడ్డి భార్య భాగస్వామిగా ఉన్న రైస్ మిల్లుకు రేషన్ బియ్యాన్ని తీసుకువస్తున్నట్లు డ్రైవర్లు శ్రీనివాసులు, చల్లా అశ్విని కుమార్ వాంగ్మూలం ఇచ్చారు. ఆ వాగ్మూలం ప్రకారం మిల్లు పై, యాజమాన్యం పై కేసు నమోదు చేయాల్సి ఉన్నప్పటికీ అధికార యంత్రాంగం అంతా ఇక్కడే మసిపూసి మారేడు కాయ చేసే ప్రయత్నం చేసిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైస్‌మిల్లుల అసోసియేషన్ ప్రతినిధులు కూడా అధికారులకు కావలసిన సహాయ సహకారాలు అందిస్తూ తణమో, ఫణమో ముట్ట చెప్పినట్లు బహిరంగంగానే చర్చ జరుగుతుంది. 5 లక్షల రూపాయల వరకు చేతులు మారినట్లు సమాచారం. అందుకేనేమో అధికారులు కూడా రేషన్ బియ్యం ఉన్న వాహనాన్ని మిల్లుకు బయట అల్లంత దూరంలో పట్టుకున్నట్లు వెల్లడించడం గమనార్హం.

కేసు నమోదు చేశాం : పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారిణి, రోజారాణి



పిడిఎస్ బియ్యం పట్టుకొని క్రిమినల్ కేసు నమోదు చేసిన చిల్పూరు పోలీసులు తమకు అందించిన సమాచారం మేరకు విచారణచేశాం. నిబంధనల ప్రకారం 6(ఏ)కేసు నమోదు చేశాం. ఆరోపణలు ఎదుర్కొంటున్న సదరు మిల్లుకు ఈ సీజన్లో ధాన్యం కేటాయించలేదు. ఎడబెల్లి మాధవ రెడ్డి భార్య భాగస్వామిగా ఉన్న మిల్లుకు బియ్యాన్ని తరలిస్తున్నామని రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న లారీ డ్రైవర్లు మారపాక శ్రీనివాసులు, చల్ల అశ్విని కుమార్ అంగీకరించారు. ఆ మేరకే కేసు నమోదు చేశాం.

అసోసియేషన్‌కు సంబంధం లేదు...

పై సంఘటనలతో తమకు ఎలాంటి సంబంధం లేదని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పెద్ది వెంకట్ నారాయణ గౌడ్, రూరల్ అధ్యక్షులు బాల్దే వెంకన్న స్పష్టం చేశారు.

ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా 'నవతెలంగాణ' పత్రిక

డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యా నాయక్

నవతెలంగాణ-నరసింహులపేట

ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలిచేవాడే నిజమైన జర్నలిస్టు అని డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ సభ్యులు డిఎస్ రెడ్యా నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని శ్రీ వెంకటేశ్వర దేవస్థానం ప్రాంగణంలో నవ తెలంగాణ 2023 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రజలకు న్యాయం జరిగేలా నవ తెలంగాణ దినపత్రిక తమ వంతు పాత్రను పోషించడం అభినందనీయమన్నారు. నిజాన్ని నిర్భ



యంగా రాయడంలో నవతెలంగాణ పత్రిక ముందుంటుందన్నారు. కార్మిక, కర్షక, శ్రామిక, రైతుల పేదల బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి నవ తెలంగాణ పత్రిక నిరంతరం కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా సమస్యలను వెలుగుదీస్తూ ప్రజల మన్నలను పొందుతున్న పత్రిక అన్నారు. కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవేందర్, స్థానిక ఎంపీపీ టేకుల సుశీల యాదగిరి రెడ్డి, వైస్ ఎంపీపీ జాటోత్ దేవేందర్, రైతు సమన్వయ సమితి కో-ఆర్డినేటర్ మధుసూదన్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మెరుగు శంకర్ గౌడ్, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు దామోదర్ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు బిఆర్ఎస్ ముఖ్యకార్తలు పాల్గొన్నారు.



ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

నవతెలంగాణ-బయ్యారం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, గార్ల మండల వైస్ ఎంపీపీ కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం నాదెళ్ల పద్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిదిగా ఆయన పాల్గొని మాటాడారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయటానికి పూనుకున్నదని, ఉపాధి హామీ కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. విభజన హామీ చట్టంలో ఉన్న ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఊసే ఎత్తటం మర్చిపోయారని, ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించడానికి అన్ని వనరులు ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తూ ఈ ప్రాంతా నిరుద్యోగ యువతని మోసం చేయాలని చూస్తున్నదని, ఇప్పటికైనా ఈ ప్రభుత్వం తక్షణమే ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించాలని డిమాండ్ చేశారు. దళిత బంధు పేరుతో అధికార పార్టీ కార్యకర్తలకి మాత్ర మే దళిత బంధు వస్తుందని, మిగతా దళితులకు రాదని మోసం చేస్తున్నారని, అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధ్ ఇవ్వాలని, అదే విధంగా అర్హులైన వారందరికీ డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలని, స్థలం ఉన్న ప్రతి ఒక్కరికి ఆరు లక్షలు డబుల్ బెడ్ రూమ్ కేటాయించాలన్నారు. ఈ రాష్ట్రంలో రేషన్ కార్డులు, అదే విధంగా అర్హులైన వారందరికీ కూడా పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్, సీనియర్ నాయకులు పుసులూరి రంగయ్య, కళింగ రెడ్డి, గంగారబోయిన రాజు, బిచ్చనాగేశ్వరరావు, వీరన్న, మంద నపు రాజు, వీరమల్లు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ఏఎన్ఎంలకు పదోన్నతులు కల్పించండి

నవతెలంగాణ-తొర్రూరు

వైద్య సేవలు అందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉన్న ఆశ వర్కర్లను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని కోరుతూ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు మంగళవారం లైన్స్ క్లబ్ భవనంలో ఆశ వర్కర్లు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్ల సంఘం నియోజకవర్గ బాధ్యులు ఎ. రేణుక మాట్లాడుతూ వివిధ గ్రామాల నుండి కాన్పుల కోసం తిరిగి వస్తున్నామని, ఆశ వర్కర్లకు ప్రత్యేక గదిని ఏర్పాటు చేయాలని, అర్హులైన ఆశలకు ఏఎన్ఎం పోస్టులు ఇవ్వాలని, దళితులకు దళిత బంధు వర్తింపచేయాలని, ఆశ వర్కర్లకు అందించే ఫిక్సిడ్ వేతనాలను ఇవ్వాలని, ఆశ వర్కర్లకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు అరుణ, హేమలత, రేణుక,సరిత,సునీత, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.





బొడ్రాయి పునఃప్రతిష్టాపన కరపత్రాల ఆవిష్కరణ

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలో ఫిబ్రవరి 5వ తేదీన చేపట్టు బొడ్రాయి పునః ప్రతిష్టాపనలో భాగంగా మంగళవారం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాం మోహన్ రెడ్డి అధ్యక్షతన స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం ప్రాంగణంలో ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు బొడ్రాయి ప్రతిష్ట కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, కుల సంఘాల ప్రతినిధులు, పునః ప్రతిష్టాపన కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పీవోడబ్ల్యూ మహాసభలను విజయవంతం చేయండి

రాష్ట్ర సహాయ కార్యదర్శి పద్మ

నవతెలంగాణ-బయ్యారం

ఈ నెల 28, 29 తేదీలలో మహబూబాబాద్‌లో జరుగు ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర మూడో మహాసభలను విజయవంతం చేయాలని పిఓడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఊకె పద్మ పిలుపు నిచ్చారు.మంగళవారం మండల పరిధిలోని గురిమళ్ళలో మహాసభల పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం ఆమె మాట్లాడారు. మహిళల పై రోజురోజుకు అణిచివేత, అత్యాచారాలు పెరిగి పోతున్నాయన్నారు. మతోన్మాద శక్తులు మహిళలను లక్ష్యంగా చేసుకొని అకత్యాలకు పాల్పడుతున్నారని, మనువాద సంస్కృతి మహిళలని ఆట వస్తువులుగా దిగజార్చిందని ఆమె అన్నారు. మహిళల రక్షణ కోసం ఎన్ని చట్టాలున్నా వారి పై జరుగుతున్న అకత్యాలు ఆగడం లేదన్నారు. పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు నేటికీ ఆమోదానికి నోచుకోలేదని,పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడం వల్లనే ఇలా జరుగుతుందన్నారు. ఆదివాసి గిరిజన మహిళల పై ఫారెస్ట్ వారి దాడులు పెరిగిపోతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ప్రగతిశీల మహిళా సంఘం గత నాలుగు దశాబ్దాలకు పైగా మహిళల సమస్యల పై రాజీ లేకుండా పోరాటాలు నిర్వహిస్తున్నదని ఆమె అన్నారు. మహిళా సమస్యల పై నిరంతరం పోరాడుతున్న ప్రగతిశీల మహిళా సంఘం మహాసభల విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె కోరారు. 28 న మహబూబాబాద్ పట్టణంలో భారీ మహిళా ప్రదర్శన, బహిరంగ సభ ఉంటాయని, 29వ తేదీన గంగపుత్ర సంఘం భవనంలో ప్రతినిధుల సభ ఉంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుర్సం రమణ, మల్లమ్మ, సమ్మక్క, బిజ్జ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి : సీఐటీయూ







నవతెలంగాణ-మహబూబాబాద్

ఈనెల 18 నుండి 22వ తారీకు వరకు బెంగళూరులో జరిగే సిఐటియు ఆల్ ఇండియా మహాసభల సందర్భంగా ఆలిండియా కమిటీ పిలుపు మేరకు మంగళవారం వాసవికొల్డ్ దగ్గర జెండాను రవి మేస్త్రి జెండా ఎగరవేశారు.అనంతరం సిఐటియుజిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది సంవత్సరాలు కావస్తున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ బిజెపి మోడీ ప్రభుత్వం నల్ల చట్టాలను తెచ్చి రైతులను గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 8 ఏళ్ల కాలంలో పేదరికం నిరుద్యోగం పెరుగుతుందన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు పెంచుతూ ప్రజలపైన అనేక భారం మోపుతున్నారని, పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాలని, కార్మిక సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5న జరుగు ఛలోపార్లమెంట్ జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు జిల్లా అధ్యక్షులు ఆకులరాజు,పట్టణ కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న, తోట శీను, వెంకన్న లక్ష్మణ్, జనార్ధన్, సారయ్య, వీరన్న, సేవ్య మహేష్, పాల్గొన్నారు.

మరిపెడ : సిఐటియు మా సభను జయ ప్రదం చేయాలని సిఐటియు మండల కో-కన్వీనర్ కాగిత రాంబాబు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా మరిపెడ మండల కేంద్రంలో ఆటో వర్కర్స్ యూనియన్, యాకూబ్ మార్బుల్ వర్కర్స్ యూనియన్, పటాన్ హైమద్ పాష ర్యాలీ ఆటో కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు వెంకన్నలు మంగళవారం మహాసభల జెండా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కో-కన్వీనర్ కాగిత రాంబాబు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాల రాయాలని చూస్తూ 40 కార్మిక చట్టాలను నాలుకోడులుగా చేసి కార్మికులను కార్పొరేట్ శక్తులకు బానిసలుగా చేయడం కోసం వారి శ్రమను అప్పనంగా బడా బాబులకు ధారదత్తం చేయడానికి బీజేపీ ప్రభుత్వం పూనుకుందన్నారు. ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు దారావత్ ఎంకన్న, బొడ్డు ఎంకన్న, ఎర్రమళ్ళ కొండయ్య, కృష్ణమూర్తి, జనక సైదులు, జనక జామర్తి, ఆలేటి బాబు, మట్టి మురళి, బాష్పంగు ముత్తయ్య, ఎడెల్లి శీను, జన్నర్ల శ్రీను, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

జనగామ : సిఐటియు అఖిలభారత మహా సభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు పిలుపు నిచ్చారు. మహా సభలను విజయవంతాన్ని చేయాలని కోరుతూ మంగళవారం జిల్లా వ్యాప్తంగా సిఐటియు జెండా ఆవిష్కరణలు నిర్వహించారు. అందులో భాగంగా జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో జెండాను జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు పాల్గొని మాట్లాడుతూ దేశంలో కార్మికవర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అనునిత్యం కార్మిక వర్గానికి అండగా పోరాటాలు నిర్వహిస్తున్న కార్మికవర్గ రథసారథి సిఐటియు అఖిల భారత జాతీయ మహా సభలు నెల 18 నుండి 22వ తేదీ వరకు బెంగుళూరులో జరగబోతున్నాయని తెలిపారు. మహాసభలను జయప్రదం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా పట్టణ నాయకులు జోగు ప్రకాష్, వడ్డేపల్లి బ్లెస్సింగ్‌టన్ కే. వెంకటేష్ కళ్యాణం లింగం, మల్లేష్ రాజ్, మహబూబ్ అలీ, కళ్లెపు కుమార్, జి.వినోద్ సాయికుమార్, గాడి శివ కళ్యాణ్, ఐద్వా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చీర రజిత బూడిద అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ దురుద్దేశంతోనే తెలంగాణపై విషం కక్కుతున్నారు : ఎమ్మెల్సీ కడియం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

కేవలం రాజకీయ దురుద్దేశంతో తెలంగాణ రాష్ట్రంపై బీజేపీ పార్టీ విషంకక్కుతున్నదని, తెలంగాణ ప్రజలు చూస్తూ ఊరుకోరని, తిప్పి కొడతారని మాజీ ఉపముఖ్యమంత్రి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ధ్వజమెత్తారు. మంగళవారం నియోజక వర్గ కేంద్రంలో సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి నివాసంలో నియోజక వర్గ పరిధిలోని 54మంది లబ్ధిదారులకు రూ. 19లక్షల 18వేల విలువైన సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కడియం మాట్లాడుతూ విద్య, ఆరోగ్య రంగాల్లో అభివృద్ధిని సాధించడమే గాక, పేద వర్గాలకు అందుబాటులో ఉంచిందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సబ్బండ వర్గాలకు అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక రాష్ట్రప్రభుత్వమన్నారు. వెయ్యి గురుకుల పాఠశాలలు ఏర్పాటుచేసి, 6లక్షల మంది పేద వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా, వైద్య పరంగా రాష్ట్రంలోని 33జిల్లాలలో జిల్లాకో



మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసే యోచన గర్వకారణమన్నారు. కెసిఆర్ పైన విమర్శలు చేసే భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ పార్టీలు, తాము పాలిస్తున్న ప్రాంతాల్లో, తెలంగాణ మాదిరి ప్రజా సౌలభ్యపాలన, సంక్షేమ పథకాలు అందిస్తున్నారా..? లేదా..? ప్రశ్నించుకోని, అవన్నీ చేసిన తర్వాత తెలంగాణపై, తమ నాయకుడు కేసీఆర్ పై విమర్శలు చేస్తే, స్వీకరించి తగు చర్యలు చేపడతామని అన్నారు. తెలంగాణకు ఒక గిరిజన విశ్వవిద్యాలయం, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం స్టీల్ ప్లాంట్, కాళేశ్వరం వంటి ప్రాజెక్టులకు జాతీయ హెూదా కల్పించే ఎందుకు చేయడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతానికి శ్రీరామరక్ష అని వర్ణించారు. ప్రజలంతా కేసిఆర్ నాయకత్వాన్ని బలపరిచి, బీఆర్ఎస్ పార్టీని దేశ ప్రజలంతా ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జిల్లా నాయకులు బెల్దే వెంకన్న, సర్పంచుల ఫోరం అధ్యక్షులు సారంగపాణి మామిడాల లింగారెడ్డి రైతు సమన్వయ సమితి జిల్లా నాయకులు రాంబాబు, రాపోలు మధుసూదన్ రెడ్డి, సర్పంచులు కోతి రేణుకా రాములు, నాగరబోయిన మనెమ్మ, యాదగిరి, లోడేం రజిత, రవీందర్, రుప్లానాయక్, చంద్రయ్య, మల్లేశం, ఎంపిటిసి బూర్ల లతా శంకర్, వెంకటస్వామి, పురుమాని రజాక్ యాదవ్, నర్సింహులు, దేవేందర్, మాజీ జెడ్పీటీసీ రాజేష్ నాయక్, జనగాం యాదగిరి,పల్లె రవీందర్, చేరాలు, నీరటి ప్రభాకర్, చాడ రాజ్ కుమార్, కడియం యువసేన నాయకులు ఎల్కకంటి నాగరాజు, హఫీజ్, పొన్న రాజేష్, బూర్ల రాజు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

24 గంటల ఉచిత కరెంట్ రైతులకు ఇస్తున్న ఏకైక రాష్ట్రం

డోర్నకల్ నియోజకవర్గంలో రోడ్లకు 70 కోట్ల నిధులు మంజూరు - డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్

నవతెలంగాణ-నరసింహులపేట

భారతదేశంలో రైతులకు 24 గంటల ఉచిత కరెంటు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ధర్మకర్తల మండలి చైర్మన్‌గా ఎన్నికైన బొల్లం రమేష్‌కు, పాలకవర్గం సభ్యులు మండల కేంద్రానికి చెందిన తాడబోయిన వెంకన్న, పడమటి గూడెం గ్రామానికి చెందిన భూక్య వీరు నాయక్, వంతడపల గ్రామానికి చెందిన కొడుమూరు వెంకటేశ్వర్లు, జయపురం గ్రామానికి చెందిన మందుల హేమలత, రామన్నగూడెం గ్రామానికి చెందిన గంగాధరి రామ్మూర్తి, ప్రధాన అర్చకుడు నందనాచార్యులు, దాత మాడుగుల సోమయ్యలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన ఏర్పాటు



చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రాణానికి సైతం లెక్కచేయకుండా ప్రత్యేక రాష్ట్రం తెచ్చిన ఏకైక వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. విమర్శించే వారికి రెడ్యా నాయక్ చేసిన అభివృద్ధే సమాధానమని అన్నారు.రోడ్ల అభివృద్ధికి ఈమధ్య కాలంలో నియోజకవర్గంలో 70 కోట్ల నిధులను తీసుకువచ్చానని అన్నారు. ప్రపంచంలోనే 57 మహా నగరాలలో హరిత నగరాల్లో మన హైదరాబాద్‌కు అవార్డు రావడం ముఖ్యమంత్రి చేస్తున్న అభివృద్దే నిదర్శనమన్నారు. వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి గత ఏడాది కోటి రూపాయలు నిధులు తీసుకువచ్చానని దానిలో ఒకకాటేజీ, ప్రహరీ గోడ,ఐదు గదుల నిర్మాణం పూర్తి కావచ్చిందని తెలిపారు. కళ్యాణ మండపం చుట్టూ ఐదు లక్షల నిధులతో సిసి రోడ్డు కూడా వేశామని దఫదఫాలుగా దేవాలయ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ టేకుల సుశీల యాదగిరిరెడ్డి,వైస్ ఎంపీపీ జాటోత్ దేవేందర్, మండల రైతు కోఆర్డినేటర్ ఏళ్ల మధుసూదన్ రెడ్డి,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మైదం దేవేందర్,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మెరుగు శంకర్ గౌడ్, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కాలసాని దామోదర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొండబత్తిని జగదీశ్వర్, మాజీ మండల యూత్ అధ్యక్షుడు బండి రమేష్, ఉపసర్పంచ్ కర్ల నాగన్న,వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

హక్కు పత్రాలు ఇవ్వకుంటే అడ్డుకుంటాం

కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు గోగుల అశోక్



నవతెలంగాణ-నెల్లికుదురు

పోడు సాగు చేసుకున్న భూమి సాగుదారులకు ప్రతి ఒక్కరికి హక్కు పత్రాలు ఇవ్వాలని లేదంటే కెసిఆర్‌ను అడ్డుకుంటామని కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు గోగుల అశోక్ అన్నారు. మండల కేంద్రంలోని కార్యకర్తలతో కలిసి సమావేశాన్ని మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాద్ జిల్లాలో గిరిజనులు ఎక్కువగా ఉన్న జిల్లా అని గిరిజనులు మూడుసార్లు చేసుకున్న ప్రతి ఒక్కరికి హక్కు పత్రాలు ఇచ్చి గిరిజన బంధును ఒక పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని ఇక్కడి నుండి ప్రారంభించాలని, నిరుద్యోగ భృతిని కూడా ఇక్కడ ప్రకటించాలని, లేనియెడల ఈనెల 12వ తేదీన మహబూబాబాద్ జిల్లాకు వస్తున్న సీఎం కేసీఆర్ అడ్డుకుంటామని హెచ్చరించారు. ఇచ్చిన హామీలను తక్షణమే నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ బాలాజీ నాయక్, మంగీలాల్, శీను, గూగుల్ రాజు, భాస్కర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన 'నవతెలంగాణ' దినపత్రిక : మంత్రి దయాకర్ రావు

నవతెలంగాణ-పెద్దవంగర

నిత్యం ప్రజల పక్షాన ఉంటూ, కార్మిక, కర్షక, పేద విద్యార్థుల తరపున నిలబడే 'నవతెలంగాణ'కు పత్రికా రంగంలో ప్రత్యేక స్థానం ఉంటుందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిష్పక్షపాతంగా వార్తలు రాస్తూ ప్రజల పక్షాన నవతెలంగాణ నిలుస్తుందన్నారు. పత్రికలు ప్రజలకు అవసరమైన సమాచారానిస్తూ, వారి మన్ననలు పొందాలన్నారు.సమాజంలో నాల్గొవ ఎస్టేట్‌గా పిలు వబడే పత్రికలు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్‌కుమార్, శ్రీరాంసుధీర్, ఎంపీటీసీ ఏదునూరి శ్రీనివాస్, ముత్తినేని శ్రీనివాస్, బానోత్ వెంకన్న, పాలకుర్తి యాదగిరిరావు, బొమ్మరబోయిన రాజు, శ్రీరాంరాము, చెరుకుయాకయ్య జర్నలిస్టులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక



5

వరంగల్

హనుమకొండ

బుధవారం 11 జనవరి 2023



ఐనవోలుకు తీన్మార్ మల్లన్నకు ఆహ్వానం



నవతెలంగాణ-ఐనవోలు

శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం తీన్మార్ మల్లన్నను 7200 టీం ఐనవోలు మండల అధ్యక్షులు బరిగెల శివ ఆధ్వర్యంలో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షులు గొర్రె సందీప్,వర్ధన్నపేట అధ్యక్షులు ఆకుల మనోజ్, క్యూ న్యూస్ రిపోర్టర్ వేణు, నవీన్ నాయక్ పాల్గొన్నారు.

సబ్సిడీ బియ్యాన్ని కొనసాగించాలి : వీకేఎస్



నవతెలంగాణ-సుబేదారి

కేంద్ర ప్రభుత్వం కే జీ బియ్యాన్ని తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, సబ్సిడీ బియ్యాన్ని కొనసాగించాలని వ్యవసాయ కార్మిక సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి సారంపల్లి వాసుదేవ రెడ్డి,గుమ్మడి రాజుల రాములు కోరారు. మంగళవారం హనుమకొండ జిల్లాఅదనపు కలెక్టర్ జి.సంధ్యారాణికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తగ్గించిన బియ్యాన్ని యధావిధిగా అమలు చేయడంతో 95 లక్షల కుటుంబాలు ఆహార భద్రతపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకొనేలా రాష్ట్ర ప్రభుత్వం వత్తిడి తీసుకురావాలన్నారు.కే జీ సబ్సిడీ బియ్యాన్ని కొనసాగించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. పాతరేషన్ కార్డులతో తీసుకోవడానికి వీలు లేకుండా మీసేలో బ్లాక్ చేయడంతో లబ్దిదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.నిరంతరం కార్డులు పొందేలా ఎల్లప్పుడూ ఓపెన్ చేసి ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరాజుల లత, అంగడి రమాదేవి,మహమ్మద్ అలీఫా, పెరక శ్రీనివాస్,ఈసంపెల్లి స్వామి, అజిమా, మొగిలి, ధర్మారెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నిజాన్ని నిర్భయంగా రాస్తున్న 'నవతెలంగాణ'

మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి బివి రాహుల్



నవతెలంగాణ-కాశిబుగ్గ

నిజాన్ని నిర్భయంగా రాయడంలో నవ తెలంగాణ పత్రిక ముందు వరుసలో ఉంటుందని వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి బివి రాహుల్ అన్నారు. నవతెలంగాణ దినపత్రిక ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ - 2023 ను మంగళవారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ప్రధాన కార్యాలయంలో 14వ డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, మన అగ్రిటెక్ ఎండి పాషికంటి రమేష్ లతో కలిసి కార్యదర్శి బివి రాహుల్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల అభ్యున్నతకు నవతెలంగాణ నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య రథసారదులుగా పనిచేస్తున్న జర్నలిస్టులు నిస్వార్థంగా పనిచేయడం అభినందనీయ మన్నారు. పత్రికా ఆధ్వర్యంలో క్యాలెండర్ ముద్రించడం మంచి సంప్రదాయం అన్నారు. కార్యక్రమంలో గ్రేడ్ 2 కార్యదర్శి తోట చందర్‌రావు, వ్యవసాయ మార్కెట్ ఉద్యోగుల సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు జన్ను భాస్కర్, టిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ముడుసు నరసింహ, జిల్లా నాయకులు కేతిరి రాజశేఖర్, గంద్రతి భాస్కర్, కొత్తపల్లి యాదగిరి, ఎస్సార్ నగర్, ఎన్టీఆర్‌నగర్ శాఖ అధ్యక్షులు పసలాది మల్లయ్య, ఈర్ల రాజేందర్ నాయకులు కూరతోట సాంబయ్య, అంకేశ్వర సతీష్, చోటు, మార్కెట్ అధికారులు, ఉద్యోగులు, నవ తెలంగాణ విలేకరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును విజయవంతం చేయాలి



నవతెలంగాణ-పర్వతగిరి

ఈనెల 18 నుండి రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని మండలంలో పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని ఎంపీపీ లునావత్ కమల, జెడ్పీటీసీ బానోతు సింగులాల్ పిలుపునిచ్చారు.మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మంగళవారం కంటి వెలుగు కార్యక్రమం పై మండల వైద్యాధికారి డా.ఉదయ్ రాజ్ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులకు,ఆయా గ్రామాల సర్పంచ్‌లకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ లూనావత్ కమల, జెడ్పిటిసి సింగిలాల్ లు హాజరై మాట్లాడారు.కంటి వెలుగు కార్యక్రమానికి వచ్చే వైద్యులు,అధికారులకు,సిబ్బందికి,రోగులకు అన్నిరకాల మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీ కోఆప్టెడ్ సభ్యులు మహ్మద్ సర్వర్, వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, పర్వతగిరి సొసైటీ చైర్మన్ మనోజ్ కుమార్, సర్పంచ్ చింతపట్ల మాలతి, ఎంపీడీఓ చక్రాల సంతోష్‌కుమార్, మండల నోడల్ అధికారి లింగారెడ్డి, ఎంపిఓ పాక శ్రీనివాస్,హెచ్ఈఓ మూసామహమ్మద్, సర్పంచ్‌లు,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-వరంగల్

ఈనెల 13,14 తేదీల్లో రంగారెడ్డి జిల్లా మన్నెగూడ సార్థకన్వెన్షన్ సెంటర్లో జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర మహా సభలను ఉపాధ్యాయులు ,విద్యాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బద్దం వెంకట రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఎంఆర్ సి వరంగల్లో మహాసభల గోడ పత్రికలను ఎంఈఓ విజయ్‌కుమార్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కేరళ ప్రభుత్వ విప్, మాజీ ఆరోగ్య శాఖ మంత్రి కేకే శైలజ టీచర్ హాజరవుతున్నారని, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ చుక్కారామయ్య ఎమ్మెల్సీ అలుగుబెల్లినర్సిరెడ్డి, హాజరుకానున్నారన్నారు. ఈ మహాసభల గొడపత్రికల ఆవిష్కరణలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి సుజన్, ప్రసాదరావు, పి.కుమారస్వామి, సమ్మక్క, మండల బాధ్యులు కే రమేష్, డాక్టర్ వేణుమాధవ్, వి.నరసింహారావు, బి.మహేష్, ఎండి.అంజాద్ అలీ, రామరాజు, బి.శ్రీనివాస్, పూర్ణిమ, మహమూద్, పాల్గొన్నారు.

బోనాల పండుగ ఉత్సవంలో ఎమ్మెల్యే అరూరి



నవతెలంగాణ-ఐనవోలు

మండలం కొండపర్తి గ్రామంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ కంఠమహేశ్వర స్వామి సురమాంబదేవి కళ్యాణ మహోత్సవం, రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల పండుగను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వర్ధన్నపేట శాసన సభ్యులు ఆరూరి రమేష్ మొక్కుల అనంతరం మేరుగు రవీందర్ కుటుంబానికి మంజూరైన రూ.60వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును బాధితుని ఇంటికి వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మార్నేని మధుమతి,వైస్ ఎంపీపీ తంపుల మోహన్, దర్గా సొసైటీ చైర్మన్ ఊకంటి వనంరెడ్డి,వైస్ చైర్మన్ మాదాసు బాబు,దేవస్థానం మాజీ చైర్మన్ మునిగాల సమ్మయ్య, సర్పంచ్ రాజమణి బెన్సన్,ఉపసర్పంచ్ సంపత్ రావు,ఆత్మ డైరెక్టర్ కట్కూరి రాజు,సొసైటీ డైరెక్టర్లు భూపాల్ రెడ్డి,సుల్తాన వెంకన్న,గ్రామ పార్టీ అధ్యక్షులు పిట్టల సుధీర్,గౌడ సంఘ అధ్యక్షులు మినుముల వెంకన్న,గౌడ సంఘ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరిస్తాం : దాస్యం



నవతెలంగాణ-హనుమకొండ

పెన్షనర్లకు అండగా ఉంటామని వారి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ దాస్యం భాస్కర్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం హన్మకొండ,వరంగల్ జిల్లా శాఖల ఆధ్వర్యంలో మంగళవారం పెన్షనర్స్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ, పెన్షనర్స్ డే మరియు సీనియర్ పెన్షనర్లకు సన్మాన కార్యక్రమం ఇ.నరసింహ రెడ్డి గారి అధ్యక్షతన హన్మకొండ కాకాజి కాలనీలోని యస్‌యస్‌వి ఫంక్షన్ హాల్‌లో ఘనంగాజరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హన్మకొండ శాసన సభ్యులు ,ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడారు పెన్షనర్లకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతానని "తెలిపారు. పెన్షనర్ల కుటుంబంలో ఒక సభ్యునిగా వుంటానని, వారి భవనం కు సంబంధించిన సహకారం అందజేస్తానని అన్నారు. సంఘానికి రూ.51వేలు విరాళంగా ప్రకటించి తమ ఉదారతను చాటుకొన్నారు.

ఈ సమావేశంలో పెన్షనర్స్ జెఏసి చైర్మన్ కె.లక్ష్మయ్య, రాష్ట్ర శంఘ అధ్యక్ష, కార్యదర్శులు ఏ.రాజేంద్ర బాబు, ఎంవి నర్సింగరావు, అఖిలభారత పెన్షనర్స్ ఫెడరేషన్ సెక్రటరీ జనరల్ సుధాకర్ ,అసోసియేట్ అధ్యక్షులు జీ.వీరాస్వామి, ఉపాధ్యక్షులు దేశ్ పాండే, వి.రామమనోహర్, టి.పురుషోత్తం, ఆర్థిక కార్యదర్శి బి.నర్సయ్య గారలు సందేశాలు ఇచ్చారు.హన్మకొండ ట్రెజరీ డిప్యూటీ డైరెక్టర్ గుజ్జు రాజు, ట్రెజరీ ఏటిఓలు శ్రీనివాస్ రెడ్డి, అన్వర్ హుస్సేన్, వరంగల్ అధ్యక్షులు కర్రు సుధీర్ బాబు, హన్మకొండ అధ్యక్షులు ఖాజా మొయినుద్దీన్, హన్మకొండ అసోసియేట్ అధ్యక్షులు సమ్మా రెడ్డి,సింగరెడ్డి,సుకుమార్ రెడ్డి,ప్రమోద్ రెడ్డి,శ్యం సుందర్ రెడ్డి, దేవేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే బీఆర్ఎస్ లక్ష్యం : ఎమ్మెల్యే చల్లా

రూ.1కోటి నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని సర్వాపూర్, నర్సక్కపల్లి, ధర్మారం, నడికూడ గ్రామాలలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారె డ్డి పర్యటించారు. పర్యటనలో భాగంగా ఆయా గ్రామాల్లో రూ.80 లక్షలతో ఒక్కో జీపీకి రూ.20 లక్షలు నూతన గ్రామ పంచాయతీ భవనాలకు, నడికూడలో రూ.20 లక్షలతో మహిళా భవనానికి, సర్వాపూర్‌లో రూ.5లక్షలతో సిమెంటురోడ్డు నిర్మాణ పనులకు, భవన నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివద్దే బిఆర్ఎస్ లక్ష్యమని అన్నారు. సీఎం కేసీఆర్ గ్రామాలు ఆర్థికంగానే అబివృద్ధి చెందాలనే ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. పంచాయతీ భవనాలతో పాటు సిసి రోడ్లను పనులకు శంకస్థాపన చేశారు. భవన నిర్మాణ పనుల స్థలాలను పరిశీలించి, సంబంధిత అధికారులకు పలుసూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మచ్చా అనసూయ రవీందర్, జడ్పిటిసి కోడపాక సుమలత కరుణాకర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, సర్పంచులు తిప్పర్తి సాంబశివరెడ్డి, ఊర రవీందర్రావు, భోగి శ్రీలత రవీందర్, గోల్కొండ ఉమా సదానందం, జిల్లా రైతుబంధు కో-ఆర్డినేటర్ బిక్షపతి, పిఎసిఎస్ చైర్మన్ లింగమూర్తి, ఎంపీటీసీలు మేకల సతీష్, బుర్ర దీప దేవేందర్, అప్పంచేరాలు, మండల ముఖ్య నాయకులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

సీఐటీయూ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయండి

సీఐటీయూజిల్లా కార్యదర్శి రాగుల రమేష్



నవతెలంగాణ-హసన్‌పర్తి

జనవరి 18 నుండి 22 వరకు బెంగుళూరు నగరంలో జరిగే సీఐటీయూ అఖిలభారత మహాసభలను విజయవంతం చేయాలని సీఐటీ యూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ పిలుపునిచ్చా రు. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తి కార్పో ్ంషన్ కార్యాలయం ఆవరణలో సెంటర్ ఫర్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ 17వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం సీఐటీయూ జెండాను ఆయన ఆవిష్కరించారు. సీఐ టీయూ జిందాబాద్. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి. అఖిల భారత మహాసభలను జ యప్రదం చేయాలని నినాదాలు చేశారు. సీఐటీయూ జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మం డల కన్వీనర్ పుల్లా అశోక్ అధ్యక్షతన జరిగిన సమా వేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సీఐటీయూ ఉద్యోగ, కార్మికుల హక్కులకోసం నిరంతరం ఉద్యమాలు చేస్తుందన్నారు. దోపిడి సమాజం మార్పు కోసం ప్రజలను, కార్మికుల్ని చైతన్యవంతులను చేస్తూ పోరాటాలు నిర్వహిస్తుందన్నారు.

1970లో ఏర్పడిన సీఐటీయూ 50 సంవత్సరా లు పూర్తి చేసుకుని 17వ మహాసభలు జరుపుకుం టుందన్నారు. మహాసభల్లో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఉద్యోగ కార్మిక వ్యతిరేక విధానాలపై చర్చ జరుగుతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలని బీజేపీ ప్రభుత్వం కారు చౌకగా అమ్ముతూ ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యంచేస్తూ బడా పెట్టుబడిదారులకు కట్టబెడుతు న్నారని విమర్శించారు. ప్రభుత్వరంగ సంస్థల, ఆస్తుల పరిరక్షణ కోసం ఈ మహాసభల్లో కార్యచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న ప్రధానమంత్రి 8 సంవత్స రాల కాలంలో ఇచ్చిన ఉద్యోగాలు ఎన్ని అని ఆయన ప్రశ్నించారు.

కార్మిక చట్టాలను మార్చి యాజమాన్యా లకు బడాకార్పొరేట్ శక్తులకుఅనుకూలంగా నాలుగు కార్మిక కోడ్‌లను తీసుకొచ్చారని తక్షణమే వాటిని వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కనీస వేతనాలు లేక కార్మికచట్టాలు అమలు కాక కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వీటి పరిష్కారం కోసం అఖిలభారత మహాసభల్లో చర్చించనున్నామ న్నారు. ఈ మహాసభలను జయప్రదం చేసేందుకు హన్మకొండ జిల్లా ప్రజలు, కార్మికులు, ఉద్యోగులు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, వనజ, శ్రీవాణి, మౌనిక, సమ్మయ్య, కిరణ్, కార్మికులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు' అందరికి సేవ చేసే మహత్తర కార్యక్రమం

నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



నవతెలంగాణ-నర్సంపేట

సీఎం కేసీఆర్ ఆలోచనల నుంచి వెలుబడిన కంటి వెలుగు అందరికి సేవ చేసే మహత్తరమైనదని కార్యక్రమని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ కంటి వెలుగు ప్రొగ్రామ్ అధికారి డాక్టర్ గోపాల్‌రావు అధ్యక్షతన నిర్వహించిన కంటి వెలుగు సన్నాహక సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఆర్థిక పరిస్థితులు సహకరించక, అవగాహన లేకపోవడం వల్ల అనేక మంది జబ్బుల బారిన పడి కంటి చూపు కుదూరం అవుతున్నారన్నారు. ఇలాంటి తరణంలో సీఎం కేసీఆర్ గొప్ప మనస్సుతో కంటి వెలుగు వైద్య శిబిరాలను నిర్వహించి తగు చికిత్సను అందించాలని సంకల్పించారన్నారు.వైద్య ఆరోగ్య శాఖ అధికార యంత్రాంగాన్ని సమయత్తం చేయడానికి ఇప్పటికే కంటి వెలుగు శిబిరాలను నిర్వహించడానికి సూక్ష్మ ప్రణాళిలను రూపొందించారని తెలిపారు.నియోజకవర్గంలో 2.30లక్షల మంది 18 యేండ్ల పైబడి వయస్సు ఉన్న వారికి కంటి పరీక్షలు నిర్వహించాలనే లక్ష్యంగా కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు.ఇందుకోసం ప్రతి ఇంటా సమాచారం చేరువేయాలన్నారు. 179 గ్రామ పంచాయతీల వద్ద కంటి వెలుగు వైద్య శిబిరాలు నిర్వహిస్తారని రోజుకు 300ల మంది నుంచి 400 వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కంటి చూపుకు లోనైన వారికి తగు పరీక్షలు చేసిన తదుపరి మందులు, కంటి అద్దాలు అందజేయబడుతాయన్నారు.వివిధ రకాల జబ్బుల బారిన వారికి పరీక్షలు చేసిన తర్వాత శస్త్ర చికిత్స చేయబడుతుందని ప్రభుత్వ ఆసుపత్రిలో లేదా ఆరోగ్యశ్రీ, సీఎంరిలీఫ్‌ఫండ్ ఎల్‌వోసీద్వారా చికిత్సను అందజేస్తామన్నారు. ప్రత్యేకంగా నర్సంపేటలోనే కంటి శస్త్ర చికిత్స చేయడానికి వైద్యులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. షెడ్యూల్ ప్రకారం గ్రామంలో నిర్వహించనున్న శిబిరాలకు అక్కడి ప్రజాప్రతినిధులు ప్రత్యేకంగా శ్రద్ధచూపి ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. అందరు భాగస్వామ్యులైతే కంటి వెలుగు గిన్నీస్ బుక్ రికార్డులోకి ఎక్కే అవకాశం లేకపోలేదన్నారు. ఇట్టి శిబిరాలను తాను ఒక్క రోజు పల్లె నిద్ర చేసైనా పర్యవేక్షిస్తానని చెప్పారు.

వరంగల్ జిల్లా కలెక్టర్ బి.గోపి మాట్లాడుతూ జిల్లాలో 44 బృందాలను ఏర్పాటు చేశామని ఇప్పటికే తగుశిక్షణ కూడ ఇచ్చామన్నారు. గ్రామపంచా యతీలు, మున్సిపల్ పాలకర్గాలు శిబిరాలకు ప్రత్యేక ఏర్పాటు చేయాలన్నారు. వంద రోజులు దాదాపు ఐదు నెలలు ఈ శిబిరాలను నిర్వహిస్తామన్నారు. పంచాయతీ కార్యాలయాలు లేదా పాఠశాలల్లో అన్ని రకాల కనీస వసతులున్న ప్రాంతాలలో శిబిరాలను నిర్వహించాలన్నారు. శిబిరాలకు రోజుకు రూ.1000లు వైద్యారోగ్య శాఖ ఖర్చు కేటాస్తుందని తెలిపారు. వైద్య బృందాలకు ప్రజాప్రతినిధులు సహకారం అందించి విజయవంతం చేయాలని కోరారు.

ఈ సమావేశంలో డీఎంఅండ్‌హెచ్‌వో వెంకటరమణ, డీఆర్‌డీవో ఇన్‌చార్జి డీపీవో సంపత్‌రావు, జెడ్పీ వైఎస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, ఎంపీపీ, జెడ్పీటీసీలు, డిప్యూటి డీఎంఅండహెచ్‌వో పీ.ప్రకాష్, మధుసుధన్ తదితర సర్పంచ్, ఎంపీటీసీ, పీఏసీఎస్ చైర్మన్‌లు, పంచాయతీ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తు ఓరుగల్లుదే : కుడా చైర్మన్



నవతెలంగాణ-హన్మకొండ

వరంగల్ నగరం నివాసయోగ్యమైన ప్రదేశమని, భవిష్యత్తులో అన్నిరంగాల్లో ఓరుగల్లు అభివద్ధి చెందనుందని కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్‌యాదవ్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ -హైదరాబాద్ విద్యార్థులతో ఆయన సీపీఓ అజిత్ రెడ్డితో కలిసి మంగళవారం రోజు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ నాలుగో సంవత్సరం విద్యార్థులు 40మంది రీడిస్కవర్ వరంగల్-త్రూ ఏటూరిజం లెన్స్ అనే కార్యక్రమంలో భాగంగా ఐదు రోజులపాటు వరంగల్ లో పర్యటించారు. ఈ స్టడీ టూర్‌లో భాగంగా చివరి రోజున కుడా చైర్మన్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆర్కిటెక్ట్, టూరిజం విద్యార్థులు ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధిలో భాగం కావాలని, చారిత్రాత్మక ప్రాంతాలు జిల్లాలో అనేకం ఉన్నాయని, వరంగల్, హనుమకొండ, కాజీపేట పట్టణాలను వేగంగా అభివద్ధి చెందుతూ ఉన్నాయని తెలిపారు. అలాగే ఉమ్మడి వరంగల్ జిల్లా అభివద్ధిని ప్రపంచానికి పరిచయం చేయాలని కోరారు. కాకతీయ పట్టణ అభివద్ధి సంస్థలో అమలు చేస్తున్న ప్రణాళికలను విద్యార్థులకు సీపిఓ అజిత్ రెడ్డి వివరించారు.

ఈ సందర్భంగా స్టడీటూర్‌లో భాగంగా విద్యార్థులు వారి పరిశోధనలను, పరిశీలను ప్రాజెక్టు రిపోర్ట్ రూపంలో అందజేస్తామని తెలిపారు. కార్యక్ర మంలో ఎం.శ్రీనివాసరావు ఆర్కిటెక్ట్, గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ కళాశాల ప్రొఫెసర్ స్రవంతి, అసిస్టెంట్ ప్రొఫెసర్ సంకీర్తన, విద్యార్థులు పాల్గొన్నారు.

విశారదన్ మహారాజ్ పాదయాత్రకు సంఘీభావంగా సంతకాల సేకరణ

నవతెలంగాణ-నర్సంపేట

దళిత శక్తి ప్రొగ్రామ్ అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ చేపడుతున్న 10వేల కిలోమీటర్‌ల పాదయాత్రకు సంఘీభావంగా సంతకాల సేకరణ చేపట్టారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో డీఎస్‌పీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాదయాత్రకు సంఘీభావం తెలుపుతూ సంతకాలను చేపట్టారు. ఈ సందర్భంగా డీఎస్‌పీ మండలాధ్యక్షులు సంగాల శివకృష్ణ, మాదాసి శ్రీనివాస్, బోడ మొగిళి, మాదాసి కొమురయ్య అలువాల శ్రీనివాస్, బోడ ప్రవీణ్ బరిగెల మోహన్, గణిపాక బాబు, పుట్ట కన్ని తదితరులు పాల్గొన్నారు.

13న ముగ్గుల పోటీలు

శాయంపేట : సంక్రాంతి సంబరాల్లో భాగంగా జిఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 13న భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో నియోజకవర్గస్థాయి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి మంగళవారం తెలిపారు. పోటీల్లో ఐదు రకాల ముగ్గులు వేయవచ్చని అన్నారు. ప్రతి విభాగంలో ప్రథమ బహుమతి రూ.5 వేలు, ద్వితీయ బహుమతి రూ.3వేలు, తృతీయ బహుమతి రూ.2వేలు అందజేస్తామని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి : సీపీఎం



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు ప్రభుత్వ భూమిలో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కన్వీనర్ బోట్ల చక్రపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని పెద్దకోడెపాక రెవెన్యూ శివారు పరిధిలోని మందారిపేట గ్రామ శివారులోని ప్రభుత్వ భూములను మంగళవారం సిపిఎం నాయకులు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే నెంబరు 632/1లో 49 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, కొంతమంది భూ అక్రమదారులు ఆక్రమించుకోవాలని చూస్తున్నారని, ప్రభుత్వం దాన్ని గుర్తించి భూమికి హద్దులను ఏర్పాటు చేయాలని కోరారు. నిరుపేదలకు ఇంటి స్థలాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇల్లు లేని పేదలకు ప్రభుత్వం ఇస్తామన్నా డబుల్ బెడ్ రూమ్ హామీ కలగానే మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని చెప్పిన సీఎం కేసీఆర్ మాటలు నీటి మూటలు అయ్యాయని, ఇంటి స్థలం ఉన్నవారికి డబల్ బెడ్ రూమ్ నిర్మాణం కోసం మూడు లక్షలు ఇస్తామని చెప్పిన మాటను నెరవేర్చలేక పోయిందని అన్నారు. ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలని, మండలంలోని ఇంటి స్థలం లేని నిరుపేదలకు ప్రభుత్వ భూమిలో ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో పేదలను సమీకరించి గుడిసెలు వేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొగ్గెల తిరుపతి, మంద సురేష్, ప్రజాసంఘాల నాయకులు మాదాసు తిరుపతి, సిహెచ్ శ్రీనివాస్, కళ్యాణ్, ప్రశాంత్ లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట మండలం మడికొండ గ్రామ బీసీసెల్ ఉపాధ్యక్షుడు గుజ్జుల తరుణ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిగ బాధిత కుటుంబ సభ్యులకు మడికొండ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మంగళ వారం రూ.25వేలు ఆర్థిక సహాయం, 50 కేజీల బియ్యాన్ని స్థానిక నాయకులు అందించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్ మాట్లాడుతూ గుజ్జుల తరుణ్ కుటుంబానికి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ తోడుగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో 62 వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, మెట్టుగుట్ట మాజీ చైర్మన్ కుర్ల మోహన్, కాంటెస్ట్ కార్పొరేటర్ బైరి లింగమూర్తి, వస్కుల శంకర్, కాజీపేట మండల మహిళ అధ్యక్షులు నీలం రజినివేణుయాదవ్, నాయకులు బిల్ల రవి, దువ్వ విజయ్, కృష్ణమూర్తి , వస్కుల నాగరాజు, శివ నాగరాజు, శీను, కొప్పుల నవీన్ యాదవ్, దండిగం రాజుయాదవ్, ఆరే రమేష్, పల్లె భాస్కర్ రెడ్డి, రాజు యాదవ్, సంపత్ రెడ్డి, పల్లపు అర్జున్, వేల్పులబిక్షపతి, తొట్టె గణేష్, తొట్టె నరేందర్, ఇల్లందుల సంతోష్, చంటి, నాగరాజు, వినయ్, అజ్జు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగుకు అందరు సహకరించాలి

జెడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్



నవతెలంగాణ-భీమదేవరపల్లి

కంటి వెలుగు ప్రోగ్రాంకు అందరి సహకారం అవసరమని హనుమకొండ జిల్లా పరిషత్ అధ్యక్షులు డాక్టర్ సుధీర్ కుమార్ అన్నారు. మండల కేంద్రం భీమదే వర పల్లి మండల పరిషత్ కార్యాలయంలో కంటి వెలుగుపై అవగాహన సమావేశం మంగళవారం జరిగింది గ్రామస్థాయిలో వార్డు సభ్యుల తో సహా అన్ని శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు సమిష్టిగా సహకారం అందించాలన్నారు వంగర ముల్కనూర్ వైద్య సిబ్బంది ఇచ్చిన ప్రణాళిక ప్రకారం విజయవంతం చేయవలసిన బాధ్యత ఆయా గ్రామాల పై ఉందన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత రమేష్ జడ్పిటిసి వంగ రవి మండల పరిషత్ ఉపాధ్యక్షులు మాడుగుల ఎర్రా సర్పంచుల ఫోరం అధ్యక్షులు గూడెల్లి రాజిరెడ్డి ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మండల సురేందర్ ఎంపీడీవో భాస్కర్ అన్ని గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు.

రచనలకు అంతం ఉండదు : కేయూ వీసీ



నవతెలంగాణ-హసన్‌పర్తి

కవికి విరమణ, ర చనలకు అంతం ఉండదనికేయూ వైస్ చాన్స్లర్ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. యూ నివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాల తెలుగు విభాగ విశ్రాంత ఒప్పంద అధ్యాపకులు డాక్టర్ పెద్ది వెంకటయ్యచే రచింపబడిన మూడు పుస్తకాలను "విశ్వ వీణ" కవితా సంపుటి, చైతన్య రథం", అంబేద్కర్ మళ్ళీ పుట్టాడు" నాటికల గ్రంధాలను యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న అయిలయ్య అధ్యక్షతన వైస్ ఛాన్సలర్ లాడ్జ్‌లో నిర్వహించినసభలో ఆవిష్కరించారు. కవి యొక్క సజనాత్మకత, బలమైన గొంతుక రచనల్లో కనపడుతుందని రచనల్లో తాత్వికత, మానవీయ స్పర్శ, విశ్వజనియత ఉండాలన్నారు. తద్వారా విశాలత, జీవితం పట్ల గౌరవం, మనిషి పట్ల వాత్సల్యం పెరుగుతుందన్నారు. కోవిడ్ సమయం లో వివిధ సమస్యలు, అంశాలపై తన గళం, రచనను ఇప్పారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా కవి డాక్టర్ వల్లంపట్ల నాగేశ్వర్‌రావుకి చైతన్య రథం నాటిక పుస్తకాన్ని అంకితం చేసారు. అదే విధంగా అంబేద్కర్ మళ్ళీ పుట్టాడు.. నాటిక పుస్తకాన్ని డాక్టర్ చిర్ర రాజుకు అంకితం చేసాడు. విశ్వ వీణా కవిత సంపుటిని పెద్ది స్వరూపకు అంకితం చేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి.రాజశేఖర్, డాక్టర్ కరుణాకర్, డాక్టర్ రాజ్‌కుమార్, డాక్టర్ టీ.ఆశీర్వాదం, డాక్టర్ శ్రీధర్‌లోడ్, డాక్టర్ శేషు, డాక్టర్ ఆదిరెడ్డి, డాక్టర్ రణధీర్ రెడ్డి, హరి, శ్రీలతా, బిక్షపతి, జ్యోత్స్న, జి.కష్టయ్య, భాస్కర్, ఏం.లింగయ్య, సదాశివ, శంకర్, నాగయ్య, రమేష్, సత్యం, కనకయ్య, నిరంజన్, సునీత తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి అవార్డు సాధించిన విద్యార్థులకు సన్మానం

నవతెలంగాణ-కాజీపేట

శాస్త్రీయ నిత్య ప్రదర్శనలో జాతీయస్థాయిలో అవార్డు సాధించిన కాజీపేట ఫాతిమానగర్‌నందు గల సెయింట్ గాబ్రియల్ పాఠశాల విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు బ్రదర్ అరుణ్ ప్రకాష్ మంగళవారం అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండ జిల్లా చిలకలూరిపేటలో కళనిలయం 38 అవార్డు ఉత్సవాలను సరిత శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించగా, శ్రీనిధి కళాక్షేత్రంలో నత్య అభ్యాసం చేస్తున్న సెయింట్ గాబ్రియల్ 9వ తరగతి విద్యార్థి సహస్ర, ఏడవ తరగతి విద్యార్థి నవ్యశ్రీ లు జాతీయస్థాయిలో ప్రథమంగా నిలిచి నవరస నాట్య మయూరి అవార్డు సాధించారు. తమ పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయిలో అవార్డులు సాధించడం పాఠశాల గర్వకారణం అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి ఉన్నత స్థాయికి ఎదగాలని, పాఠశాల పక్షాన విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందించడం జరుగుతుందన్నా రు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బందం పాల్గొన్నారు.



కంటి వెలుగును విజయవంతం చేయాలి : డైరెక్టర్ పుష్ప





నవతెలంగాణ-మట్టెవాడ

కంటి వెలుగు కార్యక్రమం విజయ వంతం చేయడానికి ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కంటి వెలుగు ప్రోగ్రాం అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ పుష్ప అన్నారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వరంగల్ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం డాక్టర్ కే వెంకటరమణ ఆధ్వర్యంలో కంటివెలుగు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె కంటి వెలుగు ప్రోగ్రామ్యాన్ పవర్, ఐఇసి మెటీరియల్ పైన వివరాల తో పాటు జిల్లాలో రావలసిన కంటి వెలుగుకు సంబంధించిన ఐఇసి మెటీరియల్ గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి వెలుగు ప్రోగ్రాం ఈనెల 18 నుంచి ప్రారంభం ప్రారంభంకానున్న సందర్భంగా ప్రజలలో అవగాహన కల్పించి విజయవంతం చేయాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెఓ డాక్టర్ గోపాలరావు, జిల్లాకంటి వెలుగు ప్రోగ్రాం అధికారి, డాక్టర్ చెల్లా మధుసూదన్ ప్రోగ్రాం అధికారి, డాక్టర్ ప్రకా ష్ , డిప్యూటీ డెమో అనిల్ కుమార్, డిపిఓ అర్చన, డిడిఎం నితిన్ రెడ్డి, ఆప్తాలమిక్ ఆఫీసర్ ప్రసాద్, సి సి రామలింగయ్య సిబ్బంది పాల్గొన్నారు.

రాయపర్తి : సర్వేంద్రియానం నయనం ప్రదానం అని పెద్దలు చెప్పినట్లుగా మనిషికి ఉన్న అవయవాలు అత్యంత సున్నితమైనది, ప్రధానమైనది నేత్రాలే కనుక రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి మెరుగైన కంటి చూపును అందించడానికి కంటి వెలుగు పథకాన్ని పునఃప్రారంభిస్తున్నట్లు దాంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని మండల ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి అభివర్ణించారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి కంటి వెలుగు పథకంపై సన్నాహక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఖర్చుతో ఉచితంగా ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి, కళ్లద్దాలు, అవసరమైన వారికి శస్త్రచికిత్సలు, మందులను అందచేయడం జరుగుతుందన్నారు. కంటి వెలుగు కేంద్రాలు ఈ నెల 18 నుంచి ఏర్పాటు చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ రంగు కుమార్, మండల స్పెషల్ ఆఫీసర్ నరేష్ కుమార్ నాయుడు, తహశీల్దార్ కుసుమ సత్యనారాయణ, ఎంపీడీఓ కిషన్, మండల వైద్యాధికారి వెంకటేష్, ఏపీఎం అశోక్, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం హామీని అమలు చేయండి



నవతెలంగాణ-హనుమకొండ

అసెంబ్లీ సాక్షిగా గంగపుత్రులకు ఇచ్చిన హామీని కెసిఆర్ నిలబెట్టుకోవాలని గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరె క్టర్ రాజేష్ కన్నా డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా మత్స్య శాఖ కార్యాలయంలో జిల్లా మత్స్య అధికారి విజయభారతిని వరంగల్ జిల్లా గంగపుత్ర నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి, వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర ఫిషరీస్ ఆఫీసర్ కు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తరపున మత్స్యకార సంక్షేమ పథకాల్లో భాగంగా కొత్తగా ఏర్పాటు చేస్తున్న మత్స్య సహకార సంఘాలు, మహిళా మత్స్య సంఘాలు, మార్కెటింగ్ సొసైటీలు, ఇతర సభ్యత నమోదు కార్యక్రమాల్లో తొలుత గంగపుత్రలకే ప్రాధాన్యత కల్పించాలని హనుమకొండ జిల్లా మత్స్యశాఖ అధికారిని ఖన్నా కోరారు. ఈ మేరకు హన్మకొండ జిల్లా మత్స్య శాఖ, సహకార శాఖ అధికారులకు ఖన్నా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధ్యక్షులు బయ్య మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ మహాసభలు విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మట్టెవాడ



ఈనెల 17న బెంగళూరులో జరిగే సిఐటియు మహాసభలను విజయవంతం చేయాలని సిఐటియు వరంగల్ జిల్లా అధ్యక్షులు మాలోతు సాగర్ కార్మిక రంగానికి పిలుపునిచ్చారు. సిఐటియు రంగశాయిపేట ఏరియా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన ఆర్టీవో కూడలిలో సిఐటియు జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి కార్మికుల పట్ల అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలను ఎండగట్టే విధంగా సిఐట ియు పోరాడుతుందని కార్మికుల పక్షాన నిలబడి పోరాడేందుకు రంగం సిద్ధం చేసుకుందని అన్నారు. కార్మికుల పని దినాలు, సమాన పనికి సమాన వేతనం, సంక్షేమ పథకాలు, ప్రతి కార్మిక సోదరునికి తక్కేవరకు నిర్విరామంగా పోరాటాలు చేస్తుందని అందుకు కార్మికులు ఐక్యంగా ఉంటూ సిఐటియు పక్షాన నిలబడి పోరాడేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా ఈనెల 17వ తేదీన జరిగే సిఐటియు బహిరంగ సభను విజయవంత చేసి పాలకుల కళ్ళు తెరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంగసాయిపేట ఏరియా కమిటీ కన్వీనర్ గానేపాక ఓదేలు గజ్జచందు భవన నిర్మాణ కార్మికులు పెద్దరాజు, ప్రకాష్, రఘుపతి, గొల్లెన సంపత్, బొంత సంపత్, గుర్రం వెంకటేష్, రాధిక, స్వరూప, సుకన్య, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే నన్నపనేని

నవతెలంగాణ-మట్టెవాడ

27వ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు పోలే పాక యాకుబ్ రమేష్ ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ జారితి రమేష్ జన్మదిన ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ కేకు కట్ చేసి జారితి రమేష్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సింగిరెడ్డి సుందర రాజు యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టి రమేష్ బాబు, రైల్వే బోర్డు మెంబర్ చింతాకుల సునీల్, బొమ్మ కంటి శీను, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్సీలో ఛాయిస్ ప్రశ్నలను పెంచాలి

నవతెలంగాణ-నర్సంపేట

10వ తరగతి పరీక్షల్లో ఛాయిస్ ప్రశ్నలను పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఎంఈవో కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాయనున్న విద్యార్థులను మానసిక ఒత్తిడికి దూరం చేయడానికి పరీక్షల ప్రశ్న పత్రాలను 30 శాతం చాయిస్ ప్రశ్నలు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. విద్యా శాఖ రానున్న పదవ తరగతి పరీక్షల పేపర్లను 6కు కుదించడం ఆహ్వానిస్తున్నామన్నారు.

మైనింగ్ మాఫియాపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

అక్రమాలను నిలదీస్తే దాడులకు పాల్పడుతున్న మైనింగ్ మాఫియాపై చర్యలు తీసుకోవాలని బాధితుడు బిల్ల రవీందర్‌రెడ్డి ప్రభుత్వ ఉన్నతాధికారులను కోరారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని మునిపల్లిలో మోరం క్వారీ సర్వే నెం.157, 158 లో అక్రమంగా, ప్రభుత్వ అనుమతికి విరుద్ధంగా క్వారీని నడుపుతున్న బిల్ల ఉదయ్‌రెడ్డి పర్మిషన్‌ను రద్దు చేయాలని మైనింగ్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ భూమిలో అనుమతి తీసుకొని పక్క సర్వే నెం. 123, 124లో పట్టాభూమిలో అక్రమంగా ప్రవేశించి అక్రమమొరందందాకు పాల్పడుతున్నట్లు మైనింగ్ అధికారులకు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ అనుమతి తీసుకున్న క్వారీనుంచి మొరం తరలించి లక్షలాది రూపాయల వ్యాపారం నిర్వహిస్తూ ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీనీ ఏగవేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి సొమ్ము చేసుకుంటున్నారని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

30న మత్స్యకారుల జిల్లా సదస్సు

నవతెలంగాణ-హసన్‌పర్తి

చెరువులు, కుంటలను శాటిలైట్ ద్వారా ప్రభుత్వం సర్వే చేయించి హద్దురాళ్లు ఏర్పాటు చేసి భూకబ్జాదారుల నుంచి రక్షించాలని తెలంగాణ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్ అన్నారు. మండలంలోని వంగపహాడ్‌లో తెలంగాణ మత్స్య కారులు, మత్స్య కార్మిక సంఘం మండల విస్తత సమావేశం మండల కన్వీనర్ తెట్టె రవి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై జిల్లా సదస్సు కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. మత్స్యకారుల సంక్షేమం-అభివద్ధికై 2023 సంవత్సరం బడ్జెట్లో రూ.5వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలన్నారు. ఈ కరపత్రాల ఆవిష్కరణలో నాయకులు వంగపహాడ్ మత్స్య సొసైటీ అధ్యక్షులు ముల్కపల్లి సదానందం, పిట్టల జయరాజ్ సొసైటీ డైరెక్టర్, తొట్టె బాబు, సొసైటీడైరెక్టర్, ముల్కపల్లి సమ్మయ్య, తెట్టె పైడి, గోరె చేరాలు, ముల్కపల్లి రాజు, రమేష్, బొల్లెబోయిన బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ సెల్ జిల్లా కో-ఆర్డినేటర్‌గా దేవరాజ్

నవతెలంగాణ-ఆత్మకూర్



టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆదేశాను సారం కాం గ్రెస్ పార్టీ హ నుమకొండ జిల్లా ఓబీసీ కోఆర్డినేటర్ గా చిమ్మ ని దేవరాజును, పరకాల నియోజకవర్గ ఓబీసీ చైర్మన్ గా బయ్యా తిరుపతి లను నియమించగా, పరకాల నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఇనగాల వెంకట్రాం రెడ్డి, హన్మకొండ జిల్లా ఓబీసీ చైర్మెన్ బొమ్మతి విక్రమ్ ముదిరాజ్ చేతుల మీదుగా నియామక పత్రాలను ఇనుగాల నివాసంలో మంగళవారం వారు అందుకున్నారు. అనంతరం ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నమిండ్ల శ్రీనివాస్, టీపీసీసీ కార్యదర్శి బొమ్మన పల్లి అశోక్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి కొమురా రెడ్డి, చంద్ర పాల్, గీసుగొండ ఎంపీటీసీ దౌడు కోమల భరత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి

నవతెలంగాణ-ఆత్మకూర్

కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకవచేందుకే లక్ష్యంగా పెట్టుకొని పని చేయాలనీ జిల్లా ఓబీసీ సెల్ చైర్మెన్ బొమ్మతి విక్రమ్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. మంగళవారం హనుమకొండలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఓబీసీ సెల్ కార్యకర్తల సమావేశంలో అయన మాట్లాడుతు బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను ప్రజలకు తెలియచేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను గడప గడప కు తెలియచేయాలని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు చేస్తున్న అవినీతి అక్రమాలగుట్టు రట్టు చేస్తూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలనీ అన్నారు.తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు కోరుకుంటున్నారని రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వేమే అని అన్నారు. నిరుపేదల అందరికి ఐదులక్షల రూపాయల డబుల్ బెడ్ రూమ్ లను అందిస్తామని అన్నారు. అలాగే రైతులకు ఏకకాలంలోనే రెండు లక్షల రుణ మాఫీ చేసి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కోఆర్డినేటర్ చిమ్మని దేవరాజ్,పరకాల నియోజకవర్గ ఓబీసీ చైర్మన్ బయ్యా తిరుపతి,మండల యూత్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి తనుగుల సందీప్,తదితరులు పాల్గొన్నారు..

నూతన ఓబీసీ సెల్ జిల్లా కమిటీ ఏకగ్రీవం

జిల్లా ఓబీసీ సెల్ కోఆర్డినేటర్ చిమ్మని దేవరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు పార్టీ కార్యాలయంలో పరకాల నియోజకవర్గ ఇంచార్జి ఇనగాల వెంకట్రామ్ రెడ్డి సమక్షంలో జరిగిన ఎన్నికల్లో పరకాల నియోజకవర్గ ఓబీసీ సెల్ చైర్మన్ బయ్యా తిరుపతి ఎన్నికయ్యారు నియామక పత్రాన్ని జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు చేతుల మీదుగా అందుకున్నారు.

మండల కాంగ్రెస్ కమిటీ ఏకగ్రీవం

ఆత్మకూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మూడోవ సరి కమలాపురం రమేష్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా చిదురాల శ్రీనివాస్ రెడ్డి బూర రాజేందర్,ఎలగొండ లింగమూర్తి,కుక్కల రఘుపతి, వెన్నపురె డ్డి నాగరాజు, జనకన అశోక్,మదాసి కుమారస్వామి,కొండే కష్ణం రాజు, వర్కింగ్ ప్రెసిడెట్ గ పరికిరాల రవి బరుపట్ల కిరీటి, ప్రధాన కార్యదర్శిగా వెల్దె వెంకటేశ్వర్లు,ఉడుత మహేందర్, గుండెబోయిన శ్యామ్,వస్కీ భద్రయ్య సహాయ కార్యదర్శు లుగా మంతుర్తి రవీందర్,ముసుకు మల్లయ్య,తల్లా కిరణ్, ఎలగొండ మొగిలి,కంచె సతీష్,గంగినేని సతీష్, కోశాధికారిగా రేగుల రాజేష్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరందరిని పరకాల నియోజకవర్గ ఇంచార్జ్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అంభినందిచారు.

సంస్కృతిని కాపాడేది మహిళలే : ఏసీపీ

నవతెలంగాణ-కాశిబుగ్గ

దేశ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడేది మహిళలే అని మామునూరు ఏసిపి నరేష్‌కుమార్ అన్నారు. మంగళవారం వరంగల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు ముఖ్యఅతిథిగా ఎసిపి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, ఏనుమాముల సీఐ చేరాలు, ఎస్సై శ్రీకాంత్, సిఓ శ్రీలత, గంద్రాతి భాస్కర్, కేతిరి రాజశేఖర్, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ముడుసు నరసింహ, ఎండిఅజామ్, డివిజన్ మహిళా అధ్యక్ష, కార్యదర్శులు నాగబోయిన మాధవి, రంగ రాజు విజయ, వివిధ శాఖల అధ్యక్షులు జంగం రాజు, ఈర్ల రాజేందర్, భూక్య శంకర్, నాయకులు మరియా, సౌరం రాజు, కొత్తపల్లి సునీల్, కొత్తపల్లి అనిల్, అంకేశ్వరపు సతీష్, రఘు, శ్రీను లు పాల్గొన్నారు.

టీవీకేఎస్ ఉపాధ్యక్షులుగా భూక్య సమ్మయ్య

నవతెలంగాణ-నర్సంపేట

తెలంగాణ వ్యసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులుగా భూక్య సమ్మయ్య ఎన్నికైయ్యారు. డిసెంబర్ 29.30,31 తేదిలలో ఖమ్మంలో నిర్వహించిన వ్యకాస రాష్ట్ర మహాసభల్లో ఈ మేరకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఇందులో వ్యకాస జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్యను మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నుకుంది. వ్యవసా కార్మికుల సమస్యలపై సాగించిన పోరాటాలలో సమ్మయ్య క్రీయాశీలక నాయకత్వం పోషించారు. కాగా సమ్మయ్య ఎన్నిక పట్ల పలువురు హర్షం వెలుబుచ్చారు.

బడి ఈడు పిల్లలను బడిలోనే చేర్పించాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

బడి ఈడు పిల్లలను బడిలోనే చేర్పించాలని హెచ్ఎం నరేందర్‌రెడ్డి తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. మండలంలోని ముచ్చర్లలో బడి బయటి పిల్లల గుర్తింపు సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 5 సంవత్సరాల నుంచి 19 ఏళ్ల మధ్య బడి బయటి పిల్లల సర్వేలో భాగంగా స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం రంగనాథ్ ఆధ్వర్యంలో సీఆర్‌పీటీ రజనీతో కలిసి ఇంటింటికి వెళ్లి సర్వే చేసి గ్రామంలో పిల్లలందరు పాఠశాలకు వెళ్తునట్లు గుర్తించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, సుమతి, అంగన్‌వాడీ టీచర్ జ్యోతి, ఉమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-హసన్‌పర్తి

వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మంగళవారం పలు గ్రామాలలోపర్యటించి మృతుల కుటుంబాలను పరామర్శించారు. పలువురి బాధిత కుటుంబాలను కలిసి సీఎం సహాయనిధి చెక్కులను స్వయంగా అందజేశారు. గ్రేటర్ వరంగల్ 65వ డివిజన్ ఎల్లపూర్ గ్రామానికి చెందిన గోలి కళావతికి రూ.1లక్ష సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారు ఇంటికి స్వయంగా వెళ్లి అందజేసారు. అనంతరం హసన్‌పర్తి మండలం నాగారం గ్రామానికి చెందిన కొడారి కట్టయ్యయాదవ్ అనారోగ్యంతో మతి చెందగా వారి పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట నాగారం సర్పంచ్ మోంటె అరుణ్‌కుమార్, కార్పొరేటర్ గుగులోతు దివ్యరాణిరాజునాయక్, ఎంపీటీసీ భాగ్య, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలున్నారు.



ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-మహబూబాబాద్

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మహబూబాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబాబాద్ శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్ సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మీ ఆధ్వర్యంలో నేడు మధ్యాహ్నం 3:00 గంటలకు ముత్యాల ముగ్గుల పోటీలు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఏర్పాటు చేసినట్లు సీతామహాలక్ష్మి తెలిపారు. ఈ పోటీలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ తృతీయ బహుమతులు అందజేయడం జరుగుతుందని, కావున మహిళామణులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమా న్ని విజయవంతం చేయాలని కోరారు.

ఎగ్జిబిషన్లు ఎదుగుదలకు దోహదం : మంత్రి ఎర్రబెల్లి

మరింత మనసు పెట్టి పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దాలి - మంత్రి సత్యవతి రాథోడ్

దయాకర్‌రావు మా మానుకోట నేత అయ్యి ఉంటే బాగుండు - ఎంపీ మాలోతు కవిత



నవతెలంగాణ-తొర్రూరు

ఎగ్జిబిషన్లు పిల్లల ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడతాయని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. తొర్రూరు లిటిల్ ఫ్లవర్ స్కూల్లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో సోమవారం రాత్రి మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, శ్రీమతి సత్యవతి రాథోడ్, ఎంపీ మాలోత్ కవిత హాజరయ్యారు. ప్రదర్శనలు చూసి పిల్లలను, ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం మాట్లాడారు. తొర్రూర్ పట్టణంలో లిటిల్ ఫ్లవర్ స్కూల్ యాజమాన్యం విద్యార్థులను ప్రోత్సహించే విధంగా మంచి కార్యక్రమాలు ఏర్పాటు చేసిందని మంత్రి దయాకర్ రావు అభినందించారు. 130 ప్రదర్శనలు గొప్పగా ఏర్పాటు చేశారు. ఈ స్కూల్ విద్యార్థులకు మంచి విద్యనందిస్తూ రాష్ట్రంలో ఈ స్కూల్ మొదటి స్థానంలోకి రావాలన్నారు.సీఎం కేసీఆర్ విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్ చెప్పారు. మధ్య తరగతి, పేద పిల్లలను మంచిగా తీర్చి దిద్దుతున్నారు అని, నమ్మి ఇక్కడికి ఇంత మంది విద్యార్థులను తల్లిదండ్రులు పంపిస్తున్నారు అని, ఇంకా మనసు పెట్టి పిల్లల బంగారు భవిష్యత్ తీర్చిదిద్దాలని అన్నారు. ఎక్కువ సమయం మీతోనే గడిపే విద్యార్థులకు తల్లిదండ్రులు, గురువులు అన్నీ మీరే అయ్యి పిల్లలకు మంచి భవిష్యత్ అందించాలన్నారు. ఎంపీ మాలోతు కవిత మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుని విద్యార్థులకు చూపెడుతూ ఒక ప్రశ్న అడుగుతా చెప్తారా? ఈ సార్ పేరు తెలుసా? చెప్పండి? అని అడగడంతో విద్యార్థులు అంతా ఒకేసారి ఎర్రబెల్లి దయాకర్‌రావు అనడంతో ప్రాంగణం మార్మోగింది.ఈ ప్రాంత ప్రజల అదృష్టం వల్ల దయాకర్ రావు ఎమ్మెల్యేగా ఉండి, మంత్రి అయ్యి సస్య శ్యామలం చేశారన్నారు. అనంతరం ఇంత మంచి మంత్రి మీకు ఉన్నారని, పాలకుర్తి నియోజక వర్గం అభివృద్ధి చూస్తే ఈ దయాకర్ రావు మా మానుకోటకు వస్తే బాగుండు అనిపించింది. ఇక్కడి విద్యార్థులు బాగా చదువుకుని చాలామంది డాక్టర్లు, ఇంజనీర్లు, సైంటిస్టులు, గొప్పవాళ్ళు కావాలి అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ హనుమండ్ల దేవేందర్ రెడ్డి, జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ హరి ప్రసాదరావు, లింగాల వెంకట్ నారాయణ గౌడ్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తిని టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుతా

పురాతన ఆలయాలకు పూర్వ వైభవం - ముఖ్యమంత్రి సభకు శ్రేణులు తరలిరావాలి - రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



నవతెలంగాణ-పెద్దవంగర

చారిత్రక ప్రాంతమైన పాలకుర్తిని చరిత్రలో నిలిచేలా టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుతానని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అధ్యక్షతన, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి ఎర్రబెల్లి హాజరై మాట్లాడారు. పాలకుర్తి గడ్డ గొప్ప కవులకు పుట్టినిల్లు అన్నారు. అలాంటి ప్రాంతాన్ని చరిత్రలో నిలిపేందుకు కృషి చేస్తానన్నారు. పాలకుర్తిలోని లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం, వల్మిడిలో రాములవారి గుడి, బమ్మెర, చెన్నూరు గ్రామాల్లోని పురాతన దేవాలయాలను అనుసంధానం చేస్తూ టూరిస్ట్ హబ్‌గా మారుస్తున్నామని పేర్కొన్నారు. పురాతన ఆలయాలకు పాలకుర్తి నియోజకవర్గం ప్రసిద్ధిగాంచిందన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా సీఎం కేసీఆర్ తోనే రాష్ట్రంలోని పురాతన ఆలయాలకు పూర్వవైభవం వస్తుందన్నారు. కోట్లాది రూపాయల కేటాయించి చారిత్రక ప్రాంతాలను గుర్తించి వెలుగులోకి తీసుకొస్తున్న ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. పాలకుర్తి ఆలయం అభివృద్ధికి 15 కోట్లు, వల్మిడి అభివృద్ధికి 10 కోట్లు, పాలకుర్తి సంత్ సేవాలాల్ భవనం నిర్మాణానికి 2 కోట్లు, సన్నూరు వెంకటేశ్వర స్వామి ఆలయానికి 10 కోట్లు కేటాయించి పురాతన ఆలయాలను మరింత అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈనెల 18 నుండి రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం రెండవసారి ప్రతిష్టాత్మకంగా చేపడుతుందన్నారు. ఉచిత పరీక్షలతో పాటుగా, కళ్లద్దాల పంపిణీ, అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు కూడా ప్రభుత్వమే చేయిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు సీఎం కేసీఆర్‌కి అండగా నిలవాలని కోరారు. ఈనెల 12న మహబూబాబాద్ జిల్లా, 18 న ఖమ్మం జిల్లాలో నిర్వహించ తలపెట్టిన సీఎం కేసీఆర్ బహిరంగ సభలకు పార్టీ శ్రేణులు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు జాటోత్ నెహ్రూ నాయక్, ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, శ్రీరామ్ సుధీర్, పాలకుర్తి యాదగిరిరావు, ముత్తినేని శ్రీనివాస్, పాకనాటి సోమారెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్, బానోత్ వెంకన్న, బొమ్మరబోయిన రాజు, బానోత్ సోమన్న, సలిదండి సుధాకర్, బోనగిరి లింగమూర్తి, తంగళ్ళపల్లి మల్లికార్జున చారి, జ్ఞానేశ్వర చారి, వెంకన్న, యాకుబ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



1200 మంది రైతులతో క్షేత్రస్థాయి ప్రదర్శన

శ్రీ సాగర్ వారి డైమండ్, సాహెబా మిరప విత్తనాలతో అధిక దిగుబడి

నవతెలంగాణ-డోర్నకల్

మండల పరిధిలోని హున్యా తండా గ్రామ పరిధిలోని రాము తండాకు చెందిన గుగులోత్ అర్జున్ తమ ఎకరం భూమిలో శ్రీ సాగర్ వారి డైమండ్ మరియు సాహెబా మిరప విత్తనాలతో తోట వేయగా 1200 మంది రైతులతో క్షేత్రస్థాయి ప్రదర్శన శ్రీ స్పందన సీడ్స్ ప్రొపరేటర్ భీముడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యులుగా ఆ కంపెనీ ప్రతినిధులు శ్రీనివాస్ రెడ్డి మురళి పాల్గొని మాట్లాడుతూ డైమండ్, శాహెబా మిరప విత్తనాలతో రైతులకు తక్కువ పెట్టుబడితో రైతులు అధిక దిగుబడి పొందవచ్చని అన్నారు. రైతులు అనేక లాభాలు పొందవచ్చని రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి పొందవచ్చని వాతావరణాన్ని అనుగుణంగా చీడపీడలను తట్టుకునే శక్తి ఈ విత్తనానికి ఉందని అన్నారు. కావున రైతులు అందరూ శ్రీ సాగర్ వారి డైమండ్, సాహెబా విత్తనాలను వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవి శంకర్ నాయక్,కంపెనీ ఎంప్లాయిస్ మధు,మహేందర్ రెడ్డి,నెహ్రూ,రాములు,సోమి రెడ్డి, 1200 మంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

అన్నార్తులను ఆదుకోవడమే లక్ష్యం : బాలు నాయక్



నవతెలంగాణ-మహబూబాబాద్

ఆకలితో ఉన్న అన్నార్తులను పేద దళిత గిరిజన ప్రజలు ఆదుకోవడమే లక్ష్యంగా తాను స్వచ్ఛంద సేవా సంస్థ స్థాపించినట్లు గ్లోబల్ పీస్ ఫౌండేషన్ బాలునాయక్ చారిటబుల్ ట్రస్ట్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు భూక్య బాలనాగ తెలిపారు. మంగళవారం మహబూబాబాద్‌లోని స్థానిక కురవి గేట్ అండర్ బ్రిడ్జ్ క్రింద బిక్షాటన చేస్తూ తలదాచుకోని చాలీచాలానీ జీవనం గుడుపుతున్న పేదలు వృద్ధులు, దళితులు, గిరిజనులకు అన్నదానం చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ చూపి ఇలాంటి వారికి మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఒక పునరావాస కేంద్రం ఎర్పాటు చేసి సహాయం చేసినప్పుడే సమాజం మనుగడ పురోగతిని సాదిస్తుందని అన్నారు. మా సంస్థలు తరుచు అన్నీ రకాల ప్రజలకు సేవ కార్యక్రమాలు చేస్తూ పలువురి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ జాతీయ ఉపాధ్యక్షులు గుగులోతు వేణు గోపాల్ నాయక్, ప్రధాన కార్యదర్శి రూపిరెడ్డి నవీన్ రెడ్డి, సంస్థ ట్రెజరర్ భూక్యా స్వర్ణలత, సహాయ కార్యదర్శి కొప్పుల కిరణ్, చీఫ్ అడ్వైసర్ భూక్యా సురేందర్ నాయక్, సభ్యులు బాధవత్ హాచ్య నాయక్, ఇమ్మటి సుధాకర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన వీఆర్ఏ జేఏసీ సభ్యులు

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

వీఆర్ఏ జేఏసీ సభ్యులు మహబూబాబాద్ స్థానిక శాసనసభ్యులు శ్రీ బానోత్ శంకర్‌నాయక్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ సభ్యులు మాట్లాడుతూ ఈ నెల 12న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు మహబూబాబాద్ జిల్లా నూతన కలెక్టరేట్ ప్రారంభించుటకు వస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రికి వీఆర్ఏల సమస్యలు, హామీలు నెరవేర్చే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళావలిసినదిగా ఎమ్మెల్యేకి వినతిపత్రం ఇవ్వనైనది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ మీ సమస్యలు, మీ యొక్క హామీలను మీరు ఇచ్చిన వినతిపత్రం కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నా వంతు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ జేఏసీ చైర్మన్



బెజ్జం భరత్ కుమార్, కో చైర్మన్ శ్రీ వాత్సవ, జెనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ కన్వీనర్ సతీష్ భాస్కర్, అచ్చ య్య, వీరస్వామి, ప్రకాష్, మురళి పాల్గొన్నారు.



సీఐటీయూ మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-డోర్నకల్

ఈ నెల18, 22 తేదీల్లో కర్ణాటక, బెంగుళూరులోజరిగే సిఐటియు జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని బీఆర్ వీరాస్వామి పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా సిఐటియు జాతీయ స్థాయి పిలుపుమేరకు మంగళవారం డోర్నకల్ లో కార్మికుల కూడలి (రైల్వే ఫంక్షనల్) వద్ద సిఐటియు కార్మికుల సంఘటిత కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా డోర్నకల్ మండల భవన నిర్మాణ సంఘం అధ్యక్షులు బడేటి సైదులు జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా (బిఎస్ఎన్ఎల్) ఏఐబిడిపిఏ పెన్షనర్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బిఆర్ వీరస్వామి పాల్గొని మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన కోసం సమైక్యంగా పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి దాసరి మల్లేశం మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను పోరాటాల ద్వారా వ్యతిరేకించాలని, బిజెపి కుట్రపూరితంగా అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్ లురద్దు చేయాలని, ప్రైవేటైజేషన్‌ను వ్యతిరేకించాలని, కార్మికులకు ఎనిమిది గంటల పని దినాలు, కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, తక్షణం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మేస్త్రీలు రాము, వేణు, సైదులు, మల్లేశం, రాజు, బి.వెంకటేశ్వర్లు, సిహెచ్ వీరభద్రం, రాజేందర్, అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆలేటి ఎల్లవ్వ జాతర ఏర్పాట్లు ప్రారంభం



నవతెలంగాణ-పాలకుర్తి

ఈనెల 14 నుండి 16 వరకు జరిగే ఆలేటి ఎల్లవ్వ జాతర ఏర్పాట్ల పనులు మంగళవారం ప్రారంభమయ్యాయి. బొమ్మెర గ్రామ సర్పంచ్ జలగం నాగభూషణం ఆధ్వర్యంలో జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చర్యలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగభూషణం మాట్లాడుతూ సంక్రాంతి పండుగ మరుసటి రోజు జరిగే బమ్మెర శివారులో గల ఆలేటి ఎల్లవ్వ జాతరకు సుమారు 40వేల మంది భక్తులు హాజరవుతారని తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సత్వర చర్యలు చేపడుతున్నామన్నారు. అయ్యంగారి పల్లి నుండి ఆలేటి ఎల్లవ్వ ఆలయం వరకు బీటీ రోడ్డు నిర్మాణం కోసం కాంట్రాక్టర్ అధికారులు మరమ్మతు చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. జాతర నాటికి ఏర్పాట్లన్నీ పూర్తి చేస్తామన్నారు. ఆలేటి ఎల్లవా ఆలయ సమీపంలో గల చెరువు కట్టకు మెట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జాతర విజయవంతం కోసం పార్టీలకతీతంగా ప్రజలందరూ సహకరించి విజయవంతం చేయాలని కోరారు.



రా రైస్ మిల్ డ్రైవర్ల జీతాల పెంపు

రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు రవి

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూర్ ఏరియాలో రా రైస్ మిల్లు డ్రైవర్స్ వేతనాలను 22.2 శాతం పెంచడం జరిగిందని రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి రవి మంగళవారం తెలిపారు. రెండు దఫాలుగా రా రైస్ మిల్ యజమానులకు, మిల్లు డ్రైవర్లకు జరిగిన చర్చలలో ఈ మేరకు అంగీకారం కుదిరిందని రవి ప్రకటించారు. రెండు సంవత్సరాలకుగాను అమలులో ఉండే ఒప్పందంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, నెలకు 50 కేజీల బియ్యం, సండే డ్యూటీలు చేస్తే 600 రూపాయలు అదనపు వేతనం ఇవ్వాలని, ప్రతి సంవత్సరం బట్టలకు 3000 ఇవ్వాలని అంగీకారం కుదిరిందని రవి తెలిపారు. డ్రైవర్ డ్యూటీ మానేయాలనుకుంటే నెల ముందు యజమానికి చెప్పాలని, యజమాని డ్రైవర్‌ను తీసేయాలంటే 60 రోజుల ముందు తెలియజేయాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు. తొర్రూరు, పెద్దవంగర నెల్లికుదురు, నరసింహులపేట, దంతాలపల్లి మండలాల పరిధిలోని రా రైస్ మిల్ డ్రైవర్స్ కు పెరిగిన జీతాలు వర్తిస్తాయని రవి తెలిపారు. ఈ చర్చలలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్, మిల్ యజమానుల అధ్యక్షులు వనమాల నాగేశ్వరరావు, బోనగిరి శంకర్, రేవూరి శ్రీనివాస్, ఎండి యాకూబ్ లతోపాటు తెలంగాణ ప్రగతిశీల మిల్ హమాలి ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరాం పుల్లయ్య, యూనియన్ నాయకులు బాలు, యాకయ్య రవీందర్, గుంశావళి వెంకన్న, శీను, వెంకన్న పాల్గొన్నారు.

సమానత్వాన్ని సాధించడమే ఎమ్మార్పీఎస్ లక్ష్యం



నవతెలంగాణ-బచ్చన్నపేట

సామాజిక, రాజకీయ అసమానతలను రూపుమాపి సమానత్వాన్ని సాధించడమే ఎమ్మార్పీఎస్ లక్ష్యం అని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. హక్కుల కోసం కోసం నినదిస్తాం... అన్యాయాన్ని ఎదిరిస్తాం... పాలకుల మెడలు వంచి జాతి లక్ష్యాన్ని సాధిస్తాం... బెంగళూరులో జరిగే ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల జాతీయ మహాసభకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ శ్రేణులు జనగామ జిల్లా నుండి అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత సాధన కోసం జాతీయ స్థాయిలో ఉద్యమానికి శ్రీకారం చుట్టడంలో భాగంగా బెంగుళూరులోని వసంత్ నగర్‌లో గల అంబేద్కర్ భవన్‌లో జాతీయ మహాసభకు జనగామ జిల్లా నుండి అధిక సంఖ్యలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ శ్రేణులు వివిధ ట్రైన్లలో తరలి వెళ్లారని, పాలకుల నిర్లక్ష్యాన్ని, మోసాన్ని ఎండగడుతూ సామాజిక రాజకీయ అసమానతలను రూపుమాపి సమానత్వాన్ని సాధించడమే లక్ష్యంగా భవిష్యత్తు ఉద్యమ ప్రణాళికలను రూపొందించేందుకే ఈమహాసభను నిర్వహిస్తున్నామని జాతీయ ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ, జనగామ జిల్లా కన్వీనర్ పైసా రాజశేఖర్ మాదిగలు అన్నారు. బెంగళూరుకు బయలుదేరిన వారిలో ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ ఇనుముల అనిల్ మాదిగ, జనగామ మండల కన్వీనర్ పాలమాకుల శ్రావణ్ కుమార్ మాదిగ, కంతి రాము మాదిగ, ఎమ్మా ర్పీఎస్ ఎంఎస్ఎఫ్ నేతలు గట్టగల్ల బాబు మాదిగ, పొట్టి రమేశ్ మాదిగ, పొట్టి మనోజ్ మాదిగ, కర్రె కమలాకర్ మాదిగ, మారపాక సాయి శివ, బందారపు కరుణాకర్ మాదిగ, ప్రశాంత్ మాదిగ, సంపత్ మాదిగ, గంపల రాజు మాదిగ ఉన్నారు.

గిరిజనబంధు మార్గదర్శకాలు విడుదల చేయాలి : రవి నాయక్



నవతెలంగాణ-బయ్యారం

గిరిజన బంధు మార్గదర్శకాలు విడుదల చేసి గిరిజన బంధు పథకాన్ని వెంటనే అమలు చేయాలని సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా రవి నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ముఖ్య నాయకుల ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గిరిజనులకు ఇచ్చిన హామీ అయినటువంటి గిరిజన బంధు పథకం మార్గదర్శకాలు అమలు చేసి గిరిజన బంధు పథకాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసి లబ్ధిదారులైన గిరిజనులకు గిరిజన బంధు పథకాన్ని అందించాలని అన్నారు. అదే విధంగా ఫిబ్రవరి 15 న సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా సెలవు దినంగా ప్రకటించాలని అన్నారు. మునుగోడు ఉప ఎన్నికలకు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజనులకు ఇచ్చిన హమి గిరిజన బంధు పథకాన్ని అమలు చేయాలని సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమానికి ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ రైతు సేన మండల అధ్యక్షులు గుగులోతు నరేష్ నాయక్, లక్ష్మా నాయక్, నాగ నాయక్, చిరంజీవి నాయక్, రఘు నాయక్, రాందాస్ నాయక్, వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జీపీల టిఎఫ్‌సి, ఎస్ఎఫ్‌సి నిధులు మంజూరు చేయాలి

సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీరవెల్లి యాదగిరి రెడ్డి



నవతెలంగాణ-నెల్లికుదురు

గ్రామపంచాయతీలకు ప్రతినెల రావాల్సిన ఎస్ఎఫ్‌సి, టిఎఫ్సి నిధులు వెంటనే గ్రామపంచాయతీలకు ఇవ్వాలని కోరుతూ ఈనెల 12వ తేదీన మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి వస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి సర్పంచ్‌ల సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించబోతున్నామని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీరవెల్లి యాదగిరి రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు భీముడు అధ్యక్షతన మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి చేసిన పనులకు కొన్నిటికి డబ్బులు రాక సర్పంచ్‌లు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి మిత్తి పెరిగిపోతుందని, కేసీఆర్ గారికి వినతి పత్రాన్ని అందించబోతున్నామని అన్నారు. మేము చేసిన పనులకు మాకు బిల్లులు ఇచ్చి మమ్మల్ని ఆదుకోవాలని కోరినున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు గాయపు జయపాల్ రెడ్డి, బొమ్మెర అశోక్, గుగులోతు నరేష్, కొమ్ము అనిల్, గుగులోతు శ్రీనివాస్, ఉబ్బని అనిల్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని పడమటి తండాకు చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు ధరావత్ బాలు నాయక్ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ వేరువేరుగా మృతదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యకర్తలు అధైర్యపడవద్దని, బాధిత కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందన్నారు. వారివెంట నాయకులు శ్రీరామ్ సంజయ్ కుమార్, శ్రీరామ్ సుధీర్, సర్పంచ్ ధరావత్ రాజేందర్, ధరావత్ బుజ్జమ్మ, బొమ్మరబోయిన రాజు, బానోత్ సోమన్న, సమ్మయ్య ఉన్నారు.





విద్యార్థులు క్రీడల్లో రాణించాలి : సర్పంచ్

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

విద్యార్థినీ, విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలో రాణించాలని సర్పంచ్ మోత్యూరి రవీంద్ర చారి అన్నారు. మండలంలోని గుర్తూరు గ్రామ మోడల్ స్కూల్లో విద్యార్థినీ, విద్యార్థులకు తల్లిదండ్రుల ఆర్థిక సహకారంతో సుమారు 12 వేల రూపాయల విలువ చేసే క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ రవీంద్ర చారి మాట్లాడుతూ క్రమశిక్షణ, నాణ్యతతో కూడిన విద్యను అందిస్తూ క్రీడా రంగాన్ని ప్రోత్సహించాలని ఉపాధ్యాయులను కోరారు. ప్రతి విద్యార్థినీ, విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి చదువుకుంటూ తమ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్కూలుకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సునీత, ఎంపీటీసీ మేరుగు మాధవి రమేష్ గౌడ్, ఎస్ఎంసి చైర్మన్ పంజాల శంకర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్పొరేట్ బడులకు ధీటుగా ప్రభుత్వ బడులు

జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

కార్పొరేట్ బడులకు ధీటుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ బడులను తీర్చిదిద్దుతున్నాయని జెడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్ రెడ్డి అన్నారు. మంగళవారం చిల్పూర్ మండలం రాజవరం గ్రామంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయం ఆవరణలో విద్యార్థుల సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ దీపాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణా స్వరాష్ట్ర ఏర్పాటు అనంతరం విద్యా వ్యవస్థ రూపురేఖలను మార్చి, నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా మౌళిక సదుపాయాలు అందుబాటులో ఉంచారన్నారు. చదువుకు ప్రాధాన్యత కల్పిస్తూ, అనేక విధాలుగా పాఠశాలలకు కొత్త వన్నె తెచ్చిన ఘనత కేసీఆర్ దే అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెళ్ళి క్రిష్ణారెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మామిడాల లింగారెడ్డి, సర్పంచులు ఉద్దేమారి రాజ్ కుమార్, బానోత్ రూప్లానాయక్, మండల రైతు కోఆర్డినేటర్ జనగాం యాదగిరి, మండల పార్టీ అధ్యక్షులు రమేష్ నాయక్, చిన్నపెండ్యాల యంపిటిసి ఉమా సమ్మయ్య, పాఠశాల ప్రత్యేకాధికారి ప్రశాంతి, నాయకులు చల్లా రఘురెడ్డి, ఎడ్ల రాజేష్, వెంకట్ స్వామి పాల్గొన్నారు.

సబ్సీడీ రుణాలు అందించాలి : మోతీలాల్



నవతెలంగాణ-పాలకుర్తి

టైల్స్, మార్బుల్స్, గ్రానైట్ మేస్త్రిలకు ప్రభుత్వం సబ్సిడీ రుణాలు అందించి ఆదుకోవాలని శ్రీ బమ్మెర పోతన టైల్స్ మార్బుల్స్ గ్రానైట్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు బానోతు మోతిలాల్ ప్రభుత్వాన్ని కోరారు. మార్బుల్ గ్రానైట్ మేస్త్రీలకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రేట్లు పెంచాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో ర్యాలీ, ధర్నా నిర్వహించారు. సందర్భంగా మోతీలాల్ మాట్లాడుతూనిర్మాణ రంగంలో ప్రస్తుతం కటింగ్ మిషన్, పాలిష్, బిట్లు, బ్లేడ్లు, టైల్స్‌లకు రేట్లు పెరగడంతో పాత రేట్ల ప్రకారం చేయడం కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు.గృహ యజమానులు బిల్డర్స్, మెటీరియల్ కాంట్రాక్టర్స్, షాపు యజమానులు కొత్త రేట్లకు దినసరి కూలికి గిట్టుబాటు అయ్యేవిధంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ మండలకార్యదర్శి ఏనుగుతల ఉపేందర్,ఉపాధ్యక్షులు నార్లపురం యాకయ్య,కోశాధికారి చొప్పరి మహేష్,నాగరాజు,చంద్రం,శ్రీను, హుస్సేన్, భగత్, ఖాసీం, ముఖేష్, జగన్, రమేష్, వెంకన్న, మేస్త్రీలు ర్యాలీలో పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్


చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో నేటినుంచి రాజన్న యువసేన ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్స్ నిర్వహిస్తున్నట్లు జెడ్పీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ నియోజక వర్గ ప్రోగ్రాం ఇంచార్జీ మారపాక రవి, చిల్పూర్ దేవస్థాన కమిటీ ఛైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నియోజక వర్గ కో-ఆర్డినేటర్ పొట్లపల్లి శ్రీధర్ రావు, కేశిరెడ్డి మనోజ్ రెడ్డి అన్నారు.ఈ మేరకు యువసేన సీనియర్ నాయకులు బొమ్మిశెట్టి బాలరాజుతో కలిసి క్రీడా నిర్వహణ ఏర్పాటు, క్రీడా ప్రాంగణాన్ని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, యువసేన నాయకులు మంగళవారం పరిశీలించారు. అనతరం వారు మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించాలనే సదుద్దేశంతో మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆదేశానుసారం ఈక్రీడలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. క్రీడల్లో పాల్గొనదలచిన వారు ప్రవేశ రుసుము వెయ్యి రూపాయలు చెల్లించాలని కోరారు. క్రీడల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 30వేలు, రెండవ బహుమతిగా 15వేలు, మూడో బహుమతి 5వేలు రూపాయలను అందజేయనున్నట్లు తెలిపారు. క్రీడాకారులకు ఆటలు ముగిసేంత వరకు సకల సౌకర్యాలు అందుబాటులో ఉంచనున్నట్లు, కాగా అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని పోటీలను విజయవంతం చేయాలన్నారు. మరిన్ని వివరాల కోసం 8790516550, 7032075913, 9704138149 నెంబర్లను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మునిపల్లి సుధాకర్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రంగు హరీష్, మోతె శ్రీను, నాయకులు పాల్గొన్నారు.

డీసీపీని కలిసిన నాయకులు



జనగామ డీసీపీ పీ.సీతారాంను మంగళవారం రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, రూరల్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు బెలిదే వెంకన్న, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, చాగల్ గ్రామ సర్పంచ్ పోగుల సారంగపాణి మర్యాద పూర్వకంగా కలిసి, మండలంలోని చాగల్ గ్రామంలో ఈనెల 12నుంచి జరగబోయే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఆహ్వానం అందించినట్లు తెలిపారు.

మోటార్ సైకిల్ అదుపుతప్పి వ్యక్తి మృతి



నవతెలంగాణ-దంతాలపల్లి

మోటార్ సైకిల్ అదుపుతప్పి వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన దంతాలపల్లి మండలం గున్నేపల్లి స్టేజిసమీపంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. దంతాలపల్లికి చెందిన బొడపూర్తి శ్రీను (16) కుమ్మరి కుంట్ల నుంచి తన స్వగ్రామం దంతాలపల్లికి వెళ్తున్న క్రమంలో బండి అదుపుతప్పి రోడ్డు బొందలో పడి తలకి తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం తొర్రూర్‌లో ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా మరణించినట్లు ఎస్సై కే.జగదీష్ తెలిపారు. తండ్రి వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఎస్సీ కమ్యూనిటీ ప్రొసిడింగ్ కాపీ అందజేత

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రంలో ఎస్సీ కమిటీ హాల్ భవన నిర్మాణం కొరకు మొదటి విడత ఐదు లక్షల రూపాయలను మంజూరు చేస్తూ ప్రెసిడెంట్ కాపీని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య మంగళవారం అందజేశారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



కిష్టగూడెం బీఆర్ఎస్ అధ్యక్షుడుగా రామచందర్



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని కిష్టగూడెం నూతన బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా కన్నెబోయిన రామచందర్‌ని నియమిస్తూ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య నియామక పత్రాన్ని మంగళవారం అందించడం జరిగింది. వీరి వెంట ఎంపిపి జయశ్రీ సర్పంచ్ గణపతి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు భాగ్యలక్ష్మి, నాగేందర్, సంపత్, శ్రీవారి, ఆనందం, రాజు భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగును సమన్వయతో విజయవంతం చేయాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఈ నెల 18 నుండి చేపట్టే రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని అధికారులు సమన్వయతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఎం అండ్ హెచ్ ఓ మహేందర్, ఆర్డీవో మధుమోహన్‌తో కలిసి ఎంపీడీవోలకు, ఎమ్మార్వోలకు, మండల స్థాయి అధికారులకు లెక్టరేట్లో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్లో ఆయన కంటి వెలుగు రెండో విడతపై చేపట్టవలసిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు రెండోవిడత వెలుగు కార్యక్రమాన్ని జిల్లాలో అధికారులందరూ సమన్వయంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలన్నారు. మండల స్థాయిలో మెడికల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు ఒక బృందంగా ఏర్పడి కంటి వెలుగు శిబిరాలు ఏర్పాటు చేసే స్థలాల ఎంపికలో క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ధారించుకోవాలని ఆదేశించారు. కంటి వెలుగు క్యాంపులు నిర్వహించే చోట్ల కుర్చీలు, టెంట్లు, మూత్ర శాలలు,తాగునీరు అందుబాటులో ఉంచాలని,అదేవిధంగా నిరంతరంగా కరెంటు సరఫరా జరిగే విధంగా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. కంటి వెలుగు క్యాంపులు నిర్వహించే ప్రదేశాల్లో ఎలాంటి చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచిఎందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వైద్య సిబ్బంది సాధ్యమైనంత వరకు రాత్రిపూట స్థానికంగా బస చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. దీంతోపాటు కంటి వెలుగు కార్యక్రమం ఏ ఏ రోజు ఎక్కడ నిర్వహిస్తున్నారో వివరాలను ముందుగానే ఆయా ప్రాంతాల ప్రజలకు తెలియజేసేలా ప్రచారం నిర్వహించాలని, అలాగే ప్రతి మండలంలో రోజుకు రెండు ప్రదేశాల్లో క్యాంపులు నిర్వహించాలని, క్యాంప్ ఏర్పాట్లు అన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసేందుకు పక్కా ప్రణాళికల రూపొందించుకోవాలని తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎటువంటి సమస్యలు తలెత్తకుండా మండల స్థాయిలో స్థానిక ప్రజాప్రతితులను సహాయ సహకారాలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అలాగే కంటి వెలుగు కార్యక్రమం పై గ్రామాల్లో విస్తతస్థాయి ప్రచారం నిర్వహించడంతోపాటు కంటి వెలుగు నిర్వహించే ప్రాంతాలను ముందుగానే గుర్తించాలన్నారు. అలాగే కూడళ్లలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని అనుబంధ శాఖలు, ఆశా వర్కర్లు, మల్టీపర్ప సూపర్వైజర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రోజుకు నిర్దేశించిన దానికి తగ్గకుండా కంటి పరీక్షలు నిర్దేశించాలని, కంటి వెలుగు కార్యక్రమాన్ని ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించాలని ఆదేశించారు.ఇందుకు విధులు కేటాయించిన అధికారులు సిబ్బంది సమయపాలన తప్పకుండా పాటించాలని స్పష్టం చేశారు. ఈ మహత్తర కార్యక్రమంలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా నిబద్ధతకు పనిచేసి ప్రజల మన్నలను పొందాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ పై ఇబ్బందులు రాకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి ఆదేశించారు. కంటి వెలుగు కార్యక్రమం ప్రతి కుటుంబానికి అందించే విధంగా చూడాలని పంపిణీ చేసిన వివరాలను రిజిస్టర్లు నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. కంటి వెలుగు క్యాంపు ఏర్పాటు ప్రారంభానికి ముందు సంహిత ప్రదేశం ఫోటోలు వాట్సప్ ద్వారా తెలపాలన్నారు. ఒక వాట్సాప్ గ్రూప్ చేయాలని సంబంధించిన అధికారులను ఆదేశించారు. కంటి వెలుగు ప్రోగ్రామ్లను పర్యవేక్షణ నిమిత్తం ప్రతి మండలానికి ఒక స్పెషల్ ఆఫీసర్ నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. కంటి పరీక్షలు చేయించుకునే ప్రజలు ఆధార్ కార్డు తీసుకురావాలని కలెక్టర్ కోరారు. ఈ వీడియో కాన్ఫిడెన్స్‌లో డిఆర్‌డిఓ పిడి రామ్ రెడ్డి, సిపిఓ ఇస్మాయిల్, డిఇఓ రాము, జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అందరహిత తెలంగాణే కెసిఆర్ లక్ష్యం : ఎమ్మెల్యే రాజయ్య

స్టేషన్‌ఘనపూర్ : రాష్ట్ర ప్రజలకు సేవ చేయాలనే సదుద్దేశంతో, అందరహిత తెలంగాణే కేసీఆర్ లక్ష్యంగా రెండో విడతకంటి వెలుగు ప్రారంభించనున్నట్లు రాష్ట్ర తొలి ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కందుల రేఖ అధ్యక్షతన అధికారులు,ప్రజాప్రతినిధులతో కంటి వెలుగు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రం, దేశానికే మార్గదర్శకం, ఆదర్శంగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం అభివృద్ధి పై సీఎం కేసీఆర్ వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. రెండో విడత కంటి వెలుగు ప్రోగ్రాం నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.200 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. రెండో విడతలో భాగంగా 100 రోజుల్లో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలనే లక్ష్యంతో 1500 కంటి వెలుగు టీంలు సిద్ధపరిచినట్లు తెలిపారు. మండల పరిధిలో స్టేషన్ ఘనపూర్, తాటికొండ, ఇప్ప గూడెం, పీహెచ్సీల వైద్యాధికారులు డాక్టర్ సుమలత, డాక్టర్ పద్మజ, డాక్టర్ మానస, ఏఎన్ఎంలు, ఆశాలు, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఆర్డీఓ కె క్రిష్ణవేణి, తహశీల్దార్ ఫూల్ సింగ్ చౌహాన్, డీఎల్పీఓ వెంకట ప్రసాద్, సర్పంచ్ సురేష్ కుమార్, ఎంపీడీఓ క్రిష్ణ, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : డిఇఓ రాము నాయక్

దేవరుప్పుల : ఈనెల 18 నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి కె.రామునాయక్ సూచించారు.మంగళవారం మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది,ఐకెపి సిబ్బందికి ఏర్పాటు చేసిన కంటి వెలుగు అవగాహన కార్యక్రమంలో ఎంపీపీ బస్వ సావిత్రితో కలిసి ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం గ్రామీణ ప్రాంత ప్రజలకు వరం లాంటిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కత్తుల విజయ్ రెడ్డి, ఎంపీడీవో తాటి సురేష్, తహసిల్దార్ రవీందర్ రెడ్డి, వైద్యాధికారి రవి రాథోడ్, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, వైద్య, ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.



కంటి వెలుగులో అందరూ భాగస్వాములు కావాలి : రవినాయక్

మరిపెడ : తెలంగాణ ప్రజల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మరో మహత్తర సంక్షేమ పథకం కంటి వెలుగు అని, ప్రజల ఆరోగ్య సంరక్షణలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఆశాలు, ఆర్పీలు, అంగన్‌వాడీలు అంతా భాగస్వాములై ఈ పథకాన్ని విజయవంతం చేయాలని మరిపెడ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ గుగులోత్ రవినాయక్ సూచించారు. మంగళవారం ఆయన మరిపెడ ఎస్సీ కమ్యూనిటీ భవనంలో మునిసిపల్ కమిషనర్ అధ్యక్షతన జరిగిన కంటి వెలుగు సన్నాహక సమావేశంలో మునిసిపల్ వైస్ చైర్మెన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డితో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రెండో దఫాగా నిర్వహిస్తున్న ఈ కంటి వెలుగు పథకం ప్రజలకు ఎంతో అవసరమని అందరు ఈ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. 40ఏళ్ళ పై బడి ఆర్థికంగా వెనుకబడిన వారికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నంద, డీఎంసీ విజయ, వార్డు కౌన్సిలర్లు శ్రీను, రేఖ లలితా వెంకటేశ్వర్లు, మాచర్ల స్రవంతి భద్రయ్య, పానుగోతు సుజాత వెంకన్న, బోడ పద్మ, ఊరుగొండ శ్రీనివాస్, కిషన్, వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, హతిరాం, ఎడెళ్లి పరశురాములు, బయ్య భిక్షం, కౌసల్య గణేష్, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాజీ రాజ్యసభ సభ్యుడు ఆనంద భాస్కర్‌ను కలిసిన మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-కొడకండ్ల

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో పాటు ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మాజీ రాజ్యసభ సభ్యుడు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాపోలు ఆనంద భాస్కర్ టిఆర్ఎస్ పార్టీలోకి రావడం శుభ పరిణామమని ఆయనను మర్యాదపూర్వకంగా కలిసిశాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాపోలు ఆనంద భాస్కర్‌కు పాలకుర్తి నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో దేశంలో మంచి పరిచయాలు ఉన్నాయని, సుపరిచితుడు అని ఆయన సేవలను కొనియాడారు. గతంలో చేసిన మాదిరిగానే టిఆర్ఎస్ పార్టీకి నిరంతరం సేవలందియాలని ఆయన సూచించారు. ఏది ఏమైనా గ్రామాలలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రామోజీ రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు సర్పంచుల పూర్వ అధ్యక్షుడు మధుసూదన్ ఈజీఎస్ డైరెక్టర్ యాకయ్య ఎంపీటీసీ విజయలక్ష్మి, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంకటనారాయణ, సర్పంచులు, ఎంపీటీసీలు, టిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

రఘునాథపల్లి : రాష్ట్రంలో ఎవరు కూడా దృష్టి లోపంతో ఇబ్బంది పడకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో జనవరి 18 నుండి ప్రారంభం కానున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేయాలని మాజీ డిప్యూటీ సీఎం, స్టేషన్‌ఘన్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పిలుపు నిచ్చారు. మంగళవారం ఎంపిడిఓ కార్యాలయం రైతు వేదిక భవనంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కేసిఆర్ పాలనలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధిలో అగ్రగామిగా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అసిన్, తసిల్దార్ అన్వర్, ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్ సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు పోకలశివకుమార్ గుప్తా, సిహెచ్ రవీందర్‌జి, డాక్టర్లు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ అధ్యక్ష కార్యదర్శులు, వారాల రమేష్ యాదవ్, ముసిపట్ల విజయ్, నియోజకవర్గ మహిళఅధ్యక్షురాలు మడ్లపల్లి సునీత రాజు, తిప్పరపు రమ్య బాబురావు, మమత, ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.

లింగాలఘనపురం : 100 రోజుల్లో కోటిన్నర మందికి కంటి పరీక్షలు చేయాలనే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పరస్పర సహకారంతో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ ఆఫీస్ మీటింగ్ హాల్ నందు ఎంపీపీ చిట్ల జయశ్రీఉపేందర్ రెడ్డి అధ్యక్షతన మండలానికి సంబంధించి రెండో విడత కంటి వెలుగు ప్రోగ్రాం పై నిర్వహించిన కంటి వెలుగు-మండల స్థాయి సన్నాహక సమావేశానికి ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై రెండో విడత కంటి వెలుగు ప్రోగ్రాం ను మండలంలో విజయవంతం చేయుటగాను అధికారులకు ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ,సర్పంచులు గణపతి, విజయమనోహర్ శ్రీపాల్ రెడ్డి, శ్రీధర్, ఎంపీటీసీలు భిక్షపతి, కిరణ్, సిద్దులు, రాజిరెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ లత, తహశీల్దార్ అంజయ్య, ఇంచార్జి ఎంపిడిఓ మల్లికార్జున్, డాక్టర్ కరుణాకర్ రాజు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

కంటివెలుగు సద్వినియోగం చేసుకోవాలి:ఎంపీపీ వల్లూరి పద్మ వెంకట్ రెడ్డి

చిన్నగూడూరు : కంటి వెలుగును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ వల్లూరి పద్మ వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన అధికారుల సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మండలంలోని అధికారులు గ్రామ సర్పంచ్, కార్యదర్శులు, ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్లు అందరూ విజయవంతం చేసే విధంగా కృషి చేయాలని కోరారు. వైద్యాధికారి ప్రవీణ్ మాట్లాడుతూ జనవరి 18న కార్యక్రమం ప్రారంభం కాబోతుందని, ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు చేసి కళ్ళద్దాలు, మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్యాంసుందర్, కార్యదర్శులు, అంగన్వాడి టీచర్స్ ఆశాలు పాల్గొన్నారు.



స్వతంత్ర సమరయోధురాలు మృతి

నివాళులర్పించిన సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నున్న నాగేశ్వరరావు

నవతెలంగాణ-డోర్నకల్

మండలంలోని ఉయ్యాలవాడ గ్రామములో తెలంగాణ సాయుధ పోరాట యోధులు భాగం ధర్మయ్యగారి సతీమణి బాగం చిట్టిమ్మ (92) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. మృత దేహాన్నీ సీపీఎంపార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నున్న నాగేశ్వర్‌రావు, మహబూబాద్ జిల్లా సీపీఎం కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టి వెంకన్న, అంగోత్ వెంకన్న పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఉప్పునపల్లి శ్రీనివాసరావు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నున్న రమణ, ఏలూరి వెంకటేశ్వరరావు, ఎంపిటిసి నున్న మల్లిఖార్జున్, సర్పంచ్ నున్న జయలక్ష్మి, జగన్, పావని వెంకన్న, మచ్చ ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

పీఎస్ఆర్ ఉత్తమ సేవలకు అరుదైన గుర్తింపు

గవర్నర్ సిల్వర్ మెడల్ బహుకరణ

పీఎస్ఆర్ సేవలను అభినందించిన చీఫ్ విప్ వినయ్‌భాస్కర్



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు డివిజన్ కేంద్రానికి చెందిన మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు 1996 నుంచి బ్లడ్ డొనేషన్ క్యాంపుల నిర్వహణలో క్రియాశీలక పాత్ర పోషించడంతో ఆయన సామాజిక సేవను గుర్తించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రాష్ట్ర గవర్నర్ తమిళ సై ఆదేశాల మేరకు రాష్ట్రస్థాయి అవార్డు, సిల్వర్ మెడల్‌ను మంగళవారం హన్మకొండ కలెక్టరేట్‌లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, హన్మకొండ కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు చేతుల మీదుగా, సిల్వర్ మెడల్‌ను స్వీకరించారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం వందల సంఖ్యలో బ్లడ్ యూనిట్స్‌ను సేకరించి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడడం కోసం నిరంతరయంగా సేవలను కొనసాగించడం హర్షనీయమన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో బ్లడ్ అవసరం ఎంతగానో ఉంటుందన్నారు. రాబోయే రోజుల్లో మరింతగా సమాజ సేవ కొనసాగించాలని ఆకాంక్షించారు. పీఎస్ఆర్‌కు రాష్ట్రస్థాయి అవార్డు దక్కడం పట్ల రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హర్షం వ్యక్తం చేశారు. సేవా కార్యక్రమాల్లో పీఎస్ఆర్ ఎప్పుడు ముందు నిలుస్తారని కొనియాడారు.కరోనా సమయంలోను లక్షలాది విలువ కలిగిన నిత్యావసర సరుకులు పేదలకు పంపిణీ చేశారని, నా బర్త్ డే సందర్భంగా ప్రతి సంవత్సరం బ్లడ్ డొనేషన్ క్యాంప్‌లు నిర్వహించడం జీవితంలో మర్చిపోలేనన్నారు. సోమేశ్వరరావు సామాజిక సేవా కార్యక్రమానికి తన వంతు సహకారం ఉంటుందని తెలిపారు.

ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి : ప్రిన్సిపల్ వి.శ్రీనివాసరావు

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలం గుండెపుడి హై స్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు కుడితి ఉపేందర్ రెడ్డి అధ్యక్షతన పదవ తరగతి విద్యార్థులకు మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మరిపెడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా చదువుతూ, తమ లక్ష్యాన్ని నెరవేరడం కోసం కష్టంగా కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. అనంతరం పదవ తరగతి విద్యార్థుల స్టడీ అవర్స్‌లో అల్పాహారం నిమిత్తం కళాశాల తర పున 15 వందల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు బోడ వీరస్వామి, బోడ మురళీమోహన్, డి.చంద్రభాను, బలుసుపాటి కృష్ణ, బోడ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ మహాసభలను జయప్రదం చేయండి: కృష్ణమూర్తి

నవతెలంగాణ-బచ్చన్నపేట

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్ యుటిఎఫ్) 5వ మహాసభలు రంగారెడ్డి జిల్లాలోనీ మన్నెగూడలో ఈనెల 13, 14 తేదీలలో జరగనున్నాయి. ఈ సందర్భంగా జరిగే విద్యాసదస్సు, మహాసభలకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని బచ్చన్నపేట మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్సులు మాడిశెట్టి కృష్ణమూర్తి, గుండె కనకయ్యలు పిలుపు నిచ్చారు. రాష్ట్ర విద్యా మహాసభల గోడపత్రికలు, ఆహ్వాన పత్రికలను మంగళవారం బచ్చన్నపేట నందు ఆవిష్కరించడం జరిగింది. కృష్ణమూర్తి మాట్లాడుతూ టీఎస్ యుటీఫ్ ప్రభుత్వ విద్యా రంగం బలోపేతం కావాలని, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. మండల ప్రధాన కార్యదర్శి గుండె కనకయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటుం దని, మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా పాఠశాలలలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను డీఎస్సీ ద్వారా వెంటనే భర్తీ చేయాలని, అన్ని పాఠశాలల్లో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్ర మహాసభల్లో తీర్మానాలు చేసి ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గుండె కనకయ్య, వెంకటేష్, నవీన్ కుమార్, చంద్రకళ శ్రీనివాస్, వేణు పాల్గొన్నారు.

నల్లా రాహుల్‌ను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ-లింగాలఘనపురం



హన్మకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే రాజన్న ప్రియ శిష్యుడు, వీరాభిమాని, బీఆర్ఎస్ పార్టీ నెల్లుట్ల గ్రామాశాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల రాహుల్ జన్మదినం సందర్భంగా రాహుల్ తెలంగాణ తొలి మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యని మంగళవారం మార్యదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకోగా ఎమ్మెల్యే రాహుల్ చేత బర్త్ డే కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానించి రాహుల్‌ను ఆశీర్వదించి హదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్య క్షులు బస్వగాని శ్రీనివాస్, దిశకమిటి సభ్యురాలు ఉడుగుల భాగ్యలక్ష్మి మండల యూత్ అధ్యక్షులు ఘటగల శ్రీహరి, మండల యువజన నాయకులు శాడ ఆశిష్ (బబ్లు), నల్ల సుధీర్, నెల్లుట్ల సోషల్ మీడియా ఇన్చార్జ్ బొట్ల శ్రీనివాస్, నల్ల కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

యువనేతకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయి బ్రాహ్మణులు

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలం ఎల్లంపేట, డిఎస్ రవిచంద్ర గారి కార్యాలయం నందు మరిపెడ మండలం నాయీ బ్రాహ్మణ సేవా సంఘం వారు డోర్నకల్ బీఆర్ఎస్ యువనేత డీఎస్ రవిచంద్రని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మరిపెడ మండలం నాయీ బ్రాహ్మణ సేవా సంఘం కమిటీ మండలం అధ్యక్షులు ఉప్పల సోమయ్య, ఉపాధ్యక్షులు ఉప్పల సత్యం, పట్టణ అధ్యక్షులు గుడిమల్ల యాదగిరి, ఉపాధ్యక్షులు మామిడల మునేష్, లక్ష్మయ్య, ఉప్పలరమేష్, శ్రీను, నర్సయ్య, ఉప్పులమల్లు, సూరయ్య, సాయి, నవీన్, వెంకటేష్ పాల్గొన్నారు.

ఆర్.యు.పి.పి(టీ.ఎస్) నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నెల్లికుదురు

జడ్పీహెచ్ఎస్ మేచరాజుపల్లి పాఠశాలలో ఈరోజు రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ రాష్ట్రం, జిల్లా కాలమానిని(క్యాలెండర్)ను జడ్పీహెచ్ఎస్ మేచరాజుపల్లి ప్రధానోపాధ్యాయులు శాగంటి స్వామి గారి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. హెచ్ఎం మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా పండిట్ల కొట్లాడుతున్న న్యాయమైన డిమాండ్ పరిష్కారం కావాలని, పండిట్ల అప్గ్రేడేషన్ త్వరలో వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతే కాకుండా సంఘాల కతీతంగా పండిట్లకు, పిఈటీలకు అందరం సహకరిద్దమని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌యుపిపి మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు మడిపల్లీ రమేష్, చాంద్, రాజ్ కుమార్, కరుణాకర్, వెంకటేశ్వర్లు, సంపత్, రమేష్, సింహాద్రి,రకీబ్ మరియు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సంపత్ రావు, చంద్రశేఖర్, జీవన్ కుమార్, భాస్కర్, దేవన్న పాల్గొన్నారు.

సాంఘికశాస్త్రంలో బాల హైస్కూల్ జిల్లాలో తృతీయ స్థానం

నవతెలంగాణ-బచ్చన్నపేట



జిల్లా కేంద్రంలో నిర్వహించిన గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో టీఎస్ ఎస్సీఈఈ సంయుక్తంగా నిర్వహించిన సాంఘిక ప్రతిభ పరీక్షలు మండలంలోనీ చినరామచర్ల గ్రామ పరిధిలో గల తుమ్మ బాల పల్లపు తేజస్విని పదవ తరగతి విద్యార్థినికి తతీయ స్థానం సాధించడంతో ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

మహాసభలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-జఫర్‌గడ్

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 5వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని ఉప్పుగల్ పాఠశాల ఆవరణలో రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లను, కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఈనెల 13,14 తేదీలలో రంగారెడ్డి జిల్లాలోని, మన్నెగూడ, సాగర్ రోడ్, బిఎంఆర్ శారద కన్వెన్షన్‌లో జరిగే రాష్ట్ర మహాసభలలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి గారు, కేరళ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు మాజీ ఆరోగ్య శాఖ మంత్రి శ్రీమతి కే.కే.శైలజ టీచర్, మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కే. నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. ప్రముఖ విద్యావేత్త మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ చుక్కారామయ్య, ఎమ్మెల్సీ శ్రీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పాల్గొంటారని తెలిపారు. విద్యారంగా ఉపాధ్యాయ సమస్యలపై కూలంకషంగా చర్చించి ఒక డ్రాఫ్టును రూపొందిస్తారని తెలిపారు. రెండు రోజులపాటు జరిగే ఈ మహాసభలలో తొలిరోజు 13న జరిగే ప్రారంభ సమావేశమును అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.రెండవ రోజు ప్రతినిధుల సభ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మంగు జయప్రకాష్, జిల్లా కోశాధికారి తాడూరి సుధాకర్, మండల అధ్యక్షులు కోరుకొప్పుల రాజు, ప్రధాన కార్యదర్శి పి.భానుప్రకాష్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు కృష్ణ మోహన్, యశ్వంత్ కుమార్, రవి, బాలాజీ, రాజమౌళి, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

పీఆర్టీయూ మండల అధ్యక్షుడు యుగంధర్‌రెడ్డి

నవతెలంగాణ-నెల్లికుదురు

ఉపాధ్యాయుల సమస్యలు త్వరలోనే పిఆర్‌టియు ఆధ్వర్యంలో పరిష్కరించబడతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు ఆ సంఘం మండల అధ్యక్షుడు సోమిరెడ్డి యుగేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంఆర్‌సి కార్యాలయం ఆదరణలో పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుంచి ఎదురుచూస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు టిఆర్టి సంఘం ద్వారా త్వరలోనే పరిష్కారం అవుతాయని సంతోషం వ్యక్తం చేశారు. పెండింగ్లో ఉన్న డిఏ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు, పెండింగ్ మెడికల్ రియంబర్స్‌మెంట్ బిల్లులు తదితర విషయాలు పై పిఆర్టి సంఘం చర్చించిందని, ఆ సమస్యను తలను పరిష్కరించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కార్యదర్శి రాకేష్ కుమార్ లక్ష్మణ్ డాక్టర్ శ్రీనివాస్, లింగమూర్తి, సాయిలు, శ్రీధర్, హెచ్ఎం ఇంద్రసేనారెడ్డి, చంద్రశేఖర్, ఫణిదర్, మహేందర్, బ్రహ్మనందం పాల్గొన్నారు.

బాధ్యతయుతంగా విధులు చేపట్టాలి

అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

నవతెలంగాణ-బచ్చన్నపేట

అధికారులు బాధ్యతయుతంగా పనులు చేసినప్పుడే ప్రజలకు ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు చేరువవుతాయని అదనపు కలెక్టర్ దేశాయ్ అన్నారు. మంగళవారం మండలంలోని తమ్మడపల్లి, మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో క్రీడా ప్రాంగణాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించాలని సూచించారు.అలాగే మండల కేంద్రంలోని పాఠశాలలో నెలకొన్న మురికికుంట పై ఆయన ప్రత్యేకంగా పంచాయతీ కార్యదర్శి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈయన వెంట డిఆర్డిఓ రాంరెడ్డి, ఎంపీడీవో రఘురామకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు, ఈసీ జగదీష్, టిఏలు కరుణకర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సంఘ సభ్యుడికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

చిల్పూర్ మండలంలోని చిన్న పెండ్యాల గ్రామంలో ఇటీవల మరణించిన ఆకుల కుమారస్వామి కుటుంబాన్ని పరామర్శించి శ్రీ చైతన్య పరపతి సంఘం తరపున 84వేల 660 రూపాయల ఎక్స్ గ్రేసియా బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శాగ కుమారస్వామి, కోశాధికారి పేరాల రాజన్ బాబు, కార్యదర్శి కీర్తి సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు తాళ్లపల్లి ఎల్లయ్య, బాబు గౌడ్, యాదగిరి, కీర్తి భాస్కర్, కట్టమల్లు, శాగ రాజమౌళి, పూజారి బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.





పోటీతత్వంతో యువత ముందుకు సాగాలి

నవతెలంగాణ-డోర్నకల్

హూన్య తండా సర్పంచ్ దేవి శంకర్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను మంగళవారం మండలంలోని హూన్య తండా గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ పోటీతత్వంతో యువత ముందుకు సాగాలని, ఆటలతోపాటు సమానంగా యువత చెడు దారిన పోకుండా జీవిత లక్ష్యం పై దృష్టిపెట్టి విజయం సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోడ రమేష్, టీఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా కన్వీనర్ అర్జున్, నాయకులు రమేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.


గిరిజన సహాయ నిధి మంజూరు

నవతెలంగాణ-చిన్నగూడూరు

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మంగోలీగూడెం గ్రామానికి చెందిన బానోత్ సుమన్ మృతి చెందారు. మంగళవారం తహసిల్దార్ రామకృష్ణారావు ఐటీడీఏ ఎటూరునాగారం నుండి సుమన్ భార్య దేవి పేరుతో గిరిజన సహాయ నిధి ద్వారా 25 వేల రూపాయల మంజూరు అయినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

క్రీడాకారులకు టీ షర్టుల పంపిణీ

నవతెలంగాణ-బయ్యారం



మండల కేంద్రంలో స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరగబోయే ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల స్థాయి కబడ్డీ పోటీలకు టీ షర్టులను హైకోర్టు అడ్వకేట్, మాజీ ఎంపీపీ గుగులోత్ కిషన్ నాయక్ మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరబోయిన సంపత్, క్రీడాకారులు రఘు, నవీన్, విష్ణు, కార్తీక్, టోర్నమెంట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నర్మెట్ట

నర్మెట్ట మండలంలోని ఎంఆర్‌సీ (మండల విద్య వనరుల)కేంద్రంలో టీపీటీఎఫ్(తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ పెడరేషన్) మండల శాఖ ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల శాఖ రామగుండం కనకయ్య, ప్రధాన కార్యదర్శి బత్తిని శ్రీనివాస్, నాయకులు ఏలే శ్రీనివాస్, కందుల నరహరి, తిరుమలరెడ్డి, శామ్యూల్ ఆనంద్, ఎండ్.ఖాదర్ పాషా, యాకుబ్ రెడ్డి, కొండ శ్రీనివాస్, శ్రీహరి, పీఎస్ హెచ్ఎం కన్నయ్య, బత్తుల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ యువజనోత్సవాలకు యువకుల ఎంపిక

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

జాతీయ యువజనోత్సవాలకు మండలంలోని నమిలిగొండ, శివునిపల్లి గ్రామాలకు చెందిన యువకులు అట్ల రాజు, పిట్టల అనిల్ ఎంపికయ్యారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ యువజన క్రీడల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో కర్ణాటక రాష్ట్రం హుబ్లీ, ధార్వాట్ పట్టణాలలో ఈనెల 12 నుంచి 16 వరకు జరిగే 26వ జాతీయ యువజనోత్సవాలకు ఉమ్మడి జిల్లా నుంచి ఎన్వై కేఎస్ అధికారి అన్వేష్ డివాల ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఉత్సవాల సందర్భంగా తెలంగాణ సంప్రదాయం, సంస్కృతి పట్ల యూత్ మీట్ లో ప్రదర్శించనున్నట్లు చెప్పారు. ఈసందర్భంగా వారిని సర్పంచ్ డ్యాగల ఉప్పల స్వామి, ఎంపీటీసీలు బూర్ల లతాశంకర్, మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేష్, బీఆర్ఎస్వీ నియోజకవర్గ ఇంచార్జీ లకావత్ చిరంజీవి, ముదిరాజ్ మహాసభ యువజన నాయకులు గోరంట్ల యాదగిరి, తదితరులు అభినందించారు.

కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి నిధుల కేటాయింపు

నవతెలంగాణ-లింగాలఘనపురం

కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి 25లక్షల చొప్పున నిధులు కేటాయించడం జరుగుతుందని ఎమ్మెల్యే రాజయ్య హామీ ఇచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చేవెళ్లి సంపత్ ఆధ్వర్యంలో గొల్ల కురుమ కమ్యూనిటీ భవనాలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే రాజయ్యకు వినతిపత్రం సమర్పించారు. మొదటి విడతగా లింగాలగణపురం, నేలపోగుల, వడ్డీచర్ల, చిటూరు, మాణిక్యపురం, రెండో విడతగా పటేల్‌గూడెం, సిరిపురం, నెల్లుట్ల, కుందారం,కొత్తపల్లి, కళ్లెం, నాగారంకు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలోజనగామ జిల్లా కురుమ యూత్ అధ్యక్షులు సేవెల్లి మధు, లింగాలగణపురం టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గవ్వల మల్లేశం, గ్రామశాఖ అధ్యక్షులు కేమిడి యాదగిరి మాణిక్యపురం సర్పంచ్ శ్వేత పూర్ణచందర్, కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి వట్టిపల్లి సంపత్, పిఎసిఎస్ చైర్మన్ మల్గా శ్రీశైలం, జీడికల్ దేవస్థాన కమిటీ చైర్మన్ స్థానిక మధు, నాయకులు రేగు శ్రీశైలం రేపు శ్రీను దయ్యాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.